

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

2-10-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 245 పేజీలు: 10+4 వెల: 6.50



దసరాలోపే అర్హులకు డబుల్ బెడ్ ఇళ్లు 3

అమెరికా అధ్యక్ష ఎన్నికకు 'మహా మంగళ'వారం 5


## భగ్గుమన్న స్కూలు బస్సు

16 మంది విద్యార్థులు సహా 25 మంది సజీవ దహనం

థాయ్‌లాండ్‌లో దుర్ఘటన



**బ్యాంకాక్, అక్టోబరు 1:** స్కూలు విద్యార్థులు, టీచర్లతో వెళుతున్న ఒక బస్సు అగ్నిప్రమాదానికి లోనుకావడంతో 25 మంది స్పాట్‌లోనే చనిపోయారు. థాయ్‌బస్సులోజరిగిన ఈప్రమాదంతో అధికారులు వెంటనే అప్రమత్తం అయ్యారు. ప్రధాన మంత్రి పోతోంగ్టర్న్ షినవత్రా >>2

## నేటి నుంచి పూల పండుగ

బతుకమ్మను అందంగా పేర్చి పూజించనున్న ఆడపడుచులు



**హైదరాబాద్, అక్టోబరు 01, ప్రభాతవార్త:** తెలంగాణలో పూల పండుగ వచ్చేసింది. ఆడపడుచులు అందంగా పేర్చిన బతుకమ్మను తొమ్మిది రోజుల పాటు పూజించి సాగనంపే వేడుక బుధవారం ప్రారంభం కానుంది. సంప్రదాయ గీతాలతో ఆడుతూ పాడుతూ సాగే బతుకమ్మను నీటిలోకి సాగనంపే ముందు గౌరమ్మగా భావిస్తూ పూజలు చేస్తారు. రంగు రంగుల పూలను శిఖరంగా పేర్చి ఆ పైన గౌరమ్మను ఉంచి మహిళలంతా కలిసి ఆనందంగా చేసుకునే ఈ బతుకమ్మ పండుగ కోసం తెలంగాణలోని ఊరు వాడా ముస్తాబైంది. మట్టిని గౌరవించడం, పిల్లల >>2



## 14 రాష్ట్రాలకు కేంద్రం వరద సాయం

# 5858.60 కోట్లు

### ఆంధ్రప్రదేశ్‌కు రూ.1036 కోట్లు

### తెలంగాణకు రూ.416.80 కోట్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** దేశంలోని వరదపీడిత రాష్ట్రాలుగా ఉన్న 14 రాష్ట్రాలకు కేంద్ర హోంమంత్రిత్వశాఖ వరద సాయం నిధులు విడుదలచేఇసంది. 14 రాష్ట్రాలకు మొత్తం 5858.60 కోట్ల నిధులు విడుదలచేసింది. ప్రకృతి ఉపద్రవాల నివారణ సంస్థ (ఎన్‌డిఆర్‌ఎఫ్), ఎస్డీ ఆర్‌ఎఫ్‌లకు ఈ గ్రాంటు విడుదలయింది. ఎన్డీఆర్‌ఎఫ్‌నుంచి ఎస్డీఆర్‌ఎఫ్‌కు కేంద్ర వాటాగా ఈనిధులు విడుదలచేసింది. మహారాష్ట్రకు 1492 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు 1036 కోట్లు, అస్సాంకు 716 కోట్లు, బీహార్‌కు 655.60 కోట్లు, గుజరాత్‌కు 600కోట్లు, 189.20కోట్లు హిమాచల్‌ప్రదేశ్‌రాష్ట్రానికి విడుదల >>2

# భవిష్యత్ గ్రీన్ హైడ్రోజన్‌దే

### తెలంగాణలో ప్లాంట్ల ఏర్పాటుకు జపాన్ నిపుణులతో చర్చలు జరిపిన డిప్యూటీ సీఎం భట్టి

### బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సాంకేతికతపై కూడా చర్చలు

### జపాన్‌లో యమానాషీ గ్రీన్‌హైడ్రోజన్ కంపెనీని సందర్శించిన ఉపముఖ్యమంత్రి



మంగళవారం జపాన్‌లో యమానాషీ గ్రీన్‌హైడ్రోజన్ కంపెనీని సందర్శించిన ఉపముఖ్యమంత్రి భట్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్1:** రానున్న కాలంలో థర్మల్ విద్యుత్‌కు ప్రత్యామ్నాయంగా పునరుత్పాదక విద్యుత్‌ను ఉత్పత్తి చేయాల్సి ఉన్నందున తెలంగాణలో ఇప్పటి నుంచే పెద్ద ఎత్తున సోలార్ ప్లాంట్లను,గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర డిప్యూటీ సిఎం,విద్యుద్,ఆర్థిక శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.జపాన్‌లో టోక్యో నగరానికి వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న యమానాషీ గ్రీన్ హైడ్రోజన్ కంపెనీ పరిశోధన, అభివృద్ధి కేంద్రాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. అక్కడ జరుగుతున్న గ్రీన్ హైడ్రోజన్ ఉత్పాదనను స్వయంగా పరిశీలించారు. జపాన్ దేశంలో మొట్టమొదటి పవర్ టు గ్యాస్ కంపెనీగా పేరొందిన యమానాషీ రిసెర్చ్ సెంటర్‌లో ఆయన సైంటిస్టులు,నిర్వాహకులతో గ్రీన్ హైడ్రోజన్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ ఉత్పత్తి ప్రక్రియను ఇతర పునరుత్పాదక విద్యుత్ సాంకేతికతలను పరిశీలించి చర్చించారు. ఆయనతో పాటు ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు,ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోజ్,సింగరేణి సిఎండి ఎన్.బలరామ్ పాల్గొన్నారు. సోలార్ విద్యుత్‌ను వినియోగిస్తూ నీటిని ఎలక్ట్రోలైజింగ్ ప్రక్రియ ద్వారా హైడ్రోజన్,ఆక్సిజన్‌గా విడగొట్టి యంత్ర విభాగాలను ఈ సంస్థ రూపొందిస్తుంది. ఈ విధంగా ఉత్పత్తి అయిన హైడ్రోజన్‌ను రేసింగ్ కార్లకు ఇంధనంగా,సూపర్ మార్కెట్లలో ఫ్యూయల్ సెల్స్‌గా,ఫ్యాక్టరీలలో బాయిలర్లకు ఉష్ణాన్ని అందించేదిగా వినియోగిస్తున్నారని నిర్వాహక ఇంజనీర్ కునిగి వివరించారు. ఈ మొత్తం ప్రక్రియలో థర్మల్ విద్యుత్‌ను కాకుండా సోలార్ విద్యుత్‌ను వినియోగిస్తున్నామని,కనుక దీనిని గ్రీన్‌హైడ్రోజన్‌గా పేర్కొంటున్నట్లు తెలిపారు. ప్లాంట్‌ను పరిశీలించిన తర్వాత భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఈ తరహా గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్లను తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయటానికి ఇంధన శాఖ సన్నాహాలు ప్రారంభించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో నీటి వసతి,సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రదేశాలు విస్తారంగా ఉన్నందున రాష్ట్రమంతట గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్లను ఏర్పాటు చేయవచ్చని తద్వారా దేశంలో గ్రీన్ హైడ్రోజన్‌కు చిరునామాగా తెలంగాణ నిలవాలని భట్టి విక్రమార్క ఆకాంక్షించారు. దీనిపై బృందంలో ఉన్న అధికారులతో మాట్లాడుతూ వెంటనే ప్రతిపాదనలు సిద్ధం >>2

# హోరా హోరీ

### ఇజ్రాయిల్‌పైకి దూసుకువస్తున్న ఇరాన్

### బాంబు పేలుళ్లతో దద్దరిల్లుతున్న పశ్చిమాసియా



**టెహ్రాన్, అక్టోబరు 1:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరుకున్నాయి. దక్షిణ లెబనాన్‌లోని హెజ్‌బొల్లా, హమాస్ స్థావరాలపై విరుచుకుపడి వాటి అగ్రనేతలనుమట్టుబెట్టిన ఇజ్రాయిల్‌పై ఇరాన్‌ప్రత్యక్ష దాడులకు దిగింది. ఒకవిధంగా యుద్ధం ప్రారంభం అయిందన్నట్లుగానే జరిగింది. ఇజ్రాయిల్ పై వైమానిక దాడులుప్రారంభించింది. సుమారు 400కుపైగా క్షిపణులను ప్రయోగించి ఇజ్రాయిల్‌ను భయపెట్టింది.ఓవక్క అమెరికా హెచ్చరికలుచేసినా ఇరాన్ వాటిని బేఖాతరు చేయలేదు. తమదేశంపై ఇరాన్ దాడికి దిగిందని ఇజ్రాయిల్ ప్రకటించి ప్రతీకార దాడులకు దిగుతోంది. హెజ్‌బొల్లా ప్రధాన చీఫ్ హసన్ నస్రల్లాను అంతమొందించేక్రమంలో ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్‌లోని అత్యున్నత అధికారి కూడా చనిపోవడం ఇరాన్‌కు ఆగ్రహం రప్పించింది. రాత్రి పది గంటలనుంచి తమ భూభాగంపైకి ఇరాన్ క్షిపణులు ప్రయోగించిందని ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడిఎఫ్)కూడాప్రకటించింది. ఇరాన్ క్షిపణులను తిప్పికొట్టేందుకు ఇజ్రాయిల్‌కు ఉన్న ప్రధాన రక్షణకవచం ఐరన్‌డోమ్స్‌ను రంగంలోకి దిగించింది. ఇరాన్ క్షిపణులను తిప్పికొట్టడంలో ఐరన్‌డోమ్స్ ఇజ్రాయిల్‌కు ప్రధాన రక్షణకవచంగా ఉపకరిస్తున్నాయి. ఇరాన్‌ప్రయోగించిన క్షిపణుల శకలాలను ఇజ్రాయిల్ ఐరన్‌డోమ్, >>2



మలక్‌పేట్ శంకర్‌నగర్‌లో మంగళవారం హైడ్రా కూల్చివేసిన ఇంటి వద్ద వేదనతో చిన్నారులు

## బుల్డోజర్ వస్తే అడ్డుపెట్టండి

### రేవంత్ తాత వచ్చినా ఏం చేయలేరు: కెటిఆర్

**హైదరాబాద్, అక్టోబరు 1 ప్రభాతవార్త:** మూసీ ప్రక్షాళన పేరుతో సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న సర్వే, కూల్చివేతలపై బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. నగరంలోని అంబర్‌పేట నియోజకవర్గంలోని గోల్నాక పరిధి తులసీరామ్‌నగర్‌లో మూసీ ప్రాంత వాసులను మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, మహమూద్ ఆలీ, అంబర్‌పేట, ముషరాబాద్, హుజురాబాద్, ఎల్‌బి.నగర్ ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠాగోపాల్, >>2

# కూల్చివేతలు షురూ

### మూసీ ప్రాంతంలో సర్వేద్వారా గుర్తించి ఖాళీ చేయించిన ఇళ్లు కూల్చివేత

### నివాసితులకు డబుల్‌బెడ్ ఇండ్లు అప్పగింత

**హైదరాబాద్, అక్టోబరు 1,ప్రభాతవార్త:** మూసి పరివాహక ప్రాంతాల్లో కూల్చివేతలు మొదలయ్యాయి. చాదర్‌ఘాట్ శంకర్‌నగర్ బస్తీలో కూల్చివేతలను మంగళవారం ఉదయం అధికారులు ప్రారంభించారు. కూలీల సహాయంతో ఆర్‌బి ఎక్స్ అని రాసి, ఇళ్లు ఖాళీ చేసిన వాటిని కూల్చివేస్తున్నారు. ఎలాంటి అవాంతరాలు జరగకుండా భారీగా పోలీసులను మోహరించారు. దాదాపు 140 ఇళ్లు ఖాళీ అయ్యాయి. ఇళ్లు ఖాళీ చేసినవారికి ప్రభుత్వం ఇచ్చిన హామీప్రకారం డబుల్‌బెడ్‌రూం ఇళ్లు కేటాయించనున్నారు. కాగా మూసి సుందరీకరణ ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిందే. హైదరాబాద్‌ను వరదల నుంచి రక్షించేందుకు, ఆక్రమణకు గురైన మూసి నది పరివాహక ప్రాంతాలను పునరుద్ధరించి, కాలుష్య కోరల నుంచి మూసిని కాపాడేందుకు ప్రభుత్వం మూసీ సుందరీకరణ ప్రాజెక్టు శ్రీకారం చుట్టింది. అధికారులు ముందుగా మూసీనది ఎఫ్‌టిఎల్ పరిధిని సర్వే చేశారు. అందులో దాదాపు 16వేల నివాసాలు ఎఫ్‌టిఎల్ పరిధిలో ఉన్నట్లు తేలింది. అందులో >>2



### నేటి నుంచి స్కూళ్లకు దసరా

# సెలవులు

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పాఠశాలలకి నేటి(అక్టోబర్ 2) నుంచి దసరా సెలవులు ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు అన్ని యాజమాన్యాలకి ఈ నెల 14 వరకు దసరా సెలవులను కొనసాగించనున్నట్టు పాఠశాల విద్య డైరక్టర్ ఈవీ నరసింహారెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2024-25 విద్యా సంవత్సరంలో క్యాలెండర్‌లో ఇప్పటికే రూపొందించిన విద్యా క్యాలెండర్‌లో భాగంగా ఈ నెల 2 నుంచి 14 వరకు దసరా సెలవులను నిర్ణయించినట్టు పేర్కొన్నారు. దసరా సెలవుల్లో ఎవరైనా పాఠశాలలను కొనసాగించినట్టయితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ నెల 14 వరకు దసరా సెలవులను కొనసాగించనున్నట్టు ప్రకటించారు. తిరిగి ఈ నెల 15న పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి.

### ఏమతానికి చెందినా..

# అక్రమ కట్టడం కూల్చాల్సిందే

### సుప్రీం కోర్టు స్పష్టీకరణ



**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** రోడ్లు, జలాశయాలు, రైలు ట్రాక్‌లు ఆక్రమించిన ఏ మతసంబంధ కట్టడాలనైనా తొలగించాల్సిందేనని, ప్రజల సంరక్షణ మాత్రమే అత్యున్నత అంశమని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. నేరగాళ్ల ఇళ్లపై బుల్డోజర్ చర్యలను సవాల్‌చేస్తూ దాఖలయిన పిటిషన్‌ను మంగళవారం జస్టిస్ బిఆర్‌గవాయి, జస్టిస్ కెవివిశ్వనాథన్ నేతృత్వంలోని బెంచ్ విచారించింది. భారత్ సెక్యులర్ దేశమని ఆక్రమణల తొలగింపు బుల్డోజర్‌తో చర్యలు మతాలతో సంబంధంలేకుండా అందరికీ ఒక్కటేనని వెల్లడించింది. యుపి, గుజరాత్,మధ్యప్రదేశ్ తరపున సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా కోర్టుకు హాజరయ్యారు. ఏదైనా నేరంలో ఉండటమే వ్యక్తి ఇంటిపై బుల్డోజర్‌చర్యలు తీసుకోడానికి ఆధారమా అని బెంచ్‌ప్రశ్నించింది. దీనిపై మెహతా స్పందిస్తూ కచ్చితంగా కాదని, >>2

### హైదరాబాద్‌లో డిజెలు,

# క్రాకర్స్ బంద్

### నగర పోలీసు కమీషనర్ అధికారిక ప్రకటన

**హైదరాబాద్ (పంజగుట్ట), అక్టోబర్ 1 (ప్రభాతవార్త):** హైదరాబాద్ నగరంలో, చుట్టు పక్కల ప్రాంతాల్లో సంవత్సరానికి ఒకసారి వివిధ మత ఉత్సవాలు జరుగుతున్నాయి. పలు రాజకీయ పార్టీలు, మత సంఘాలతో ఇటీవల రౌండ్ టేబుల్ సమావేశం కూడా నిర్వహించి వారి అభిప్రాయాలు తీసుకున్న మీదట నగరంలో డీజేలపై నిషేధం విధించాలని అధికారికంగా ఉత్తర్వులు ఇస్తున్నట్లు నగర పోలీసు కమీషనర్ సీవీ ఆనంద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా ఊరేగింపు సమయంలో క్రాకర్స్ కాల్చడం కూడా నిషేధించడమైందన్నారు. ఉదాహరణకు ఇటీవల ఒక మత ఊరేగింపులో క్రాకర్స్ కాల్చడంతో నిప్పు రవ్వలు ఎగిరి జనరేటర్ మీదపడ్డాయి. అవి మంటలుగా రూపాంతరం చెందితే చాలా ప్రమాదం జరిగేదని, సకాలంలో గుర్తించడంతో పెను ప్రమాదం తప్పిందని ఆయన వివరించారు.సుప్రీంకోర్టు కూడా ఈవిషయంలో 2000 సంవత్సరంలో ఇచ్చిన తీర్పులో స్పష్టంగా చెప్పడం జరిగిందని గుర్తు చేశారు.



# కొండా X కెటిఆర్ వార్



### సోషల్ మీడియా వేదికగా బిసి మహిళా మంత్రి సురేఖకు అవమానం

### గతంలో సైతం తాటతీస్తా అని అనుచిత వాఖ్యలు చేసిన కెటిఆర్

### బిఆర్‌ఎస్‌పై మండిపడుతున్న బిసి, చేనేత సంఘాలు

### రాష్ట్రంలో హీటెక్కిన రాజకీయం

**హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ అటవీ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖపై పింకు పార్టీ సోషల్ మీడియా వేదికగా ట్రోలింగ్ వ్యవహారం కాస్తా ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో రాజకీయం హీటెక్కింది. మంత్రి కొండా సురేఖ, మాజీ మంత్రి కేటీఆర్ ఇరు పార్టీల మధ్య వార్ నడుస్తోంది. కాగా గతంలో కూడా కేటీఆర్ మంత్రి కొండా సురేఖపై తాటతీస్తా అనే అనుచిత వాఖ్యలు సైతం చేయడంతో మాజీ మంత్రి కేటిఆర్‌పై తెలంగాణ రాష్ట్రంలోని బీసీ సంఘాలు మండిపడ్డ విషయం విధితమే. తరుచు బీసీ మహిళా మంత్రిపై మాజీ మంత్రి కేటిఆర్ అనుచిత వాఖ్యలు చేయడం పరిపాటిగా మారిందని, తెలంగాణ రాష్ట్రంలోని చేనేత, బీసీ కులసంఘాలు, కేటీఆర్ వ్యవహారంపై బగ్గుమంటున్నాయి. ఇటీవలనే మెదక్ జిల్లా ఇంచార్జిగా ఉన్న మంత్రి కొండాసురేఖ మెదక్ జిల్లాలో పర్యటించిన సందర్భంగా ఎంపి రఘునందరావు, గౌరవంగా మంత్రి కొండా సురేఖను నూలు పోగుల దండాతో సన్మానించగా అట్టి ఫోటోను మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో పింక్ పార్టీ సోషల్ మీడియా అట్టి ఫోటోను ట్రోలింగ్ చేయడం దీంతో మంత్రి కొండా సురేఖ అభిమానులు ఓరుగల్లు జిల్లా నుండి హైదరాబాద్‌లోని బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని ముట్టడించడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కాగా మనస్థాపానికి కొండా సురేఖ విలేఖరుల సమావేశంలో కంటతడి పెట్టడం రాష్ట్రంలోని అందరి హృదయాలను కలిచివేశాయి. కాగా తాను బీసీ మహిళా మంత్రి అయినందునే తనపై మాజీ >>2



మంగళవారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ అయిన జమైకా ప్రధాని ఆండ్రూ హోల్‌నెస్

## 14 రాష్ట్రాలకు కేంద్రం వరద సాయం 5858.60 కోట్లు

>> చేసింది. కేరళకు 145.60 కోట్లు, మణిపూర్‌కు 50 కోట్లు, మిజోరామ్‌కు 21.60 కోట్లు, నాగాలాండ్‌కు 19.20 కోట్లు, సిక్కింకు 23.60 కోట్లు, తెలంగాణకు 416.80 కోట్లు త్రిపురకు 25 కోట్లు, పశ్చిమబెంగాల్‌కు 468 కోట్లు వరదసాయం అందించినట్లుకేంద్ర హోంశాఖ వెల్లడించింది. వివిధ మంత్రిత్వశాఖల అధికారులతోకూడిన కేంద్ర బృందాలు వరద పీడిత రాష్ట్రాల్లో పర్యటించి నివేదికలు ఇచ్చాయి. వరదలకు గురయిన పశ్చిమబెంగాల్, బీహార్ రాష్ట్రాలకు మరోసారి కేంద్ర బృందాన్ని పంపించాలని కేంద్రం నిర్ణయించింది. ఈసాయానికి తోడు అదనంగా ఎన్డీఆర్ఎఫ్‌నుంచి కూడా సాయం అందుతుందని అంచనా. ఈ ఏడాది 21 రాష్ట్రాలకు ఇప్పటివరకూ కేంద్రం నుంచి 14,958 కోట్లు ఇదులదలచేసినట్లు హోంశాఖప్రకటించింది. 9044.80 కోట్లు ఎస్డీఆర్ఎఫ్‌కు విడుదలచేసింది. ఎన్డీఆర్ఎఫ్‌నుంచి 4528.66 కోట్లు 15రాష్ట్రాలకు విడుదలచేయగా ఎస్డీఎంఎఫ్‌కింద 11 రాష్ట్రాలకు 1385.45 కోట్లు విడుదలచేసినట్లుప్రకటించింది. ఆర్థికసాయంతోపాటు కేంద్రం రవాణా తోడ్పాటు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను వరదపీడిత రాష్ట్రాలకు పంపించింది. అలాగే వైమానికదళాల మద్దతును కూడా అందించింది. ఇదిలా ఉంటే తెలంగాణలో వరదనష్టం కింద ఐదువేల కోట్లరూపాయలు సాయం అందించాలని అక్కడి ప్రభుత్వం కేంద్రానికి నివేదికలు ఇచ్చింది. అయితే ప్రస్తుతం విడుదలచేసిన నిధుల్లో తెలంగాణకు కేవలం 416.80 కోట్లు నిధులు విడుదలచేయడంపై అధికార పార్టీ శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోంది.

## నేటి నుంచి పూల పండుగ

>> నుంచి పెద్దల వరకు అన్ని వయసుల మహిళలు కలిసి ఆడిపాడటం ఒక్క బతుకమ్మ పండుగలోనే కనిపిస్తుంది. తొమ్మిది రోజుల పాటు ఆనందోత్సాహాల మధ్య సాగే బతుకమ్మ పండుగలో భాగంగా మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మగా నువ్వులు, బియ్యప్పిండి, నూకలు కలిపి ప్రసాదంగా తయారు చేసి సత్తుపిండితో పాటు వక్కలు, తులసి ఆకులు ఇచ్చి పుచ్చుకుంటారు. రెండో రోజు అటుకుల బతుకమ్మ నీటిలో నాన బెట్టిన పప్పిడి పప్పుకు బెల్లం, అటుకులు కలిపి ప్రసాదం చేస్తారు. మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ నీటిలో ఉడికించిన శనగపప్పుకి బెల్లం, పాలు కలిపి న ప్రసాదంగా ఇస్తారు. నాలుగో రోజు నానబెట్టిన బియ్యంలో బెల్లం కలిపిన పాలు పోసి ప్రసాదంగా, ఐదో రోజు అట్ల బతుకమ్మ నానబెట్టిన బియ్యంలో బెల్లం పాలు కలిపి ప్రసాదంగా ఇస్తారు. ఆరో రోజు అలిగిన బతుకమ్మ అంటూ కొన్ని చోట్ల బతుకమ్మ ఆడరు, ప్రసాదం కూడా ఇవ్వరు. ఇక ఏడో రోజు వేపకాయల బతుకమ్మ సకినాల పిండిని వేపకాయ పరిమాణంలో చిన్నచిన్న ముద్దలుగా చేసి నూనెలో వేగించి ప్రసాదంగా ఇస్తారు. ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మగా బెల్లంలో నువ్వులు కలిపిన తరువాత వెన్న కలిపి లేకపోతే నెయ్యిగా ఉపయోగిస్తారు. మూడింటిని బాగా కలిపిన తరువాత ముద్దలు చేస్తారు. ఈ వెన్న ముద్దలను నైవేద్యంగా పెట్టి ప్రసాదంగా పంచుతారు. ఇక చివరి రోజైన తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మగా పూజించి ఐదు రకాల సద్దులను నైవేద్యంగా పెడతారు. దద్దోజనం, చింతపండు పులిహోర, నిమ్మకాయ పులిహోర, కొబ్బరన్నం, నువ్వులన్నం, పల్లీలు, నువ్వులు, కొబ్బరి పుట్నాలను పొడి చేసి అన్నంతో సద్దులు కలుపుతారు. బతుకమ్మ వేడుకల్లో పాల్గొనేందుకు మహిళా ఉద్యోగులకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. మధ్యాహ్నం 2 గంటల వరకు విధులు నిర్వహించి ఆ తర్వాత బతుకమ్మ వేడుకల్లో పాల్గొనేందుకు ఆయా శాఖలు సర్క్యులర్ జారీ చేశాయి.

**సుసంపన్న తెలంగాణ సంస్కృతికి చిహ్నం బతుకమ్మ: కొండా సురేఖ**

సుసంపన్నమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ చిహ్నమని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం మహాలయ అమావాస్యను పురస్కరించుకుని మంత్రి సురేఖ తెలంగాణ ఆడపడుచులకు శుభాకాంక్షలు తెలిపారు.

**సీతక్క ఆదేశం మేరకు అంగన్వాడీ టీచర్లకు వెసులుబాటు**

కాగా, బతుకమ్మ వేడుకల్లో పాల్గొనేందుకు అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు మంత్రి సీతక్క ఆదేశాల మేరకు వెసులుబాటు కల్పిస్తూ ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసింది. మధ్యాహ్నం 2 గంటల వరకు విధులు నిర్వర్తించి ఆ తరువాత బతుకమ్మ వేడుకల్లో పాల్గొనవచ్చని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

## భగ్గుమన్న స్కూలు బస్సు

>> మాట్లాడుతూ మృతులసంఖ్య పెరిగే అవకాశం ఉందని, బాధితుల కుటుంబాలక తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు. రవాణా మంత్రి సూరియా జుంగ్రుంగ్రేంగ్‌కిట్ మాట్లాడుతూ ఇప్పటికిప్పుడు 25 మంది చనిపోయినట్లు తేలింది. మరికొందరు లోపలే ఉండిపోయి ఉండవచ్చని వారినిసైతం వెలికితీసేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 44 మంది బస్సులో ఉన్నారు. 38 మంది విద్యార్థులు, ఆరుగురు టీచర్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. ముగ్గురు ఈచర్లు, 16 మంది విద్యార్థులు బయటికి రాగలిగినట్లు రవాణా మంత్రి తెలిపారు. ఇప్పటికీ కొంతమంది ఆచూకీ గల్లంతయిందని వారిపై స్పష్టత రావాల్సి ఉందన్నారు. ఉథాయథాని ప్రావిన్స్‌నుంచి బయలుదేరిన బస్సు టైరు పేలిపోయి హైవేపైనే అగ్నిప్రమాదానికి గురయింది. ఉత్తర బ్యాంకాక్ సబర్బన్‌ప్రాంతం లో ఈ ప్రమాదం జరిగింది. టైరుపేలడంతో పాటు వాహనం అక్కడే హైవేపై ఉన్న ఒక అడ్డంకిని ఢీకొట్టింది. కంప్రెస్డ్‌గ్యాస్‌తో ఈ బస్సు నడుస్తోందని, ఈ ప్రమాదంలో ఇంధన ట్యాంక్‌గ్యాస్‌తో నిండి ఉండటంతో వెంటనే మంటలు వ్యాపించాయన్నారు. బస్సునుమంటలు చుట్టుముట్టాయని దట్టమైన నల్లనిపొగ ఆప్రాంతం మొత్తం అలుముకుందని తెలిపారు. సహాయక సిబ్బంది జలఫిరంగులు ప్రయోగించారు.

## హోరాహోరీ

>> యూరో డిఫెన్స్ వ్యవస్థలు తిప్పికొడుతున్నట్లు ప్రకటించింది. జెరూసలెం, ఇజ్రాయెల్ కొన్ని ప్రాంతాల్లోకూడా ఇరాన్ దాడులుచేసిందని ఐడిఎఫ్‌ప్రకటించింది. ఇరాన్ రాత్రి పొద్దుపోయేంతవరకూ తన దాడులను కొనసాగిస్తూనే ఉందని ఇజ్రాయెల్ రక్షణ వ్యవస్థ ప్రకటించింది. పౌరులందరూ అప్రమత్తంగా ఉండాలని, బాంబుషెల్టర్లలోనికి ప్రజలంతా వెళ్లిపోవాలని హెచ్చరికలు జారీచేసింది. అంతేకాకుండా ఇజ్రాయెల్ తన ఎయిర్‌పోర్టులన్నింటిని మూసివేసింది. విమాన సర్వీసులను బదలాయించింది. పొరుగునే ఉన్న జోర్డాన్ దేశంలోకూడా ఎయిర్‌ట్రాఫిక్‌ను సస్పెండ్‌చేసారు. ఇరాన్‌దాడులపై ఇజ్రాయెల్ ఆత్మరక్షణకు దిగే హక్కు ఉందని, ఆదేశంపై దాడులుచేస్తే అమెరికా ఉపేక్షించబోదని అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్‌కూడాప్రకటించారు. అయినా కూడా ఇజ్రాయెల్‌పై తమ దాడులు ఆగవని స్పష్టంచేస్తూ ఇరాన్ నిరంతర దాడులకు తెగబడింది. దీనితో ఇపుడు మధ్యప్రాచ్యంలో యుద్ధమేఘాలు వర్షిస్తున్నాయి. పశ్చిమాసియా మొత్తం ఉద్రిక్తతతో నిండిపోయింది. మరోపక్క ఇరాన్ క్షిపణుల దాడులపై అమెరికా శ్వేతసౌధం సమీక్షించింది.

# కొండా X కెటిఆర్.. వార్

>> మంత్రి కేటిఆర్ గులాబీ లీడర్లు కుట్రపన్ని సోషల్‌మీడియాను ఉపయోగించుకొని అవమాన పరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీంతో తెలంగాణ రాష్ట్రంలోనే సుపరిచితులైన కొండా సురేఖ అభిమానులు తమ సామాజిక వర్గానికి చెందిన చేనేత సంఘాల నేతలు పలు బీసీ కుల సంఘాల నాయకులు ఈ ట్రోలింగ్ వ్యవహారంపై రాష్ట్ర వ్యాప్తంగా కేటిఆర్‌పై ధ్వజమెత్తుతున్నారు. దీంతో ఒక్కసారిగా రాజకీయం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హీటెక్కింది. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో సైతం సోషల్ మీడియా ట్రోలింగ్ వ్యవహారం చర్చనీయాంశమైంది. గత బీఆర్ఎస్ పాలనలో సైతం బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు కొండా దంపతులు, కేటీఆర్ మధ్య సొంత పార్టీలోనే కోల్డ్‌వార్ జరిగిన విషయం. అప్పట్లో జిల్లాలో చర్చనీయాంశమైంది. కాగా మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో మళ్లి సొంత గూటికి చేరడం వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీని గెలిచి ప్రస్తుతం రెండు శాఖలకు మంత్రిగా సీనియర్ రాజకీయ మహిళా నేతగా ఉమ్మడి ఆంధ్రరాష్ట్రంలోనే సుపరిచితులుగా ఉన్న మంత్రి కొండా సురేఖను గులాబి పార్టీ టార్గెట్ చేసిందనే అనుమానాలు తలెత్తుతున్నాయి. వరంగల్ ఉమ్మడి జిల్లాలో హస్తం పార్టీలో వర్గ విభేదాలు ఉన్న నేపథ్యంలో సొంత పార్టీ వారు ఎవరైనా బీఆర్ఎస్ పార్టీతో అంతర్గతంగా చేతులు కలిపి కొండా సురేఖను టార్గెట్ చేశారా..? అనే వార్తలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. మొదటి నుండి కొండా దంపతులు ఏ పార్టీలో ఉన్నా తమ సొంత ఇమేజ్‌ని ప్రజల్లో సంపాదించుకొని ఎక్కడ వెనక్కి తగ్గకుండా రాజకీయంగా ముందుకు పోవడమే లక్ష్యంగా కొండా అభిమానులను పెంచుకుంటూ తమ సొంత పార్టీలోనే ఒక ప్రత్యేక స్థానాన్ని పొందుతూ వస్తున్నారు. కాగా కొండా సురేఖ మంత్రి అయిన నాటి నుండి వరంగల్ ఉమ్మడి జిల్లాలో ముఖ్యంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో హస్తం పార్టీ రెండు వర్గాలుగా చీలిందనే ప్రచారం జరుగుతుంది. ఇటీవలనే మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్‌రావు కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్సీ బస్వరాజుపై బహిరంగంగానే వార్నింగ్ ఇవ్వడం తెలిసిందే. కాగా మహిళా మంత్రిపై చేసిన వాఖ్యలు వెనక్కి తీసుకొని కేటిఆర్ క్షమాపణ చెప్పాలని పిసిసితో పాటు మంత్రులు, మంత్రులు, బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ముందు ముందు ఏం జరుగుతుందో వేచి చూడాలి.

# కూల్చివేతలు షురూ

>> పేద, మధ్యతరగతి వారు నివసిస్తున్నారు. దీంతో ప్రభుత్వం మూసి సుందరీకరణ ప్రాజెక్టులో భాగంగా ఎఫ్‌టిఎల్ పరిధిలో నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్న పేదలకు ఉచితంగా డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించింది. అందుకోసం ఇప్పటికే జీవో కూడా జారీ చేసింది. అయితే డబుల్‌బెడ్‌రూంలు ఎవరికి ఇవ్వాలనే దానిపై రెవెన్యూ అధికారులు సర్వే చేసి ..గుర్తించిన ఇళ్లపై ఆర్‌బిఎక్స్ (రివర్‌బెడ్ ఎక్స్‌ట్రీమ్ ) అని రాశారు. కాగా ఇటీవల మూసి నది పరివాహక ప్రాంతాల్లో అధికారులు పర్యటించి ఎఫ్‌టిఎల్ పరిధిలోకి వచ్చే ఇళ్లను గుర్తించి వాటిపై ఆర్‌బిఎక్స్ అని పెద్దఅక్షరాలతో పెయింట్ వేసిన విషయం తెలిసిందే. అయితే తమ ఇళ్లను కూల్చివేస్తారంటూ ఆందోళన చెందిన స్థానిక ప్రజలు అధికారులపై తిరగబడ్డారు. దీంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. అయితే డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ పలువురు స్థానికులు ఆందోళనకు దిగారు. మూసీ రివర్‌బెడ్‌లో ఉన్న ఇళ్లు వాటి యాజమానులు వివరాలు నమోదు చేసేందుకు వచ్చిన అధికారులను పలు ప్రాంతాల్లో నివాసుతుల అడ్డుకున్నారు. చివరకు పోలీస్ భద్రత నడుమ రెవెన్యూ అధికారులు ఇళ్లపై ఆర్‌బిఎక్స్ మార్క్ వేశారు. ప్రస్తుతం మరికొన్ని ప్రాంతాల్లో కూడా సర్వే కొన సాగిస్తున్నారు. పోలీస్ భద్రత నడుమే ఈసర్వే సాగుతుంది. కూల్చివేయాల్సిన ఇళ్లకు అధికారులు మార్క్ వేస్తున్నారు.అక్కడి ప్రజలు ఇళ్లు ఖాళీ చేసిన వెంటనే అధికారులు ఆఇళ్లను కూల్చివేయనున్నారు.

**నిథిమ్ చెరువులో చేపట్టిన నిర్మాణం కూల్చివేత**

**గచ్చిబౌలి:** గచ్చిబౌలిలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజిమెంట్(నిథిమ్) ఆవరణలో ఉన్న చెరువును పూడ్చి చేపట్టిన నిర్మాణాన్ని మంగళవారం కూల్చివేశారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని గచ్చిబౌలి సర్వే నెంబరు 71లో రామమ్మకుంట చెరువు 5ఎకరాల పైచిలుకు విస్తరించి ఉంది. గచ్చిబౌలిలో కొలువుదీరిన నిథిమ్ కళాశాల ఆవరణలో ఈ చెరువు ఉండగా, గతంలో చెరువు చుట్టూ నిథిమ్ గార్డెనింగ్ చేపట్టింది. నిథిమ్ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం ఈ చెరువుకు ఆనుకొని ఉండగా, గతంలో నిథిమ్‌లో పనిచేసిన కొందరు అధికారులు అడ్మిన్ కార్యాలయం పక్కనే కొత్తగా భవన నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా రామమ్మ చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లను మట్టితో పూడ్చి భవన నిర్మాణం ప్రారంభించారు. ఈ విషయమై తీవ్ర వివాదం చెలరేగింది. మూడు అంతస్థుల స్లాబులు నిర్మించిన తరువాత మధ్యలోనే నిర్మాణం ఆగిపోయింది. గతకొన్ని సంవత్సరాలుగా ఈ వివాదం కోర్టులో ఉండగా, కొన్ని రోజుల క్రితం హైకోర్టు చెరువును పూడ్చి చేపట్టిన నిర్మాణాన్ని తొలగించాలని తీర్పునిచ్చింది. దీంతో మంగళవారం నిథిమ్ యాజమాన్యం భవన నిర్మాణ కూల్చివేతలు చేపట్టింది. జెసిబిలతో భవనాన్ని కూల్చివేసి శిథిలాలను తొలగించారు.



మంగళవారం హైదరాబాద్ గోల్‌నాకలో హైడ్రా బాధితులను ఓదార్చుతున్న కెటిఆర్

# బుల్డోజర్ వస్తే అడ్డుపెట్టండి

>> సుధీర్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డిలతో కలిసి పరామర్శించారు. హైదరాబాద్‌లో లక్షలాది మందికి నిద్రలేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పుడు ఇండ్లు కూల్చుతారోనని ప్రజలు కంటిమీద కునుకు లేకుండా ఆవేదనతో ఉన్నారని అన్నారు. హైదరాబాద్‌లో బిఆర్ఎస్‌కు ఓట్లు వేసిన వారిపై సిఎం పగబట్టారని గరీబోళ్ళంతా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఉన్నారనని, వాళ్ళ బతుకులను ఆగం చేయాలనని చూస్తున్నారని విమర్శించారు. 'ముసీమే లూఠో...ఢిల్లీమే బాంటో' అనేది కాంగ్రెస్ నినాదమని విమర్శించారు. 'మీ ఇండ్ల మీదకు బుల్డోజర్ వస్తే' అడ్డుపెట్టాలన్నారు. రేవంత్‌రెడ్డి..కాదు ఆయన తాత వచ్చినా ఏమి చేయలేరన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో సగం డబ్బులతో మూసీప్రక్షాళన చేపట్టారని ఆరోపించారు. మూసీ పరివాహకప్రాంత వాసులను అడవిలోకి పంపుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇందిరమ్మ ఇండ్లు కడతామంటూ కూల్చుతున్నారని చెప్పారు. పేదల ఇళ్ళు కూల్చుతుంటే ఈ ప్రాంత ఎంపి ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి ఇద్దరూ కూడపలుక్కున్నారా? అని ప్రశ్నించారు.పేదలకు కష్టంవస్తే అండగా ఉండేవాడే దేవుడని, రేవంత్‌రెడ్డి నీఉ మొగోడివైతే ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బ్రోకర్లు విడగొట్టే ప్రయత్నం చేస్తారనని, మన హక్కులను లాక్కునే హక్కు ఎవరికీ లేదన్నారు. పేదల కోసం బిఆర్ఎస్ తరఫున కోర్టులో కొట్లాడుతామని కెటిఆర్ భరోసా ఇచ్చారు. తెలంగాణ పెద్ద పండగు అంటే దసరా, కానీ హైదరాబబాద్‌లో లక్షలాదిమంది పేదలకు నిద్రలేకుండా చేశారని, ఎప్పుడు ఇండ్లు కూలగొడతారో, ఎప్పుడు తమ ఇంటి మీదకి బుల్డోజర్ పంపుతారో అన్నట్లు భయపడుతున్నారని, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత నగరంలో పేదలకు కంటిమీద కునుకులేకుండా పోయిందన్నారు. అంబర్‌పేట నియోజకవర్గంలో 1600 కుటుంబాలను రోడ్లపై పడేస్తున్నారని, కానీ బయటకు చెప్పే లెక్కలు వేరుగా ఉన్నాయనని, లోపల అలగున్నయ్, సుమారు 40వేల కుటుంబాలను అంటే లక్షన్నర మందిని రోడ్లపై పడేసే ప్రయత్నం ఈ మూసీ ప్రాజెక్టు అని, ఎవడడిగిండు అసలు ఈ ప్రాజెక్టు అని ప్రశ్నించారు. కాగా బిఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ కెటిఆర్‌కు నిరసన సెగ తగిలింది. గోబ్యాక్ కెటిఆర్ అంటూ నినాదాలు చేశారు. మూసీ నది పరివాహక ప్రాంత నివాసితులకు భరోసా కల్పించేందుకు ఆయన వెడుతుండగా, ముషీరాబాద్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. కూల్చివేతలను పరిశీలించేందుకు, బాధితులకు భరోసా కల్పించేందుకు బిఆర్ఎస్ నేతలతో కలిసి చాధర్‌ఘాట్‌కు బయలుదేరారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ శ్రేణులు కెటిఆర్ కాన్వాయిని అడ్డుకున్నారు.

# భవిష్యత్ గ్రీన్ హైడ్రోజన్‌దే

>> చేయాలని సూచించారు.రాష్ట్రంలో ఉత్పత్తి కానున్న గ్రీన్ హైడ్రోజన్‌ను ఇక్కడ గల ఎరువుల కార్మాగారాలకు,ఆర్టీసికి,ఇతర పరిశ్రమలకు సరఫరా చేయవచ్చు అని తద్వారా పర్యావరణ హిత చర్యలకు ఎంతో దోహదం చేసిన వారమవుతామని పేర్కొన్నారు. యమానాషి పరిశోధన,అభివృద్ధి సంస్థ రూపొందిస్తున్న బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం(బిఇఎస్ఎస్) బ్యాటరీల తయారీ విభాగాన్ని కూడా భట్టి విక్రమార్క మల్లు పరిశీలించారు.సోలార్ విద్యుత్ ప్లాంట్ల నుంచి పగటిపూట ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌లో మిగులు విద్యుత్‌ను దాచడానికి ఈ బ్యాటరీలు ఉపయోగపడుతాయి. ప్రస్తుతం అటువంటి అవకాశం పూర్తి స్థాయిలో అందుబాటులో లేనందున,సోలార్ విద్యుత్‌ను పూర్తి స్థాయిలో వినియోగించనప్పుడు మిగులు విద్యుత్ వృథా అవుతోంది. సింగరేణి ఏర్పాటు చేసిన 245 మెగావాట్ల సోలార్ ప్లాంట్లకు త్వరలో ఏర్పాటు చేయనున్న మరో వెయ్యి మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లకు ఈ సాంకేతికత ఎంతగానో ఉపయోగపడుతుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సందర్భంగా యమనాషీ అధికారులతో భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణలో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ల ఏర్పాటుకు బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టం సాంకేతికత వినియోగంపై ఉమ్మడి భాగస్వామ్యంతో ప్లాంట్ల ఏర్పాటు కోసం కలిసి రావాలని కోరారు.

## వారం - వర్జ్యం

తేది : 02-10-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
అమావాస్య రా.12.19
ఉత్తర, మ.12.22,
వర్జ్యం రా.9.52-11.41
దు.ఉ.11.42-12.30
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** మీ మాటకు పలుకుబడి పెరుగుతుంది. కోర్టుకేసులు పరిష్కారమవుతాయి.

**వృషభం :** కొత్త కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా పూర్తి చేస్తారు. సంఘంలో ప్రత్యేక గుర్తింపు పొందుతారు.

**మిథునం:** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడుతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**కర్కాటకం :** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**సింహం :** పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. అనుకోని సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**కన్య :** కొత్త కార్యక్రమాలు చేపట్టినా సంతృప్తికరంగా సాగవు. మిత్రులతో ఏర్పడినమాట పట్టింపులు తీరుతాయి.

**తుల:** పెట్టుబడులలో తొందరపాటు వద్దు. నమ్మిన వ్యక్తులే సమస్యలు సృష్టించవచ్చు.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఒడిదుడుకులు కొంతవరకు తీరుతాయి. ఆకస్మిక బదిలీలు ఉంటాయి.

**ధనుస్సు:** నూతన వ్యవహారాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**మకరం:** ఆస్తి విషయాలలో నూతన ఒప్పందాలు కుదురుతాయి. ఉద్యోగులలో ఇంక్రిమెంట్లు, పదోన్నతులు పొందుతారు.

**కుంభం :** ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**మీనం:** ఆరోగ్య, కుటుంబ సమస్యల నుండి కొంతవరకు బయటపడతారు. పెట్టుబడుల విషయంలో తొందరపాటు వద్దు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## అహింసనే ఆయుధంగా మలచిన సమరయోధుడు గాంధీ: సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్1:** అహింసనే ఆయుధంగా మలచిన సమరయోధుడు మానవాళికి మానవత్వం నేర్పిన మహనీయుడు మహాత్మాగాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్మరించుకున్నారు. స్వాతంత్ర్య పోరాట దిక్సూచి, భరత జాతి మౌలిక స్ఫూర్తి అంతర్జాతీయ సత్యాగ్రహ దినోత్సవంగానూపాటించే జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆ ఆదర్శమూర్తికి రేవంత్‌రెడ్డి ఘన నివాళులు అర్పించారు.

## తెలంగాణ ఆడబిడ్డలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు: సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్1:** తెలంగాణ ఆడబిడ్డలందరికీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బతుకమ్మ పంగుగ శుభాకాంక్షలు తెలిపారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ అన్నారు. ఈ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని సిఎం ఆకాంక్షించారు. తెలంగాణ సామూహిక జీవన విధానానికి, కష్ట సుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనం అన్నారు. ఎంగిలిపూల నుంచి సద్దుల వరకూ అందరూ కలిసి పండుగను జరుపుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, వారి కష్టాలు తొలగించాలని గౌరమ్మను సిఎం ప్రార్థించారు.

## అక్రమ కట్టడం కూల్చాల్సిందే

>> అత్యాచారం, ఉగ్రవాదం వంటి నేరాల్లో నిందితులయినా సంబంధంలేదని, ఒక్కరోజు ముందు నోటీసు జారీచేసి ఇంటి గోడపై అంటించినా పరిగణనలోనికి తీసుకోమని ఇది ముందే జరిగి ఉంటేనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఒకవర్గానికి సంబంధించిన కొన్ని ఘటనల ఆధారంగా న్యాయస్థానం మార్గదర్శకాలున్నాయని ఆందోళన కలుగుతున్నదని ఆయన అన్నారు. వెంటనే బెంచ్ స్పందిస్తూ మనది సెక్యులర్‌దేశం అని మామార్గదర్శకాలు జాతిమతాలతో సంబంధంలేకుండా అందరికీ వర్తిస్తాయన్నారు. ఇక ఆక్రమణల విషయానికి వస్తే మేం ఇప్పటికే చెప్పాం. ఏదైనా మతసంబంధమైన నిర్మాణం రోడ్డు, ఫుట్‌పాత్, జలాశయం, రైలు పట్టాపై ఉంటే అది ప్రజలకు అడ్డంకి కాదా. అక్రమనిర్మాణాలపరంగా అందరికీ ఒకటే చట్టం అని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. ఇక యూనీ విలేకరి సీనియర్ న్యాయవాది బృందా గ్రోవర్ ఇళ్ల లభనయతపైనా వాదనలు వినిపించారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 01/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 783587
2nd Prize Rs.7000/- 13582
3rd Prize Rs.3500/-
02324 05862 12150 25621 55259
59895 71463 90152 92961 96876
4th Prize Rs.200/-
0631 1000 1137 1528 2832
4527 5968 7160 7881 9715
5th Prize Rs.100/-
0364 1840 2925 5007 6686
7692 8578 8713 9656 9818
6th Prize Rs.50/-
0090 1487 3262 5284 7073 8451
0178 1527 3331 5417 7118 8482
0184 1591 3383 5587 7226 8615
0327 1653 3585 5636 7257 8628
0397 1881 3831 5684 7410 8723
0574 2010 3897 5710 7428 8740
0741 2212 3989 5723 7499 9002
0796 2253 4213 5850 7587 9115
0804 2258 4293 5920 7658 9154
0957 2351 4447 5988 7685 9189
1161 2376 4591 6080 7916 9204
1172 2542 4652 6198 7946 9214
1240 2599 4854 6352 7987 9228
1275 2699 4897 6411 8078 9430
1401 2756 5053 6707 8219 9639
1437 2914 5091 6721 8300
1448 3085 5111 7028 8315

SINGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 501471
2nd Prize Rs.7000/- 40903
3rd Prize Rs.3500/-
23157 33045 35793 51361 66304
77858 80905 86135 90833 96787
4th Prize Rs.200/-
0164 1435 2066 3516 5389
6040 9124 9201 9679 9895
5th Prize Rs.100/-
1068 1653 2091 3655 4361
5876 6078 7592 9214 9685
6th Prize Rs.50/-
0064 1869 2807 4416 6936 8346
0095 1946 2949 4477 7039 8384
0173 2170 3119 4889 7094 8487
0264 2208 3128 4934 7218 8494
0271 2254 3193 4938 7353 8626
0364 2255 3445 5082 7394 8666
0552 2286 3526 5087 7448 8708
0591 2377 3539 5125 7465 8984
0614 2383 3626 5235 7506 9101
0711 2398 3723 5737 7785 9361
0735 2464 3799 6120 7846 9436
0858 2501 3862 6133 7922 9504
1103 2506 3903 6230 8020 9703
1406 2522 4029 6390 8055 9706
1553 2561 4269 6509 8090 9844
1665 2622 4286 6590 8258
1788 2647 4347 6725 8275

KUIL SERIES Dr No:14
1st Prize Rs.100000/- 323673
2nd Prize Rs.7000/- 97370
3rd Prize Rs.3500/-
21264 25228 34041 35644 42980
43835 48268 50868 71833 79428
4th Prize Rs.200/-
2611 3047 3779 4093 5209
6018 6882 8174 8772 9932
5th Prize Rs.100/-
0500 0796 2059 2126 3295
6486 6800 7818 8534 9750
6th Prize Rs.50/-
0051 1853 2856 4122 5507 7981
0323 1878 2860 4142 5513 8119
0328 1893 3023 4206 5793 8339
0345 1904 3169 4274 5922 8365
0438 1912 3233 4303 5982 8390
0667 1913 3240 4375 5989 8401
0671 1929 3260 4525 6283 8444
0953 2012 3269 4643 6919 8677
0987 2022 3299 4748 6986 8802
1114 2052 3321 4782 7064 8853
1123 2088 3372 4917 7313 8943
1362 2099 3398 4937 7373 9266
1478 2240 3489 4954 7417 9325
1507 2424 3653 5096 7445 9533
1579 2498 3725 5211 7675 9770
1616 2509 3733 5319 7851
1760 2727 3997 5371 7921

ROSA SERIES Dr No:14
1st Prize Rs.100000/- 375536
2nd Prize Rs.7000/- 74315
3rd Prize Rs.3500/-
00024 09239 13461 19532 28376
28850 47766 72557 89203 96430
4th Prize Rs.200/-
0065 3368 4670 4964 5816
5996 6956 7348 9687 9745
5th Prize Rs.100/-
0084 1014 1701 3047 3326
5127 5678 6393 8499 9808
6th Prize Rs.50/-
0002 2690 3666 5063 6211 8701
0179 2835 3687 5119 6242 8840
0213 2888 3702 5325 6807 8862
0245 2896 3740 5345 6858 8953
0276 2944 3749 5413 6908 8988
0284 3159 3816 5475 6918 9028
0455 3173 3875 5556 7001 9050
0936 3189 3885 5652 7210 9069
1742 3248 4058 5850 7274 9171
1799 3299 4121 5860 7374 9198
1961 3328 4163 5878 7656 9713
1976 3401 4566 6041 7718 9779
2070 3402 4589 6061 7893 9791
2119 3497 4635 6078 7950 9892
2346 3521 4671 6099 7986 9949
2488 3660 4937 6122 8014
2546 3661 5062 6209 8490

DEAR SERIES Dr No:14
1st Prize Rs.100000/- 561647
2nd Prize Rs.7000/- 65117
3rd Prize Rs.3500/-
04639 08807 12519 29356 31078
41598 42956 45602 80444 81426
4th Prize Rs.200/-
0525 1054 1544 3435 3828
3942 4304 4368 7766 8424
5th Prize Rs.100/-
2385 3234 3247 5307 6171
6255 6745 6841 7490 7991
6th Prize Rs.50/-
0011 2201 3736 4946 6582 8455
0105 2328 3742 4990 6683 8638
0347 2396 3767 5019 6968 8726
0471 2683 3836 5175 7034 8822
0590 2805 4002 5178 7081 8848
0742 2814 4036 5458 7277 8984
0771 2886 4103 5510 7351 9327
0871 2923 4161 5662 7500 9565
1063 2970 4231 5678 7532 9596
1081 3008 4287 5790 7839 9730
1243 3014 4364 6132 7885 9806
1326 3081 4473 6291 8036 9819
1473 3084 4487 6354 8083 9895
1599 3126 4588 6380 8277 9950
1772 3266 4775 6488 8342 9955
2042 3499 4813 6523 8362
2082 3577 4849 6546 8442

THANGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 993915
2nd Prize Rs.7000/- 51907
3rd Prize Rs.3500/-
00930 10904 18976 19192 42994
57529 73746 76030 76447 88911
4th Prize Rs.200/-
1076 2779 2932 4455 4572
4723 5407 6338 7170 9051
5th Prize Rs.100/-
0109 0553 2930 3104 4171
5217 7610 8137 8513 9969
6th Prize Rs.50/-
0167 1249 3364 4767 6314 8211
0184 1418 3372 5120 6520 8263
0189 1515 3699 5161 6556 8499
0196 1741 3753 5168 6574 8511
0312 1813 3888 5332 6661 8660
0349 1842 4001 5409 6792 8903
0361 1988 4020 5513 6829 9124
0381 2045 4086 5519 6836 9169
0680 2065 4227 5604 6977 9238
0817 2383 4340 5631 7001 9262
0853 2403 4371 5750 7092 9321
0908 2672 4431 5808 7220 9380
0914 2733 4486 5842 7260 9480
0981 2996 4488 6051 7518 9516
1013 3206 4669 6089 7705 9628
1117 3309 4741 6172 8032
1156 3316 4748 6197 8139

THE GOVERNMENT OF BODOLAND
Results of 01/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 859728
2nd Prize Rs.7000/- 65458
3rd Prize Rs.3500/-
07817 13198 24019 25144 36783
45407 48474 69691 81576 91542
4th Prize Rs.200/-
0257 1511 2762 3885 4382
5331 5723 6241 7482 8659
5th Prize Rs.100/-
0568 2164 2788 3012 4113
4172 5235 5350 5587 8771
6th Prize Rs.50/-
0059 2078 3902 5563 7311 9370
0091 2149 3944 5650 7453 9376
0093 2265 3969 5743 7603 9393
0155 2521 4119 5810 7609 9424
0178 2761 4151 6213 7659 9432
0272 2975 4152 6332 7675 9454
0575 3087 4163 6334 7686 9554
1004 3182 4275 6462 7923 9561
1049 3348 4420 6854 8343 9592
1188 3443 4435 6898 8581 9646
1286 3501 4440 6932 8741 9729
1328 3523 4445 6943 8819 9799
1595 3548 4930 7111 8827 9848
1620 3565 5199 7134 9014 9895
1902 3699 5421 7253 9193 9954
1922 3709 5437 7275 9293
1929 3847 5484 7300 9343

NALLANERAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 774254
2nd Prize Rs.7000/- 23912
3rd Prize Rs.3500/-
08641 28495 45154 49017 49787
52449 66294 73911 80532 85220
4th Prize Rs.200/-
0940 2210 3358 4469 5298
6968 7476 7952 9463 9839
5th Prize Rs.100/-
0968 1275 2360 3738 3769
5162 5191 7053 7799 9328
6th Prize Rs.50/-
0008 1660 3532 5595 6645 8193
0065 1704 3554 5713 6902 8229
0067 1850 3620 5750 6908 8303
0270 1967 3707 5802 7095 8514
0396 1971 3897 5808 7175 8600
0527 2029 3983 5824 7201 8794
0588 2044 4018 5897 7281 8834
0596 2119 4365 5917 7353 8850
0779 2134 4399 6024 7357 9008
0862 2161 4822 6069 7370 9307
0999 2262 4901 6238 7450 9377
1161 2298 5028 6239 7504 9413
1173 2466 5126 6286 7542 9673
1176 2474 5181 6376 7804 9810
1208 2553 5259 6472 7938 9913
1262 2757 5352 6547 7978
1597 2770 5569 6639 8033

KUMARAN SERIES Dr No:14
1st Prize Rs.100000/- 862761
2nd Prize Rs.7000/- 47995
3rd Prize Rs.3500/-
08275 24364 24927 31170 57353
66379 76081 82311 88733 94739
4th Prize Rs.200/-
0024 0093 0168 1488 1489
3580 5054 5670 6652 8453
5th Prize Rs.100/-
0600 1714 2284 2377 2556
5279 7032 7053 7256 9258
6th Prize Rs.50/-
0033 1862 3926 6007 7116 8823
0055 1870 3940 6029 7228 8862
0435 2062 3963 6092 7397 8966
0471 2090 4599 6211 7621 8984
0563 2160 4743 6388 7628 8987
0673 2236 4761 6521 7774 9291
0917 2587 4858 6571 7777 9394
0956 2607 4860 6618 7892 9411
1007 2732 5005 6705 8029 9560
1008 2873 5014 6732 8171 9580
1087 3014 5252 6789 8278 9646
1145 3185 5311 6804 8446 9743
1304 3195 5366 6837 8625 9757
1401 3430 5407 6976 8674 9842
1476 3829 5478 7012 8704 9854
1821 3881 5731 7018 8760
1854 3924 5858 7021 8804

VISHNU SERIES Dr No:14
1st Prize Rs.100000/- 457349
2nd Prize Rs.7000/- 01093
3rd Prize Rs.3500/-
09241 32848 43439 51997 57137
59654 77503 78313 81731 91934
4th Prize Rs.200/-
3005 5198 5636 6404 6962
6993 8192 8769 9015 9985
5th Prize Rs.100/-
1062 1704 2846 3958 4459
4922 6098 7976 8568 9316
6th Prize Rs.50/-
0007 1555 2576 4789 6685 8710
0178 1643 2620 4809 6823 8766
0232 1662 2647 4865 6858 9137
0262 1696 2686 5042 6876 9240
0368 1711 3093 5253 6960 9391
0630 1788 3178 5258 7084 9416
0733 1809 3191 5262 7173 9440
0873 1889 3278 5280 7421 9441
0904 2087 3540 5290 7431 9514
1040 2227 3608 5782 7781 9610
1060 2275 3634 5803 7893 9663
1155 2389 3637 5895 7940 9787
1218 2394 3843 5905 7981 9828
1257 2397 4243 6041 8207 9895
1383 2406 4300 6093 8355 9981
1417 2469 4333 6491 8363
1501 2488 4694 6545 8402

SWARNALAXMI SERIES Dr No:14
1st Prize Rs.100000/- 863220
2nd Prize Rs.7000/- 74364
3rd Prize Rs.3500/-
17232 28370 39457 41406 41776
63533 63831 74918 85715 96669
4th Prize Rs.200/-
0564 0592 1068 1426 1864
1893 6443 8682 9233 9999
5th Prize Rs.100/-
2599 3912 4626 4699 5391
5407 5851 7138 7947 9864
6th Prize Rs.50/-
0036 1627 3312 5514 7217 8799
0071 1846 3588 5557 7237 8997
0510 1879 3755 5643 7290 9094
0784 2009 3918 5707 7440 9118
0831 2010 3996 5734 7482 9159
0881 2076 4093 5906 7540 9260
0883 2266 4591 6220 7660 9263
0982 2471 4680 6817 7770 9426
1021 2526 4683 6846 7935 9462
1080 2671 4836 6919 8296 9492
1085 2807 4989 6966 8415 9579
1159 2858 5081 6989 8417 9781
1249 2933 5286 7037 8516 9853
1262 3039 5309 7043 8593 9927
1420 3043 5320 7088 8686 9981
1526 3083 5375 7156 8707
1602 3229 5462 7158 8724

LION SERIES Dr No:14
1st Prize Rs.100000/- 449233
2nd Prize Rs.7000/- 73653
3rd Prize Rs.3500/-
16355 27395 27964 38594 49503
51362 51936 62665 84805 95274
4th Prize Rs.200/-
1163 2966 2994 4791 5780
5833 6274 6907 8825 9516
5th Prize Rs.100/-
0932 1683 2899 2914 2996
4040 7397 7842 9326 9688
6th Prize Rs.50/-
0254 1679 3407 5162 7565 8832
0370 1695 3604 5395 7655 8928
0434 1702 3952 5661 7857 8960
0475 1722 4023 5698 7943 9025
0541 1870 4253 5709 7954 9084
0545 1920 4503 6050 8006 9138
0564 2165 4523 6100 8008 9206
0584 2220 4528 6269 8078 9288
0599 2363 4705 6502 8079 9318
0709 2409 4804 6695 8245 9338
0713 2473 4817 6804 8310 9436
0788 2799 4873 6891 8341 9575
0839 2801 4914 6989 8433 9680
0990 2848 5066 7122 8531 9725
1057 2862 5089 7125 8571 9766
1445 2922 5131 7289 8651
1673 3029 5132 7497 8699



## దసరాలోపే అర్హులకు డబుల్ బెడ్ ఇళ్లు

### ప్రతీ కుటుంబానికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త :** దసరా పండుగ సమీపిస్తున్న వేళ రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభవార్త తెలిపారు. రాష్ట్ర సచివాలయం వేదికగా మంగళవారం అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ లోపే అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. అలాగే, రాష్ట్రంలోని ప్రతీ కుటుంబానికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించారు. అంతేకాకుండా సన్న, దొడ్డు రకాల ధాన్యం కొనుగోలుకు వేర్వేరుగా కేంద్రాలు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన వరద ఏరియాల్లో మరమ్మత్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కాగా, రాష్ట్రంలోని ప్రజలందరికీ డిజిటల్ హెల్త్ కార్డులను జారీ చేయాలని ప్రభుత్వం భావిస్తున్న సంగతి తెలిసిందే.

## ఇరుకు రోడ్లపై 'ప్రమాద ప్రయాణం'

### విస్తరణకు కేంద్రం సహాయ నిరాకరణ

### రక్తమోడుతున్నా ప్రతిపాదనలుగానే మూల్గుతున్న రోడ్లు

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పలు రోడ్లు రద్దీకి అనుగుణంగా విస్తరణకు ప్రభుత్వాల తడబాటు వాహనదారులకు గ్రహపాటుగా మారింది. కేంద్రప్రభుత్వం తెలంగాణ రోడ్లపై శీతకన్ను వేయడంతో నిత్యం ప్రమాదభరితమై రోడ్లపై బతుకుజీవుడా అని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది.

రాష్ట్రంలో సుమారు 53 రోడ్లు ప్రస్తుతం విస్తరణ చేస్తే ప్రమాదాలు జరగకుండా సాఫీగా గమ్యస్థానాలకు చేరుకోవడానికి వీలవుతుంది. ముఖ్యంగా 16 రోడ్లకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి రోడ్లను జాతీయ రహదారుల స్థాయిలో విస్తరించాల్సిన అవసరం ఉంది. 1,617 కిలోమీటర్ల నిడివి కలిగిన పదహారు రోడ్లపై నిత్యం వేలాది వాహనాదారులు దినదిన గండం నూ రేళ్ల ఆయుష్షులా బిక్కుబిక్కుమంటూ ప్రయాణిస్తున్నారు. గత పదకొండేళ్లుగా రోడ్ల విస్తరణకు ప్రతిపాదనలు లైన్‌ఎస్టీమెట్‌తో కేంద్రానికి నివేదిస్తూనే ఉన్నారు. గత పది నెలలుగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రతిపాదనలతో కేంద్రం తలుపులు తడుతూనే ఉన్నారు. ఆర్‌అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇప్పటికీ మూడుసార్లు కేంద్రమంత్రి గడ్కరిని కలిసి విన్నపాలు చేసినా ఇప్పటి వరకు ఒక్క రోడ్డును కూడా మంజూరు చేయలేదు. ఇందులో అంతర్రాష్ట్ర రోడ్లు, జిల్లా కేంద్రాలను అనుసంధానించే రోడ్లు, పర్యాటక స్థలాలు పారిశ్రామిక వాడకు వెళ్లే రోడ్లు కూడా ఉన్నాయి. దినదినగండంగా మారిన రోడ్ల వివరాలు ఇలా ఉన్నాయి.

జగిత్యాల-కాటారం రోడ్డు 130 కిమి విస్తరించాల్సి ఉంది. దిండి-నల్లంగొండ మధ్య 130 కిమి రోడ్లుపై ప్రయాణం నరకంగా మారింది. భువనగిరి-చిట్యాల 44కిమి. చౌటప్పల్-సంగారెడ్డి 182కి.మి మరికల్-రామసముద్రం 182కిమి, వనపర్తి-మంత్రాలయ 110 కిమి, మన్నెగూడ-బీదర్ 134కి.మి కరీంనగర్-పిట్లం 165కి.మి ఎర్రవెల్లిక్రాస్‌రోడ్- రాయచూర్ 67కి.మి. కొత్తపల్లి- దుద్దెడ75 కిమి, సారపాక- ఏటూరునాగరం 93 కిమి, దుద్దెడ- రాయగిరి క్రాస్‌రోడ్ 63 కి.మి, జగ్గయ్యపేట- కొత్తగూడెం 100కిమి. సిరిసిల్ల-కోరుట్ల 65 భూత్పూరు -సిరిగిరిపాడు 166కిమి కొన్ని సింగిల్ రోడ్డు, కరీంనగర్-రాయపట్నం 60 కిలోమీటర్ల రోడ్లు విస్తరణ చేయాల్సిన అనివార్యత ఉంది. వీటిలో కొన్ని సింగిల్ రోడ్లు, మరికొన్ని డబుల్ రోడ్లు ఉన్నాయి. వీటిని నాలుగు వరు సల రోడ్లుగా మార్చాలని ప్రతిపాదనలు కేంద్రం వద్ద చాలా రోజులుగా పెండింగ్‌లో ఉన్నా బిజెపి సర్కార్ రాజకీయ వ్యవహారంగానే దీనిని చూస్తున్నారని అనేక మంది వాహనదారులు ఆవేదన చెందుతున్నారు. కేంద్ర ప్రభుత్వం సమాఖ్య స్ఫూర్తిని మరిచిపోయి తెలంగాణకు మేలుచేస్తే తమకు రాజకీయంగా కలిగే ప్రయోజం బేరిజు వేసుకొని రోడ్‌నెట్‌వర్క్ అభివృద్ధి చేయడానికి వెనకాడుతుందనే ఆరోపణలు సంబంధిత రహదారి జనవాసాల నుంచి వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు రాష్ట్రప్రభుత్వం కూడా సొంత నిధులు వెచ్చించకుండా సాధ్యమైనంత మేరకు కేంద్రం నుంచి నిధులు రాబట్టాలనే విధానంతో తాత్సారం చేస్తుండటంతో రహదారుల అభివృద్ధికి గ్రహణం పడుతోంది.



## కార్మికులకు దసరా బోనస్

### జాతీయ కార్మిక సంఘాల చర్చల్లో కోల్ ఇండియా నిర్ణయం

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త :** ప్రతీ ఏటా దీపావళికి పర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ (పీఎల్ఆర్) కింద బొగ్గు కార్మికులకు ఇచ్చే బోనస్‌ను ఈ ఏడాది 93,750 రూపాయలు చెల్లించేందుకు నిర్ణయించారు. దీనికి సంబంధించి ఇటీవల ఢిల్లీలో జాతీయ కార్మిక సంఘాలతో కోలన ఇండియా అధికారులు చర్చలు జరిపారు. ఇందులో భాగంగా కార్మికులకు పండుగ బోనస్‌గా లక్ష రూపాయలు చెల్లించాలని కార్మిక సంఘాలు పట్టుబట్టాయి. అయితే గత ఏడాది 85,500 రూపాయలు బోనస్‌గా ఇచ్చారు. కాగా ఈసారి అదనంగా 8,250 రూపాయలు కలిపి మొత్తంగా 93,750 రూపాయలు చెల్లించేందుకు యాజమాన్యాలు అంగీకరించాయి. దీంతో కార్మికులకు అదనంగా లబ్ది చేకూరనుంది. కోల్ ఇండియా పరిధిలోని కార్మికులకు దసరా పండుగకు ముందుగానే చెల్లిస్తారు. అయితే సింగరేణి కార్మికులకు మాత్రం దీపావళికి ముందు చెల్లించడం ఆనవాయితీగా వస్తోంది. త్వరలోనే కార్మికులకు బోనస్ చెల్లించే తేదీలను ప్రకటించి వారి ఖాతాల్లో నగదు జమ చేయనున్నాయి. కాగా సింగరేణి సంస్థ లాభాల వాటాను కూడా చెల్లించేందుకు యాజమాన్యం ఇప్పటికే ప్రకటించింది. ఈ ఏడాది సంస్థ సాధించిన లాభాల్లో 33 శాతం చెల్లించేందుకు వాటిని ఈ నెల 7వ తేదీన కార్మికుల ఖాతాల్లో జమ చేయనున్నారు.

## పామాయిల్ రైతులకు దసరా కానుక

### రూ.17 వేలకు పెరిగిన గెలల ధర

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** పామాయిల్ రైతులకు దసరా కానుకగా గెలల ధర 17,043 రూపాయలకు పెరిగిందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలోని పామాయిల్ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి మేరకు కేంద్రం దిగుమతి సుంకాన్ని 5.5 శాతం నుండి 27.5 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిందని చెప్పారు. దీని వల్ల ముడి పామాయిల్ గెలల ధర 14,392 రూపాయల నుండి అమాతం 2,651 రూపాయలు పెరిగి 17,043 రూపాయలకు చేరుకుందని తెలిపారు. ఇందువల్ల తెలంగాణ రైతులకు ఈ నెలలో 12 కోట్ల రూపాయలు లబ్ది చేకూరనుందని చెప్పారు. కాగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా రైతు రుణ మాఫీ చేశామని తెలిపారు. మూడు విడతల్లో 18 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఉంచిన రైతు బంధు బకాయిలను 7,656 కోట్ల రూపాయల మేర రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని వెల్లడించారు. అయినా విపక్షాలు విమర్శలు చేయడం అర్థరహితమన్నారు. రైతులను ఆదుకుంటున్న ప్రభుత్వానికి విపక్ష నేతలు సహకరించకపోగా, విమర్శలు చేయడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. 42 లక్షల మంది రైతులకు రుణ మాఫీ చేశామని తాము ఎప్పుడూ చెప్పలేదన్నారు. గత ప్రభుత్వం రైతులకు బకాయిలు పెట్టినవి లెక్కలోకి తీసుకోవాలని సిఎం చెప్పారని పేర్కొన్నారు. పంట రుణాలు తీసుకున్న 42 లక్షల మంది రైతుల వివరాలను బ్యాంకర్లు ఇచ్చారని చెప్పారు. వారికి 31 వేల కోట్ల రూపాయల మేర రుణ మాఫీ చేయాల్సి ఉందన్నారు. రుణ మాఫీ కానివారి వివరాలు పంపాలని అడుగుతున్నామని తెలియచేశారు. ఒకే నెలలో 22 లక్షల మంది రైతుల ఖాతాల్లో 18 వేల కోట్ల రూపాయలను జమ చేశామని వెల్లడించారు. 2 లక్షల రూపాయలకు పైగా రుణం ఉననన వారికి 2 లక్షల రూపాయల వరకూ చెల్లిస్తామని చెప్పామని, అయినా ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలనే దుర్బుద్ధితో ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రైతుల పట్ల విపక్ష పార్టీల నేతలకు ఉన్న అక్కసు అర్థమవుతోందన్నారు. పదేళ్ల పాలించిన పార్టీ నేతలు కూడా రుణ మాఫీని విమరిశస్తున్నారని మంత్రి మండిపడ్డారు.

## రూ.2 వేల కోట్ల రుణాన్ని సేకరించిన సర్కార్

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త :** రాష్ట్ర సర్కార్ ఈ నెల ఆరంభంలో 2 వేల కోట్ల రూపాయల మేర రుణాన్ని సమీకరించింది. దీనికి సంబంధించి మంగళవారం రిజర్వ్ బ్యాంక్ తెలంగాణ ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను ఆన్‌లైన్ వేదికగా వేలం వేసింది. ఈ మేరకు ఈ మొత్తాన్ని రాష్ట్ర ఖజానాకు జమ చేసింది. వీటిలో 1,500 కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వం సెక్యూరిటీ బాండ్‌ను 15 ఏళ్ల కాలానికి, ఇంకో 500 కోట్ల రూపాయల విలువైన బాండ్‌ను 18 ఏండ్ల కాలానికి రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో వేలం వేసింది. కాగా గత నెలలో 4,500 కోట్ల రూపాయల మేర అప్పు చేసింది. తాజాగా ఈ నెల మొదటి రోజు మరో 2 వేల రూపాయలను సేకరించింది.

## నాబార్డ్ తెలంగాణ సిజిఎంగా ఉదయ్‌భాస్కర్

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త :** నాబార్డు తెలంగాణ ప్రాంతీయ కర్యాలయం చీఫ్ జనరల్ మేనేజర్‌గా బి ఉదయ్ భాస్కర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని నాబార్డు రీజనల్ కార్యాలయంలో మంగళవారం ఆయన విధులు చేపట్టారు. ఉదయ్ భాస్కర్‌కు డెవలప్‌మెంట్ బ్యాంకింగ్‌లో 31 సంవత్సరాల అనుభవం ఉంది. ఎపిలోని బాపట్ల వ్యవసాయ కళాశాల, ఎపి వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ చేశారు. 1993లో కర్నాటక లో నాబార్డులో చేరిన ఉదయ్ భాస్కర్ జార్ఖండ్, కర్నాటక, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాంతీయ కార్యాలయాలు, ముంబైలోని ప్రధాన కార్యాలయంలో వివిధ హోదాల్లో పనిచేశారు.

## ఆస్పత్రిలో సూపర్‌స్టార్ రజనీకాంత్

**చెన్నై, అక్టోబరు 1:** తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు పొత్తికడుపులో సమస్యలు లేవనెత్తడంతో వెంటనే ఆయన్ను ఆస్పత్రికి తరలించారు. ముందురోజు రాత్రి రజనీ అస్వస్థతకు గురికావడంతో రాత్రి పొద్దుపోయాక ఆస్పత్రిలో చేర్చారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని ఆస్పత్రి వైద్యులు తెలిపారు.

## జెకెలో మూడో విడతలో 65.48 శాతం పోలింగ్

### ఓటింగ్‌లో అత్యధికంగా వాల్మీకి సమాజ్, గూర్ఖా ఓటర్లు

**శ్రీనగర్, అక్టోబరు 1:** జమ్ముకాశ్మీర్‌లో మూడో విడత జరిగిన 40 నియోజక వర్గాల పోలింగ్‌లో 65.48శాతం ఓటింగ్ నమోదయినట్లు ఎన్నికల అదికారులు ప్రకటించారు. అత్యధికంగా ఉధంపూర్ జిల్లాలో నమోదు అయింది. ఈ జిల్లాలో సాయంత్రం ఐదు గంటలకు పోలింగ్‌ముగిసే సమయానికి 72.91శాతం ప్రజలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. అలాగే అతి తక్కువగా బారాముల్లా జిల్లాలో 55.73 శాతం పోలింగ్ నమోదయింది. బండిపోర్‌జిల్లాలో 63.33 శాతం, బారాముల్లాలో 55.73 శాతం, జమ్ములో 66.79శాతం, కతువాలో 70.53శాతం, కుప్వారాలో 62.76శాతం, సాంబాలో 72.41శాతం, ఉధంపూర్‌లో 72.91 శాతం పోలింగ్ నమోదయినట్లు రాష్ట్ర ఎన్నికల అధికారులు ప్రకటించారు. పదేళ్ల తర్వాత జమ్ముకాశ్మీర్‌ప్రజలకు రాష్ట్రంలో తమకు నచ్చిన నేతను ఎన్నుకునేందు అవకాశం వచ్చిందని రాజకీయ పార్టీలనేతలు పేర్కొన్నారు. మూడో విడత పోలింగ్‌లో 24స్థానాలు శీతాకాల అసెంబ్లీజరిగే జమ్ము డివిజన్‌లోనే జరిగాయి. మరో 16 స్థానాలు కాశ్మీర్‌ప్రాంతంలో ఉన్నాయి. ఈసారి ఎన్నికల్లో ప్రత్యేకతలు కూడా ఉన్నాయి. పాకిస్తాన్‌నుంచి వలసవచ్చి స్థిరపడిన శరణార్థులు వాల్మీకి సమాజ్, గోర్ఖా కమ్యూనిటీకి చెందినఓటర్లుకూడా భారీ సంఖ్యలో పోలింగ్‌లో పాల్గొన్నారు. పోలింగ్‌ప్రారంభించిన తొలివేళల్లోనే వీరంతా కేంద్రాలవద్ద బారులు తీరారు. ఈ ఓటర్లు గతంలోజరిగిన బ్లాక్ డెవలప్‌మెంట్ కౌన్సిల్, జిల్లా అభివృద్ధి మండలి ఎన్నికల్లోకూడా ఓటుహక్కు వినియోగించుకున్నారు. సుమారు 400 కంపెనీల పారామిలిటరీ దళాలు బందోబస్తునిర్వహించాయి. లోక్‌సభ ఎన్నికల్లో నమోదయిన ఓటింగ్‌శాతం కంటే మూడో విడత జరిగిన అసెంబ్లీ ఎన్నికల శాతం పెరిగినట్లు పరిశీలకులు పేర్కొంటున్నారు.


# తెలంగాణ ప్రభుత్వం

# షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ

## ఎస్సీ వర్గీకరణపై అభిప్రాయాల సేకరణ

ఎస్సీ కేటగిరిలలో ఉప వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అమలుపై అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం, మంత్రివర్యులు శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది.

ఉపసంఘం క్షేత్రస్థాయి అభిప్రాయాలను సేకరించాలని నిర్ణయించింది. ఈ అభిప్రాయాలను 30.09.2024 నుండి స్వీకరించబడుచున్నవి.

ఎస్సీ వకీర్గకరణపై ఆయా కులాల ప్రతినిధులు, సంఘాలు, వ్యక్తులు తమ అభ్యర్ధనలను, అభిప్రాయాలను అందచేయాలని కోరుచున్నాము.

వ్యక్తిగతంగా అభ్యర్ధనలను ఎస్సీ అభివృద్ధి శాఖ కమీషనర్ కార్యాలయం, 3వ అంతస్తు, డి.ఎస్.ఎస్. భవన్, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్ నందు అన్ని పనిదినాలలో ఉదయం 11.00 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు క్రింద తెలిపిన కార్యాలయ అధికారులకు ఇవ్వవచ్చును.

1. శ్రీ కె.కిషన్, ఉప సంచాలకులు - (టెలిఫోన్ నెం. 040-23391362)
2. శ్రీమతి ఎస్.సుబ్బలక్ష్మి, సహాయ సంచాలకులు - (టెలిఫోన్ నెం. 040-23391362)

ఆన్‌లైన్‌లో commr.scsubclassification@gmail.com కు ఈ మెయిల్ చేయవచ్చును.

ఎన్. శ్రీధర్, ఐ.ఎ.ఎస్.,
ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి
ఎస్సీ అభివృద్ధి శాఖ

DIPR.No.SPL-04-DP, Dt: 01.10.2024



BAJAJ FINSERV

## బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.

(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.

(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(11-10-24) గజ్వేల్ - పిడ్చేడ్; PEJ6SGL8530861, 8556056, 8683004, 8696722, 8739371, 8763844, 8774057, 8795721, 8822988. హుస్నాబాద్ - అక్కన్నపేట చౌరస్తా; PCW5SGL8187113, 8572261, 8568470, 8589445, 8684851, 8735443. కొత్తగూడెం - మధుర బస్తీ; PEJ5SGL8723582. మంచిర్యాల - హైదరాబాద్ రోడ్; P544SGL8694039, 8709979, 8739537, 8792390, 8823288, 8825416, 8824180. నల్గొండ; P558SGL8543706. వనపర్తి - రాజీవ్ చౌక్; PCX9SGL8528470, 8589836, 8592395, 8827750, 8839271. వరంగల్ - సుబేదారి; PB55SGL8538745, 8556289, 8554175, 8555356, 8567256, 8616208, 8735481, 8812359. (14-10-24) భద్రాచలం - ఆర్టీసి బస్ స్టాండ్; PEK5SGL8530468, 8539871, 8540119, 8698892, 8729702, 8751779, 8788633, 8819202. ఖమ్మం - గాంధీ చౌక్; PB54SGL8198989, 8331022, 8343710, 8539770, 8555658, 8556217, 8647038, 8695042, 8698416, 8710175, 8722687, 8824390. మెదక్ - ఐటీ బ్రాహ్మణ్ స్ట్రీట్; PCX2SGL8555899, 8572519, 8580319, 8589482, 8615787, 8645922, 8643823, 8710935, 8774014, 8794289, 8813793, 8823455. సంగారెడ్డి; P4D3SGL8682457, 8722983, 8750052, 8818971. సిరిసిల్ల - మెయిన్ రోడ్; PB66SGL8593116, 8667541, 8685322, 8687700, 8698069, 8711952, 8741872, 8741770, 8743021, 8753438, 8754192, 8790919, 8825468, 8836832, 8834271. (15-10-24) ఆర్మూర్ - అంబేద్కర్ చౌరస్తా; PB56SGL8537929, 8653186, 8654124, 8751451, 8763799, 8764646, 8825280, 8837580. చౌటుప్పల్ - మార్కెట్ ఏరియా; PCW3SGL8566293. గద్వాల్ - రాజీవ్ మార్గ్; PCW4SGL8532992, 8551511, 8556857, 8571687, 8582697, 8594360, 8592329, 8603059, 8612725, 8663509, 8665917, 8671899, 8688220, 8737156, 8765386, 8776396, 8795701, 8828353, 8822872, 8836125. ఇబ్రహీంపట్నం; P19WSGL8590804, 8726441, 8821016. జనగాం - బాలాజీ నగర్; PCW7SGL8543790, 8578882, 8623562, 8654522, 8714319, 8739257, 8752425, 8834630. కాగజ్‌నగర్ - పటేల్ రోడ్; PGM7SGL8578155, 8654567, 8657158, 8673880, 8773627, 8839722. నర్సంపేట - జై శ్రీ థియేటర్; PCX3SGL8579755, 8678271, 8682956, 8796604. నిజామాబాద్ - వినాయక నగర్; P561SGL8531699, 8694386, 8721687, 8834784. శంషాబాద్; PY30SGL8527313, 8570746, 8591818, 8726962, 8819045. వరంగల్ - స్టేషన్ రోడ్; P04ISGL8553650, 8579118, 8711448, 8724071. ఇల్లందు - బుగ్గవాగు; PGC4SGL8544769, 8565124, 8567817, 8565711, 8581836, 8665695, 8671595, 8710045, 8742020, 8747701, 8761399, 8787834, 8821291, 8825108, 8842381. నిజామాబాద్ - ఆర్టీసి బస్ స్టాండ్; PER4SGL8382233, 8674899, 8806925. (16-10-24) ఆదిలాబాద్ - ద్వారకా నగర్; PV97SGL8578597, 8579611, 8589497, 8653401, 8674973, 8753590, 8796421, 8789730, 8830065. భువనగిరి - హైదరాబాద్ రోడ్; PCW1SGL8525272, 8526748, 8553476, 8662975, 8751512, 8806136. జగిత్యాల - ధర్మపురి రోడ్; PCW6SGL8617182, 8666889, 8665665, 8687942. కోరుట్ల; PV44SGL8550381, 8567905, 8595476, 8595819, 8592463, 8616835, 8682653, 8706580, 8706746, 8727430, 8766995. సత్తుపల్లి - సూపర్ మార్కెట్; PCX8SGL8570089, 8674851, 8683021, 8699049, 8730054, 8727908, 8749505. (17-10-24) బాన్సువాడ - బస్ స్టాండ్; PCV9SGL8550298, 8699693, 8734797. హాలియా - దేవరకొండ మెయిన్ రోడ్; P96USGL8528685, 8544914, 8550645, 8552202, 8568643, 8580267, 8613637, 8656334, 8665539, 8665231, 8788909, 8819950. మణుగూరు - అశోక్ నగర్; PCX1SGL8712939, 8722910, 8728082. నిర్మల్ - గంగా కాంప్లెక్స్; PCX4SGL8554040, 8572077, 8570059, 8594455, 8644724, 8662102, 8673252, 8710005, 8735250, 8755258, 8788594, 8791843, 8809549, 8825072, 8834498. (18-10-24) కరీంనగర్ - సివిఆర్ఎన్ రోడ్; PCW8SGL8570361, 8736833, 8795269, 8792512, 8805169, 8838753. ఖమ్మం - జమ్మిబండ రోడ్; P546SGL6155840, 7789210, 7940575, 8565674, 8752447, 8792660. మిర్యాలగూడ; P7B7SGL7772667, 8565777, 8567485, 8568283, 8604696, 8624817, 8644105, 8700222. నాగర్‌కర్నూల్; P21DSGL8525864, 8527267, 8543661, 8589839, 8618983, 8655321, 8684958, 8709812, 8722453, 8795309, 8836041. నిజమాబాద్ - కపిల హోటల్ రోడ్; PB94SGL8614031, 8618631, 8625874, 8683706, 8779776. సదాశివపేట - రాచయ్య నగర్; P91HSGL7888320, 8335522, 8513007, 8656755, 8790398, 8839913. సిద్దిపేట - మెదక్ రోడ్; PGM8SGL8541953, 8545400, 8554542, 8551042, 8550531, 8640246, 8641081, 8709343, 8764652, 8827089, 8826268, 8828082, 8835732. (21-10-24) భోదన్ - నాందేడ్ మెయిన్ రోడ్; PEJ7SGL8530552, 8538750, 8551186, 8590097, 8711850, 8752552, 8838113. మెట్‌పల్లి - మెయిన్ రోడ్; PEF7SGL8577816, 8726377. షాద్‌నగర్ - వెంకటేశ్వర కాలనీ; PCX7SGL8550602, 8567479, 8617523, 8687906, 8694312, 8752594, 8763677, 8779975, 8827573, 8835514. తాండూరు - ఇందిరా చౌక్; PDA6SGL8652366, 8673356, 8676513. వరంగల్ - కు క్రాస్ రోడ్; P592SGL7728444, 7956787, 8118793, 8552305, 8555782, 8582403, 8647029, 8667396, 8668551, 8687085, 8751505, 8793380, 8836714. (22-10-24) భూపాలపల్లి - మెయిన్ రోడ్; PCW2SGL8528034, 8543034, 8542787, 8569540, 8579881, 8694806, 8712932, 8837146. కామారెడ్డి - నిజాంసాగర్ రోడ్; P86QSGL8539696, 8538982, 8554325, 8551079, 8556912, 8572844, 8572607, 8579310, 8583067, 8595273, 8592912, 8625742, 8644029, 8659184, 8676697, 8701676, 8711912, 8729526, 8734894, 8757093, 8755847, 8749412, 8767335, 8787902, 8808159, 8810806, 8827691, 8820997, 8826337, 8826192, 8837928. పటాన్‌చెరు; PY29SGL8739795, 8780366, 8809070.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

దూరదృష్టి లేని వ్యక్తి ఉన్నతాశయాలు సాధించలేడు. గొప్పపనులు చేపట్టలేడు.

-ఉడ్రోవిల్సన్

# గాంధీయిజం టు బ్రాందీయిజం!

కరంచంద్ నేడుండీనా ఈ నిషా బంద్ కాకుండేనా అన్నాడు ఆనాడు ఒక కవి. నిజానికి మద్యనిషేధం అన్నది మహాత్ముడు భారత ప్రజలకు అందించిన అమృత సందేశం. ఆనాడు కాంగ్రెస్ పార్టీకి సంబంధించి కూడా మద్యపానాన్ని దేశం నుంచి పారద్రోలాలనేదే సిద్ధాంతం, నినాదం. అఖిల భారత కాంగ్రెస్ సమావేశాల్లో ఎన్నోసార్లు ఈ మేరకు తీర్మానాలు కూడా చేశారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు మద్యపాన నిషేధం దేశంలోనే మొట్టమొదటిసారిగా అమలు చేసింది అప్పటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రం. ఆనాడు తాగుబోతులంటేనే ఏమాత్రం గౌరవ భావాలు ఉండకపోయేవి. ఒకరకంగా చెప్పాలంటే వారిని సమాజం బహిష్కరిస్తున్నట్లుగా వ్యవహరించేది. ఎక్కడో చాటుమాటుగా తాగేవారు. పూర్తి మైకంలో పదిమందిలోకి రావడానికి ఏమనుకుంటారోననే సిగ్గు, బిడియం ఉండేది. తాగుబోతుల విషయంలో ఆనాటి ప్రభుత్వాలు, నేతలు ఎంతో కఠినంగా వ్యవహరించేవారు. దొంగసారా, మద్యం అమ్మకందార్లపై పాలకులు ఎంతో దృఢవైఖరి అవలంబించేవారు. కానీ రానురాను పరిస్థితులు మారిపోయాయి. ఆదాయం కోసం ప్రభుత్వాలే దుకాణాలు పెట్టించి మద్యం సేవించండి,ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చండంటూ బతిమాలి, భంగపడి తాగించే దురదృష్టపు రోజులు దాపురించాయి. గాంధీవారసులమని చెప్పుకునే పెద్దలే ఇందుకు పాల్పడడం దురదృష్టకరం. ఏమి చేసి అయినా మద్యం ద్వారా ఆదాయాన్ని ఎంత వీలైతే అంత పెంచుకోవాలనే ధ్యేయంగా విధానాలు, అమలులో కూడా వెసులుబాటు కల్పించగలుగుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో మంచినీరు దొరకని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. గుక్కెడు మంచినీళ్ల కోసం మైళ్లకొద్దీ నడిచివెళ్లే పరిస్థితుల నుండి బయటపడని పల్లెలు కోకొల్లలు. కానీ మద్యం దొరకని గ్రామం రాష్ట్రంలో దుర్బిని పెట్టి వెతికినా కన్పించకపోవచ్చు. బెల్టుషాపుల విధానాన్ని ప్రవేశపెట్టిన తర్వాత వాడవాడకు కుగ్రామాల్లో సైతం మద్యం అమ్మకాలు ఊపందుకున్నాయి. రికార్డులపరంగా సారాను నిషేధించారు. కానీ అమలు చేసే త్రికరణశుద్ధి పాలకులకు లేకపోవడంతో సారా, గుడంబా విస్తరించిపోతున్నది. పొరుగునున్న రాష్ట్రాల నుంచి దొంగసారా పెద్దఎత్తున తరలివస్తున్నది. నాటుసారా, గుడంబా తయారీ ఒక కుటీర పరిశ్రమగా మారిపోయింది. అప్పుడప్పుడు రికార్డుల కోసం నాటు సారా బట్టీలను పగులకొట్టి కేసులు పెడుతున్నారు. కేసులన్నా, దాడులన్నా అసలు ఎక్సైజ్ అధికారులంటే భయభక్తులు లేకుండాపోయాయి. ఒకనాడు సారా వ్యాపారులపై ఉక్కుపాదం మోపి గడగడలాడించిన ఎక్సైజ్ అధికారులు వానపాముల్లా కాలం గడుపుతున్నారు. అందుకే ఈ అక్రమ సారా వ్యాపారాన్ని ఎలాగో ఆపలేమని కొందరు మద్యం వ్యాపారులు మద్యం పేరుతో చీప్ లిక్కర్‌ను తయారు చేసి నాటు సారా తాగే వారిని తమవైపు తిప్పుకుంటున్నారు. ఒకరకంగా చెప్పాలంటే రంగు కలిపిన నాటుసారా రెక్టిఫై స్పిరిట్‌లో నీళ్లు కలిపి రంగుపొడి చల్లి సీసాల్లో నింపితే చీప్ లిక్కర్ అవుతుంది. తగిన పరిమాణంలో నీళ్లు కలవకపోయినా, వాడే రంగులు కాలం చెల్లినా, ఖాళీ సీసాలు శుభ్రంగా కడగకపోయినా, కలుషిత నీరు కలిపినా చీప్ లిక్కర్ కాస్త విషతుల్యం అవుతుంది. దీనికితోడు కిక్ బాగా ఉండాలని కొందరు వ్యాపారులు రసాయనికాలు చివరకు పెస్టిసైడ్స్ కలుపుతున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో అమ్ముతున్న మద్యంలో చీప్ లిక్కర్‌దే అగ్రస్థానంలో ఉంది. చీప్ లిక్కర్ తాగి లక్షలాది మంది నిరుపేదలు ఆస్పత్రుల పాలవుతున్నారు. మరికొందరు కృంగికృశించి మంచానికే పరిమితమై లేవలేని స్థితిలో ప్రాణాలు కోల్పోతున్నారు. మరికొందరికి ఊపిరితిత్తుల వ్యాధులు, కేన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులు కూడా సోకుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా మద్యం తాగి మరణించేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. ఎన్నో వేలాది కుటుంబాలను ఆర్థికంగా, ఆరోగ్యపరంగా చిదిమేస్తున్నది. 2012-22 వరకు దేశవ్యాప్తంగా మద్యం, సారా కల్తీ మూలంగా పన్నెండువేల మందికిపైగా మరణించినట్లు అధికార లెక్కలే వెల్లడిస్తున్నాయి. మొన్న తమిళనాడులో కళ్లకుర్చిజిల్లా కర్ణాపురానికి చెందిన దంపతులు ఇరువురు కల్తీ సారా తాగి చనిపోయారు. ఈ దుర్ఘటన జరిగినా అక్కడి ప్రభుత్వం ఏమాత్రం అప్రమత్తం కాలేదు. పైగా ఆ భార్యభర్తలు చనిపోయింది కల్తీసారా వల్లకాదని సాక్షాత్తు ఆ జిల్లా కలెక్టరే ప్రకటించారు. దాంతో మృతుల అంత్యక్రియలో పాల్గొన్న కర్ణాపురం గ్రామస్తులు అదే సారాను తాగారు. ఆరోగ్యం విషమించి యాభై మందికిపైగా మృతి చెందారు. ఆ తర్వాత ప్రభుత్వం అప్రమత్తమై కలెక్టర్‌ను బదలీ చేయడం లాంటి చర్యలేవో తీసుకుంది. గత యేడాది ఉత్తర తమిళనాడులో కల్తీసారా భూతం ఇరవైరెండు మందిని బలిగొన్నది. ఇక మద్యంమత్తులో జరుగుతున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. దేశంలో జరుగుతున్న వేలాది రోడ్డు ప్రమాదాల్లో అధికశాతం వాహన చోదకులు మద్యంమత్తులోనే ఉన్నారనే విషయం అధికారుల దర్యాప్తులోనే బయటపడుతున్నది. ఇక మహిళలపై జరుగుతున్న నేరాల్లో కూడా నిందితులు మద్యంమత్తులో ఉన్నవారేననే విషయం అందరికి తెలిసిందే. ఇప్పటికైనా ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యాన్ని మట్టుబెట్టేందుకు పాలకులు నడుం కట్టాలి. అప్పుడే మహాత్ముడిని మరిచిపోలేదంటూ యేటా తామెంతో ఘనంగా నిర్వహిస్తున్న గాంధీ జయంతి, వర్ధంతులకు ఒక అర్థం ఉంటుంది.

నిన్నటి తప్పుల గురించి కాని, రేపు రాబోయే కష్టం గురించి కాని దిగులుపడడమే అతి గొప్ప కాలహరణం.



మహాత్మాగాంధీ

నీలో ఉన్న శక్తిని నీవు తెలుసుకున్నప్పుడే గమ్యం చేరగలవు. కనుక ముందు నీ గురించి నీవే పరిశోధించుకో.



రామకృష్ణ పరమహంస

# కురుక్షేత్రంలో కమలానికి ఎదురుగాలి!

**ప్రజలు మార్పును కోరుతూ తీర్పు ఇవ్వనున్నారని సర్వేక్షకుల అంచనా. పదేళ్ల పాలనకు చరమగీతంపాడి కొత్త శకాన్ని ప్రారంభిస్తారని ఆశిస్తున్నారు. కాంగ్రెస్, బిజెపి, లోక్‌దళ్, జననాయక్, జనతాపార్టీ, ఆమ్ ఆద్మీపార్టీతోపాటు బలమైననేతలు, టిక్కెట్లు రానివారు స్వతంత్రులుగా బరిలోకి దిగడంతో బహుముఖ పోటీలలో ఓట్లు చీలి మెజారిటీకి చేటు చేస్తాయేమోనని ప్రధాన పార్టీలు భీతిల్లుతున్నాయి. అయితే కమలం పార్టీపై పెరుగుతున్న వ్యతిరేకత వల్ల ప్రత్యామ్నాయంగా హస్తం పార్టీకి పట్టం కడతారని సర్వేలు ఘోషిస్తున్నాయి. అక్టోబరు 8న ఫలితాల ప్రకటన వరకు వేచి చూద్దాం.**



పతకమూరు దామోదర్ ప్రసాద్

హర్యానా శాసనసభ 90 స్థానాలకు అక్టోబర్ ఐదున ఎన్నికలు జరగనున్న తరుణంలో వివిధ రాజకీయపార్టీలు తమ సత్తా చాటి ఎక్కువ సీట్లు సాధించడానికి రాజకీయ పార్టీలు తమ శక్తియుక్తులన్నీ కేంద్రీకరించాయి. పలు పార్టీలు ఎన్నికల బరిలో నిలిచినా పోటీ ప్రధానంగా అధికార బిజెపి, ప్రతిపక్ష కాంగ్రెస్‌ల మధ్య నువ్వానేనా అనే రీతిలో కేంద్రీకృతమైంది. ప్రధాని నరేంద్రమోడీ హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి నాయిబ్ సింగ్ సైనీ పలువురు కేంద్ర మంత్రులు, కమలనేతలు, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, హర్యానా మాజీముఖ్యమంత్రి, కాంగ్రెస్ దిగ్గజం భూపేంద్ర హుడా , కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ప్రభృతులు వివిధ నియోజకవర్గాలలో బహిరంగ సభలు, ఎన్నికల ర్యాలీలలో ప్రసంగిస్తూ ఎదుటిపార్టీలపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. కేంద్రంలో, హర్యానాలో గత పదేళ్లుగా అధికారం చలాయిస్తున్న బిజెపి మూడో దఫా కూడా కమలం పార్టీని గెలిపిస్తే అభివృద్ధిని, సంక్షేమాన్ని మరింత వేగవంతం చేస్తామని ప్రధాని మోడీ సహా కమలనాథులు హామీలు గుప్పిస్తున్నారు. ఇటీవల జరిగినలోక్‌సభ ఎన్నికలలో హర్యానాలోని 10 స్థానాలకుగాను, బిజెపి, కాంగ్రెస్ చెరి ఐదు స్థానాలు గెలిచి సమ ఉజ్జీలుగా నిలిచాయి. రాజ్యాంగాన్ని పరిరక్షించి దళితుల హక్కులు కాపాడుతామని కాంగ్రెస్ ఇచ్చిన హామీని విశ్వసించి రెండు రిజర్వుడు లోక్‌సభ స్థానాలలో ఆపార్టీనే గెలిపించారు. దళితులు 2014, 2019 ఎన్నికలలో మొత్తం 10ఎంపి స్థానాలు గెలిచిన బిజెపి బలాన్ని సగానికి తగ్గించడంలోరాహుల్, మాజీ సిఎం భూపేంద్ర హుడా, ఎఐసిసి కార్యదర్శి కుమారి శైలజ కృతకృత్యులయ్యారు. ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్‌ల మధ్య ఎన్నికల పొత్తు కోసం జరిగిన ప్రయత్నాలు సీట్ల పేచీ కారణంగా సఫలం కానందున ఎవరికివారు పోటీ చేస్తున్నారు. 27 శాతంగా ఉన్న రైతు వర్గం జాట్‌లు,20 శాతం ఉన్న దళితులు, ఏడు శాతంగా ఉన్న ముస్లింలు, ఇతర బడుగు వర్గాలు ఈసారి కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతూ ఉండటం హస్తం పార్టీకికలిసివచ్చే అంశమే.గత పదేళ్లుగా కేంద్రంలో హర్యానాలో అధికారం నెరపిననరేంద్రమోడీ, మనోహర్ లాల్ ప్రభుత్వాల రైతు వ్యతిరేక, ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజాగ్రహం పెల్లుబుకుతోంది. ప్రజలు ఈసారి మార్పు కోరుతున్నారని హస్తం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ నేతలు ధీమాతో ఉన్నారు. మాజీ ఉపప్రధాని శ్రీదేవీలాల్ మనవళ్ళు, మునిమనవళ్ల నేతృత్వంలోని భారత జాతీయ లోక్‌దళ్ మాయావతి బహుజన సమాజ్ పార్టీతో, దుష్యంత్ చౌతాలా నాయకత్వంలోని జననాయక జనతా పార్టీ దళితనేత ఆజాద్ సమతా పార్టీతో పొత్తు పెట్టుకోవడం వల్ల ఆ మేరకు కాంగ్రెస్‌కు వచ్చే దళిత, జాట్ ఓట్లు చీలి తమకు లబ్ధి చూకూరగలదని కమలనాథులు ఆశిస్తున్నారు. అందుకే కమలం పార్టీ ఈసారి పంజాబీ హిందువులు, దళితులు, పట్టణ అగ్రవర్గాలపై, ఇతర పార్టీలలోని అసంతృప్తి వాదులను దువ్వి వారి మద్దతు పొందడానికి ఎన్నో ప్రలోభాలు చూపిస్తోందనే విమర్శలున్నాయి. హర్యానా దేశ రాజధాని ఢిల్లీని మూడువైపులా ఆవరించి ఉండటం వల్ల గురుగ్రాం, ఫరీదాబాద్ వంటి ఎన్నో ప్రాంతాలు రాజధాని ప్రాంతంలో చేరి పారిశ్రామికంగా అభివృద్ధి చెందినా, స్థిరాస్థి వ్యాపారం పెరిగినా నిరుద్యోగ సమస్య తీవ్రంగానే ఉంది. హరితవిప్లవంలో ప్రధాన రాష్ట్రంగా హర్యానా సేద్యపు రంగంలో, ఆహార ధాన్యాల ఉత్పత్తిలో గణనీయ పురోగతి సాధించినా ఇటీవలి సంవత్సరాలలో ఎరువులు, పురుగుమందులు, ఇతర సాగు ఖర్చులు పెరగడం,



రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు అటుంచి కనీస మద్దతు ధరలు రాకపోవడంతో అన్నదాతలు తీవ్ర ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటూ దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళనలకు దిగడం తెలిసిందే. రైతాంగ ఉధృత ఆందోళనలకు జడిసి కేంద్రప్రభుత్వం మూడు వ్యతిరేకచట్టాలను ఉపసంహరించుకోక తప్పలేదు. దేశజనాభాలో రెండు శాతం ఉన్న హర్యానా ఇప్పటికీ వ్యవసాయ ప్రధాన రాష్ట్రంగానే ఉంది. పంజాబ్, హర్యానా యువకులు ఎక్కువగా భారత సైన్యంలో చేరి దేశంకోసం యుద్ధాలు జరిగినప్పుడు తమ ప్రాణాలర్పించడం తెలిసిందే. అయితే మోడీ ప్రభుత్వం అగ్నివీర్ పేరుతో తాత్కాలిక నియామకాలు చేసి, ఐదేళ్ల దాటాక వారిని తీసేసి తాత్కాలిక ఉద్యోగాలు ఇచ్చే పద్ధతి ప్రవేశపెట్టడంతో సైన్యంలో పూర్తికాలం పనిచేసే అవకాశం, పింఛన్లు ఇతర సౌకర్యాలు లేకుండా వారి కుటుంబ జీవితాలకు భద్రత లేకుండా చేయడంపై యువతలో తీవ్ర ఆగ్రహం పెల్లుబుకుతోంది.నిరుద్యోగ తీవ్రతవల్ల ఇజ్రాయిల్, రష్యా తదితర దేశాలలో ప్రాణాలొడ్డి కిరాయి సైనికులుగా చేరుతూ ఉండటం ఆందోళనకరమని, ఆస్తులు అమ్మి లక్షలు ఖర్చుచేసి ఉద్యోగాల ఆశతో అమెరికా వెళ్లిన యువతఅక్కడ దుర్భర జీవితం గడపాల్సివస్తోందని అనేకబహిరంగ సభలలో కేంద్రప్రభుత్వంపై రాహుల్‌గాంధీ చేస్తున్న నిశిత విమర్శలు ప్రజలను ముఖ్యంగా యువతను ఆకట్టుకుంటున్నాయి. కాంగ్రెస్ టికెట్ల కేటాయింపులో తన వర్గానికి ప్రాధాన్యత ఇవ్వలేదని గుర్రుగావున ఎఐసిసి ప్రధాన కార్యదర్శి, కేంద్రమాజీ మంత్రిని బిజెపిలో చేర్చుకోవాలని దళిత ఓట్ల కోసం కమలనాథులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. కాంగ్రెస్ దళిత బిడ్డకు అన్యాయం చేసిందని, గతంలో మధ్యప్రదేశ్‌లో జ్యోతిరాదిత్య సింధియాకు కేంద్రమంత్రి పదవిఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చిన కమలం పార్టీ ఈసారి కుమారి శైలజకు మంత్రి పదవి ఇవ్వజూపినా ఆమె తాను తుదివరకు కాంగ్రెస్‌లోనే ఉంటానని ప్రకటించి రాహుల్, భూపేంద్ర హుడాతోబాటు మళ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం కాంగ్రెస్‌కు కలిసివచ్చే అంశం. బిజెపి ఈసారి 22మంది బిసిలు, 17మంది ఎస్సీలు, 16మంది జాట్‌లకు టిక్కెట్లు ఇవ్వగా,కాంగ్రెస్ 20మంది బిసిలకు, అత్యధికంగా 28మంది జాట్‌లకు, 17మంది ఎస్సీలకు టిక్కెట్లుఇచ్చింది. దళితులలో 10శాతం ఉన్న జాతవ్‌లకు బిజెపి 8 స్థానాలు, వాల్మీకులకు నాలుగు, ధనక్‌లకు మూడు, బావారియా బాజీగర్ ఉపకులాలకు చేరో స్థానం కేటాయించి జాగ్రత్తగా వ్యవహరించింది. దళితులు అధికంగా ఉన్న 36 స్థానాల్లో కాంగ్రెస్, బిజెపిలు ఒకే కులం వారికి టిక్కెట్లు ఇచ్చాయి. పంటలకు కనీస మద్దతు ధరకు చట్టపరమైన హామీ కల్పిస్తామని రాహుల్ ప్రకటించగా, కనీస మద్దతు ధర అంటే తెలుసా అని కేంద్రహోంమంత్రి అమిత్ షా నిగ్గదీశారు. వృద్ధులకు, వికలాంగులకు నెలకు రూ.ఆరువేలు పింఛన్ ఇస్తామని,మహిళలకు నెలకు రెండువేల రూపాయలు సాయంగా ఇస్తామని కాంగ్రెస్ హామీఇవ్వగా బిజెపి రూ.2100 ఇస్తామని పోటీ హామీఇచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామనే కాంగ్రెస్ హామీ యువతను విశేషంగా ఆకర్షిస్తోంది.రూ.500కే వంట గ్యాస్ సిలిండర్ ఇస్తామని రెండు ప్రధానపార్టీలు హామీఇచ్చాయి. గ్రామీణ పేదలకు ఐదు లక్షల ఇళ్లు నిర్మిస్తామని, ప్రతి కుటుంబానికి రూ.10లక్షల ఆరోగ్యబీమా, 70యేళ్ల నిండిన వారికి మరో ఐదులక్షల అదనపు ఆరోగ్యబీమా కల్పిస్తామని, పల్లెల్లో కాలేజీలకువెళ్లే యువతకు స్కూటర్లు, మోపెడ్లుఇస్తామని, కాంగ్రెస్ అధికారంలో ఉన్నరాష్ట్రాల్లో ముఠా తగాదాలు, అసమ్మతి వల్ల పరిపాలన సజావుగా జరగక అభివృద్ధి అడుగంటిదని, అలాంటి కాంగ్రెస్‌ను గెలిపిస్తే పెట్టుబడులు, పరిశ్రమలు రావని హర్యానా వృద్ధిచెందదని మోడీ హెచ్చరించారు. భారత్‌లో పెట్టుబడి పెట్టడానికి ఎన్నోవిదేశీ కంపెనీలు ముందుకొస్తున్నాయని, పారిశ్రామికీకరణ వల్ల పేదలు, రైతులు, యువతకు మేలు జరుగుతుందని అభివృద్ధి భారత్ అనే దార్శనిక దృక్పథంతో ఎన్డీయే ప్రభుత్వం విధానాలు రూపొందిస్తున్నామని ప్రధాని వివరించారు. ప్రజలు మార్పును కోరుతూ తీర్పు ఇవ్వనున్నారని సర్వేక్షకుల అంచనా. పదేళ్ల పాలనకు చరమగీతంపాడి కొత్త శకాన్ని ప్రారంభిస్తారని ఆశిస్తున్నారు. కాంగ్రెస్, బిజెపి, లోక్‌దళ్, జననాయక్, జనతాపార్టీ, ఆమ్ ఆద్మీపార్టీతోపాటు బలమైననేతలు, టిక్కెట్లు రానివారు స్వతంత్రులుగా బరిలోకి దిగడంతో బహుముఖపోటీలలో ఓట్లు చీలి మెజారిటీకి చేటు చేస్తాయేమోనని ప్రధాన పార్టీలు భీతిల్లుతున్నాయి. అయితే కమలంపార్టీపై పెరుగుతున్న వ్యతిరేకత వల్ల ప్రత్యామ్నాయంగా హస్తం పార్టీకి పట్టం కడతారని సర్వేలు ఘోషిస్తున్నాయి. అక్టోబరు 8న ఫలితాల ప్రకటన వరకు వేచి చూద్దాం. ●

# పేదలున్న ధనిక రాష్ట్రం తెలంగాణ!



డాక్టర్ తిరుణహరి శేషు

ఆరు దశాబ్దాల సుదీర్ఘ పోరాట ఫలితంగా భారతదేశంలో 29వ రాష్ట్రంగా 2014 జూన్ 2న ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయింది. ఎన్నో సందేహాలు అపనమ్మకాల నడుమ ఏర్పాటైనరాష్ట్రం దశాబ్దకాలంగా తన ప్రస్థానంలో ఎన్నో మైలురాళ్లను అధిగమిస్తూ తన ప్రత్యేకతను నిలబెట్టుకుంటుంది. ముఖ్యంగా జిఎస్‌డిపి,తలసరి ఆదాయం పెరుగుదలలో, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో, పేదరిక నిర్మూలనలో రాష్ట్రం పురోగమిస్తున్న తీరు విమర్శకులను సైతం ఆశ్చర్యపరుస్తుంది. ఇటీవల ప్రధాన మంత్రి ఆర్థికసలహా మండలి దేశంలోని ధనిక పేద రాష్ట్రాల జాబితాను ప్రకటిస్తే ధనికరాష్ట్రాలలో ఢిల్లీతరువాత తెలంగాణ రెండవ ధనిక రాష్ట్రంగా నిలిచింది. మొదటిఐదు ధనిక రాష్ట్రాలలో దక్షిణాది నుండి తెలంగాణతోపాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలుకూడా చోటు దక్కించుకున్నాయి. ఆర్థిక సలహా మండలి ప్రకారంగా రాష్ట్రం ఏర్పడేనాటికి దేశ జిడిపిలో తెలంగాణ రాష్ట్రం 3.8శాతం వాటాను కలిగిఉంటే 2023-24నాటికి తెలంగాణ రాష్ట్రం వాటా 4.9శాతానికి పెరగటంతో దేశ అభివృద్ధికి కీలక భాగస్వామ్యంఅందిస్తున్న రాష్ట్రాల జాబితాలో తెలంగాణ కూడా చేరిపోయింది.రాష్ట్రం ఏర్పాటైన ఈ దశాబ్దకాలంలో రాష్ట్ర ఆదాయం (జిఎస్‌డిపి) ఐదు లక్షల కోట్ల రూపాయల నుండి 14.64 లక్షల కోట్ల రూపాయలకు పెరిగింది. అలాగే తలసరి ఆదాయం కూడా 1,24,104 నుండి 3,47,299 రూపాయలకు పెరిగిందని తెలంగాణ సోషల్ అవుట్‌లుక్- 24 తన నివేదికలో స్పష్టం చేసింది. తలసరి ఆదాయంలో తెలంగాణ రాష్ట్రం దక్షిణాది రాష్ట్రాలలో మొదటిస్థానంలో దేశంలో మూడోస్థానంలో ఉండటం గమనార్హం. అలాగే తెలంగాణలో పేదరికం 13.18 శాతం నుండి 3.76 శాతాని కి తగ్గిపోయిందని 2023లో నీతి ఆయోగ్ తన రిపోర్టులో వెల్లడిచేసింది. దేశంలో గోవా, కేరళ, తమిళనాడు, సిక్కిం రాష్ట్రాల తర్వాత అతి తక్కువ పేదరికం ఉన్నఐదవ రాష్ట్రంగా తెలంగాణ నిలబడింది. అలాగే సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో కూడా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు సంయుక్తంగా ఆరవ స్థానంలో నిలిచాయి. హురూన్ ఇండియా రిచ్‌లిస్ట్-2024 ప్రకారంగా దేశంలో అత్యధిక బిలియనీర్లు ఉన్న ఐదవ రాష్ట్రంగా తెలంగాణ నిలబడింది. జిఎస్‌డిపి, తలసరి ఆదాయం, ఎస్‌డిజి పేదరికం లాంటి ఎకనామిక్ పారామీటర్స్‌లో తెలంగాణ రాష్ట్రం ఈ దశాబ్దకాలంలో గణనీయమైన ప్రగతి సాధించినా ప్రజల జీవితాలలో మాత్రం గుణాత్మకమైన మార్పులు కనిపించకపోవడం ఒక వైపరీత్యంగానే భావించాలి. తెలంగాణ రాష్ట్రంలో సంపద పెరిగినా ఆ పెరిగిన సంపద కిందివర్గాలకు చేరకపోవడం సంపద పంపిణీలో అసమానతలు పెద్ద సమస్యగా మారిందనే చెప్పాలి. రాష్ట్ర ఆదాయంలో 51శాతం వాటా రంగారెడ్డిపై హైదరాబాద్ సంగారెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలదే అంటే మిగతా 29జిల్లాలు రాష్ట్ర ఆదాయంలో కేవలం 1,80,241 రూపాయలు మాత్రమే. తలసరి ఆదాయం విషయంలో కూడా జిల్లాల మధ్య పెద్దఎత్తున వ్యత్యాసాలు ఉన్నాయి.పేదరికం విషయంలో కూడా జిల్లాల మధ్య పెద్దఎత్తున అంతరాలు కొనసాగుతున్నాయి.కామారెడ్డి వికారాబాద్ ఆదిలాబాద్ గద్వాల అసిఫాబాద్ లాంటి జిల్లాలలో పేదరికం 10శాతం కంటే ఎక్కువగానే ఉన్నది. తెలంగాణ రాష్ట్రంలో పేదరికం గ్రామీణప్రాంతాలలో (7.5)ఎక్కువ నిరుద్యోగం పట్టణప్రాంతాలలో (8శాతం)ఎక్కువగాఉండటం, గ్రామీణ పట్టణ తలసరి ఆదాయాలలో కూడా అంతరాలు ఉండటం వలన రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి కిందివర్గాల దరికిచేరటం లేదు. రాష్ట్రఆదాయంలో సేవల రంగంవాటా 65.7శాతంగా ఉన్నా ఎక్కువ శాతం ప్రజలు 45.8 శాతం వ్యవసాయరంగంపై ఆధారపడి ఉండటం వలన రాష్ట్రప్రగతి సంపద కింది వర్గాలకు చేరకపోవడం ఆదాయం పంపిణీలో తీవ్ర వ్యత్యాసాలు, సంపద కేంద్రీకరణ వలన తెలంగాణ పేదలు ఉన్న సంపన్న రాష్ట్రంగా కనపడుతుంది. ప్రతినెల 18వేల కోట్ల రూపాయల రాష్ట్ర ఆదాయంలో రాష్ట్రంలోని పేదలపై చేసే ఖర్చుకూడా చాలా తక్కువ అనేవిషయాన్ని గమనించాలి. ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకున్న ప్రకారంగా రాష్ట్ర ఆర్థికవ్యవస్థ ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా ఎదిగినా 2028 నాటికి ఏడు లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ప్రవేశ పెట్టినా రాష్ట్రంలో పెరిగిన సంపద ఆదాయం కింది వర్గాల కు పేద వర్గాలకు చేరనంతకాలం తెలంగాణ పేదలున్న సంపన్న రాష్ట్రంగానే మిగిలిపోతుంది. తెలంగాణ సంక్షేమ రాష్ట్రంగా ఎదగాలా సంపన్న రాష్ట్రంగా మారాలా అనేది పాలకుల చేతుల్లోనే ఉన్నది. ●

# ప్రజావాక్కు



## బతుకమ్మను గౌరవించాలి

తెలంగాణాలో బతుకమ్మ పండుగ ఎంతో పవిత్రమైనది శ్రేష్టమైనది. ఇది ఎన్నో తరాలుగా మహిళలు అత్యంత పవిత్రంగా చేసుకునే పండుగ. నాడు ఈ పండుగ ఎంతో గొప్ప సాంప్రదాయకంగా ఉండేది. కానీ ఈ పండుగను కలుషితం చేస్తున్నారు. దాండియా, గర్బా డిజెలంటూ మన తెలంగాణా ఆచారాలను మంట గొలుపుతున్నారు. ముఖ్యంగా నేటితరం యువతులు డిజెలుపెట్టుకుని కుప్పిగంతులు వేస్తూదాన్ని బతుకమ్మలకు అనువయిస్తున్నారు. ఇది విషసంస్కృతి, అసలు పండుగ అంటే ఆనాటి సంప్రదాయ దుస్తులు ధరించి నాటి తరానికి చెందిన పాటలను పాడుతూ దానికి అనుకూలంగా నృత్యం చేస్తారు. అదే అసలైన బతుకమ్మ పండుగ. మన తెలంగాణా ఆచారాలను పాటించడం ద్వారా తరువాత తరానికి దీనిని అందించే అవకాశం ఉంటుంది.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## పేదల ఆకలి పట్టని రేషన్ డిపోలు

ఆంధ్రప్రదేశ్ ప్రజాపంపిణీవ్యవస్థ ద్వారా అర్హులైన పేదలకు ఉచిత బియ్యంతోపాటురాయితీపై కందిపప్పు, పంచదారను కూడా సరఫరాచేయాల్సి ఉండగా గత నాలుగైదు నెలలుగా కార్డుదారులకు కేవలం ఒక్క బియ్యం మాత్రమే సరఫరా చేస్తూ కొన్ని ప్రాంతాల్లో అరకొరగా పంచదార ఇస్తున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో రేషన్ డిపోలు, గోదాముల్లో తనిఖీలు చేపట్టినప్పుడు పేదలకు ఇచ్చేపంచదార,అంగన్వాడీలకు ఇచ్చేకందిపప్పు, నూనె ప్యాకెట్లు బరువు తక్కువగాఉన్నట్లు గుర్తించి రాష్ట్రవ్యాప్తంగా కందిపప్పు, పంచదార,నూనె ఇతర ప్యాకెట్ల పంపిణీ నిలిపి వేయాలని మంత్రి అధికారుల్ని ఆదేశించారు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## ఆన్‌లైన్ గేమ్స్‌పై నిషేధం విధించాలి

రాష్ట్రంలో ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్,బెట్టింగ్‌లపై నిషేధం ఉన్నప్పటికీ చాలా మంది విరివిగా ఆడుతున్నారు. విపిఎన్ సాయంతో లొకేషన్ మారుస్తూ వినియోగిస్తున్నారు. ఈ ఆన్‌లైన్ గేమ్స్‌వల్ల యువత డబ్బును కోల్పోవడమే కాకుండా తమ విలువైన ప్రాణాలపైకి తెచ్చుకుంటున్నారు. దీనిపై ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించాలి.

-ఎం.ముత్యం రెడ్డి, అందెగ్రామం, సిద్ధిపేటజిల్లా

## మానవత్వం చూపాలి

ప్రతీ సంవత్సరం ఆనవాయితీగా అక్టోబరు రెండవతేదీన మహాత్మాగాంధీ ఫొటోలకు విగ్రహాలకు పూల దండలతో అలంకరించి ఎవరికీ తోచింది వారు కాసేపు మాట్లాడి మమ అనిపిస్తున్నారే కాని ఆ మహానుభావుడి ఉన్నత ఆశయాలైన సత్యం, అహింసలకు ఏనాడో తిలోదకాలు ఇచ్చేశాము. ఆడది అర్ధరాత్రి ఏ అవరోధం లేకుండా బయట తిరగగలిగినప్పుడే మనకు సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చినట్టని మన జాతిపిత అన్న మాటలు వాస్తవ రూపం దాల్చాయా అని మనంప్రశ్నించుకుంటే ఏ సమాధానం దొరుకుతుందో తెలియంది కాదు. గాంధీని మహాత్ముడని రవీంద్రనాథ్ ఠాగూర్ చేత కీర్తింపబడినా, ఫాదర్ ఆఫ్‌ది నేషన్ అని నేతాజీ చేత పొగడబడినా వాటి విలువలను మనం ఎంత వరకు కాపాడుకుంటున్నామో ప్రశ్నించుకోవాలి. మానవత్వం ప్రదర్శించని వారు మహాత్ముని వారసులనిపించుకోరు.

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

## వీరు నాయకులేంటి?

ఏకొద్ది మందో తప్ప లోక్‌సభకు ఎన్నికయిన సభ్యులు, మంత్రులు విద్యావంతులే అయినా వింత పశువుల్లా ప్రవర్తిస్తున్నారు. రెచ్చిపోతున్నారు. రంకెలు వేస్తున్నారు. సంస్కారం లేకుండా, ఎవరేం అనుకుంటారో అనే ఆలోచన చేయకుండా ప్రత్యర్థులపై విరుచుకుపడుతున్నారు. నాలుకకోయండి డబ్బులిస్తాం చంపేయండి సంతోషిస్తాం అంటూ వారిని తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు. ఈ విమర్శలు వినడానికి కర్ణకఠోరంగా ఉంటున్నాయి. మహిళలపై అత్యాచారాలు చేసిన వారిని, లైంగికంగా వేధించిన వారిని హంతకులను కాపాడుకున్న వారి నోటి నుంచి ఇలాంటి మాటలు కాక మంచి మాటలు ఎలా వస్తాయి?

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## ఆన్‌లైన్ పోర్టల్‌ను ఏర్పాటు చేయాలి

సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తులను దాఖలు చేయడానికి ఆన్‌లైన్ పోర్టల్‌ను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురావాలి. ఇదే విషయంపై జాతీయ సర్వోన్నత న్యాయస్థానం గత యేడాది మార్చిలో స్పందించి ఆర్టీఐ వెబ్‌సైట్లను మూడు నెలల్లో అందుబాటులోకి తీసుకురావాలని కోరినా మన రాష్ట్రంతోపాటు మరొక పది రాష్ట్రాల నుండి ఎటువంటి స్పందన రాలేదు. వెంటనే సుప్రీంకోర్టు తీర్పును ఆయా రాష్ట్రాలు ఆచరించాలి.

-పద్మనాభుని మణిదీప్, ఊటుకూరు

# ప్రభుత్వాల నిర్లక్ష్యాలకు కుదేలవుతున్న ఆర్థికరంగాలు

జోస్యుల వేణుగోపాల్

మానవ తప్పిదమో లేక దైవ సంకల్పమో తెలియదు కానీ నేడు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లోను, భూకంపాలు,సునామీలు, టోర్నడోలు, వాయుగుండాలు,వేడిగాలులు, అగ్నిపర్వతాల్లో మంటలు. మంచు తుఫానులు లాంటి తీవ్రమైన ప్రాణ, ఆర్థిక,నష్టం కలిగించే ప్రకృతి ప్రమాదాలతోపాటు, మానవ సహసమైన నిర్లక్ష్యంతో ఫ్యాక్టరీల్లో అగ్ని ప్రమాదాలు, రహదారి ప్రమాదాలు, ముందు జాగ్రత్త లేని వరద ప్రమాదాలు, కొండ చరియలు విరిగిపడడం లాంటివి జన జీవనాన్ని అతలాకుతలం చేస్తూ, ప్రజల ప్రభుత్వాల ఆర్థిక పరిస్థితులను దిగజారుస్తున్నాయి. పొరుగుదేశమైన పాకిస్థాన్‌లో ఇటీవల ముంచెత్తిన వరదల్లో రెండువేల మంది దాకా మరణిస్తే డెబ్భై లక్షల మంది నిరాశ్రయులయ్యారు. ఇలాగే ప్రపంచవ్యాప్తంగా జరిగే నష్టాలు మన ఊహకే అందని పరిస్థితి. మనదేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ప్రాణ నష్టం, ఆస్థి నష్టం గురించి కనీసం అధ్యయనం కూడా చేయడం లేదు. సంవత్సరాలుగా అనేక శ్రమలకోర్చి ప్రజలు సంపాదించుకున్నవీ, ఎంతో ఖర్చుపెట్టి ప్రభుత్వాలు అభివృద్ధి చేసినవి ప్రమాదాల్లో హరించుకుపోతున్నాయి. ఇటీవల తెలుగురాష్ట్రాల్లో జరిగిన వరద నష్టం మరీ దారుణం. ఎంతగా టెక్నాలజీ పెరిగినా ప్రమాద తీవ్రతను ముందుగా అంచనా వేసి ప్రజలను అప్రమత్తం చేసే యంత్రాంగాల నిర్లక్ష్యం ఎందరి బతుకుల్లోనో విషాదాన్ని నింపింది. లక్షల హెక్టార్ల పంట నీటిపాలైంది. సంవత్సరాలుగా కష్టపడిడబ్బు పొదుపు చేసుకుని, చిన్న ఇల్లు ఏర్పాటు చేసుకుని పిల్లలను కొద్దిగా చదివించుకుంటూ పర్వాలేదులే అనుకున్న భరోసా వరదల్లో కొట్టుకుపోయి నేడు జీవితం సున్నా నుంచి మొదలు పెట్టాల్సి రావడం దురదృష్టం. గోదావరి, కృష్ణానదీ పరివాహక ప్రాంతాల్లో నివాసముంటున్న తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎప్పుడూ ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని బతకాల్సిందే. కారణం ప్రభుత్వాలవైపు నుండి ముందస్తు కార్యాచరణశూన్యం. అన్నిట్లోను రాజకీయ కోణాలేతప్ప ప్రజల ప్రాణాలు లెక్కలేదు. వరదల్లో జరిగిన పంట నష్టం రైతుకే కాకుండా రాష్ట్రానికి, దేశానికి కూడా ఆర్థిక నష్టమే. ప్రమాదాలు జరిగిన తర్వాత బాధితుల కోసం శిబిరాలు,



ప్రభుత్వ భోజన ఏర్పాట్లు వారికి నష్టపరిహారం ఇవ్వాల్సి రావడం ప్రభుత్వ ఖజానాకు పెనుభారమవుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దాదాపు వందలకోట్ల రూపాయలు పరిహారం కోసం విరాళాలుగా సేకరించింది. లేకుంటే అంత మొత్తం ప్రభుత్వమే భరించాలంటే అభివృద్ధి కుంటుబడుతుంది కదా! రహదారులు పాడైపోయి రవాణా సౌకర్యం లేక రైల్వేలు, ఆర్.టి.సి సంస్థలే కాకుండా అనేకమంది వ్యాపారస్తులు కోట్లాది రూపాయల నష్టాన్ని మూటగట్టుకున్నారు. ఇక ఈ విపత్తుల వల్ల జరుగుతున్న పర్యావరణ, ప్రాణహాని అంతా ఇంతా కాదు.ఎంతో ఖర్చుపెట్టి ఏర్పాటు చేసుకున్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, సబ్ స్టేషన్లు, విద్యుత్ పోల్స్ అన్ని నేల కొరిగి పునరుద్ధరణకు చాలా ఖర్చుఅవుతోంది. ఈ ప్రమాదాల వల్ల ప్రపంచ ఆర్థికవ్యవస్థ మొత్తం అత్యంత దిగువ స్థాయికి చేరుకుంటోంది. దేశంలో ఇంత పెద్ద నష్టం జరిగినప్పుడు కేంద్రప్రభుత్వం మాటలకు పరిమితం కాకుండా వెంటనే రాష్ట్రాలకు ఆర్థికసహాయం అందించాల్సిన అవసరం ఉంది. విపత్తు నష్టాన్ని అంచనావేసేందుకే రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని రోజులు, కేంద్రం ఇంకొన్ని రోజులు సమయం తీసుకొని నష్ట పరిహారాన్ని నీరుగార్చి ప్రజలను పరేషాన్ చేస్తున్నారు. ప్రధానమంత్రి నేతృత్వంలో జాతీయ విపత్తుల నిర్వహణ కమిటీ ఉన్నా వాటికి నిధులున్నా త్వరితగతిన స్పందన కరవు. వరదల్లో కూడా రాజకీయ బురదలంటుకున్న ప్రజలు ఆర్థిక స్వావలంబన కోసం ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా హంగు, ఆర్భాటాలకు ఎక్కువ ఖర్చుపెట్టకుండా, కేంద్రప్రభుత్వం మీద ఆధారపడకుండా విపత్తుల నిధులను ఏర్పాటుచేసుకోవాలి.కేవలం దాతలను ఆశ్రయించడం సరైన విధానంకాదు.అనేక ప్రైవేట్ స్వచ్ఛంద సంస్థల సేవల ఆర్థిక వెన్నుదన్ను ఈ సమయంలో ప్రశంసించదగ్గది.ప్రజలకిచ్చే నష్టపరిహారం కూడా ఎన్నో అవరోధాలు దాటుకుని వారికివచ్చేది జరిగిన నష్టంలో పదోవంతు మాత్రమే.నిష్క్రియాపర్వంతో ముందుచూపు కొరవడి రెవెన్యూలోటుతో ప్రతినెలా అప్పులకువెళ్తున్న కేంద్రరాష్ట్రాల ప్రభుత్వాలు చేసే ఆర్థికసహాయం కోసం ప్రజలు ఆశపడడం కూడా దండగే. రాష్ట్రాల్లో ముఖ్యమంత్రిస్థాయి నుండి గ్రామస్థాయి చిన్న అధికారి వరకు పాలనపైనే దృష్టి పెట్టి ప్రజల సౌకర్యమే పరమావధిగా అవగాహనతో,సమన్వయంతో పని చేస్తే కొంత ఆర్థిక నష్టాలను నివారించవచ్చు.అలాగే ప్రజలు ప్రభుత్వాలపైన భారంవేసి ప్రమాదకరమైన ప్రాంతాల్లో నివసిస్తూ కూడాఅప్రమత్తంగా ఉండకుండా గడుపుతుంటే ఆర్థిక నష్టాలతోపాటు ప్రాణాలకు కూడా ముప్పుఏర్పడుతుంది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com




# అమెరికా అధ్యక్ష ఎన్నికలకు 'మహా మంగళ'వారం

## అనేక దశాబ్దాలుగా అచ్చివచ్చిన రోజు

## నవంబరు మొదటి సోమవారం తర్వాత రోజునే దేశవ్యాప్తంగా పోలింగ్

## ఒకే రోజున ఎన్నిక జరగడానికి వీలుగా చట్టం అమలు

**వాషిగ్టన్, అక్టోబరు 1:** దశాబ్దాల కాలంనుంచి అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు ప్రతినిధుల సభలకు జరుగుతున్న ఎన్నికలు కేవలం మంగళవారం రోజు మాత్రమే జరుగుతున్నాయి. ఇలా ఎందుకు చేయాల్సి వచ్చిందనడానికి సుదీర్ఘ కథనమే ఉంది. వాస్తవానికి ఎన్నికల తేదీలు రాష్ట్రాలవారీగా కూడా మార్పులుంటాయి. కానీ 1845లో ఒక చట్టాన్ని ఆమోదించి అమెరికా పాలకులు అమలుకు తెచ్చారు. ఒకే రోజు దేశం మొత్తం ఎన్నిక జరిగే విధంగా చట్టాన్ని అమలుకుతెచ్చారు. మొదటగా ఈ చట్టాన్ని అధ్యక్ష ఎన్నికల్లో అమలుచేసారు. ఆ తర్వాత ఇదే చట్టాన్ని ప్రతినిధుల సభ ఎన్నికలకు కూడా అమలుచేసారు. ఇక అప్పటినుంచి అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు నవంబరు మాసం మొదటి సోమవారం తర్వాత వచ్చే మంగళవారం రోజున మాత్రమే జరుగుతున్నాయి. ఇందుకు సుదీర్ఘ చరిత్ర కూడా లేకపోలేదు. 1845 నాటికి అమెరికా పూర్తిగా వ్యవసాయాధారిత దేశంగా కొనసాగుతోంది. రైతులు ఎక్కువ మంది వ్యవసాయ కార్మికులను పనుల్లోకి చేర్చుకునేవారు. ఎక్కువశాతం వ్యవసాయ పనులు ఉండటంతో నాట్లు వేయడం, కలుపుతీయడం, కోత,నూర్పిడి వంటి వాటితో బిజీగా ఉంటారు. పంటల సంరక్షణ తర్వాత నవంబరునెల మొత్తం వ్యవసాయ పనులు పూర్తి అయిపోతాయి. పైగా వాతావరణం కూడా అందుకు అనువుగా ఉంటుంది. అందువల్లనే నవంబరు మొదటి సోమవారం తర్వాత వచ్చే మంగళవారం రోజులననే అధ్యక్ష ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. మరికొన్ని తేదీల్లో నిర్వహించాలని కూడా చూసారు. ఆదివారం అయితే అందరికీ సెలవు ఉంటుందని పోలింగ్ సంపూర్ణంగా ఉంటుందని భావించారు. అయితే ఆదివారం రోజున క్రైస్తవ భక్తులు ప్రార్థనలకు వెళుతుంటారు అందువల్ల ఓటింగ్‌శాతం అతి తక్కువగా ఉంటుందని ఆరోజును వదిలేసారు. ఇక పోగా బుధవారం అయితే అమెరికాలోని ఎక్కువ ప్రాంతాల్లో మార్కెట్ రోజుగా భావిస్తారు. రైతులంతా తమ వనయవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తెచ్చి విక్రయించుకుంటుంటారు. వీటికితోడు మార్కెట్‌లకు పోవడానికి ఒకరోజు సమయం కూడా అదనంగా పడుతుంది. గ్రామీణప్రాంతాల్లో అయితే సమీప పోలింగ్ కేంద్రం కొన్ని మైళ్ల దూరంలో కూడా ఏర్పాటవుతుంది. ఆటోమొబైల్ రంగం వృద్ధిచెందడానికి ముందున్న రోజుల్లో ఈ సుదూర పోలింగ్‌కేంద్రాలకు వెళ్లడం కూడా కష్టంగానే మారుతుండేది. అందువల్లప్రజలు ఆదివారం లేదా బుధవారాలను ప్రయాణరోజులుగా వినియోగించుకోని పక్షంలో ఎన్నికలరోజు సోమవారం లేదా గురువారాల్లో నిర్వహించకపోవడమే మంచిదన్న ఏకాభిప్రాయాన్ని సాధించారు. ఈ పరిస్థితులన్నింటి దృష్ట్యా మంగళవారం అయితేనే అధ్యక్ష ఎన్నికలకు శ్రేయస్కరమని భావించి అధ్యక్ష ఎన్నికలను అప్పటినుంచి క్రమం తప్పకుండా నవంబరులో వచ్చే మొదటిసోమవారం తర్వాతరోజు అంటే మంగళవారం రోజున నిర్వహించడం అమలులోకి తెచ్చారు. నవంబరు ఒకటో తేదీన నిర్వహించవచ్చన్న భావనను పరిగణనలోనికి తీసుకున్నా అమెరికాలో అత్యధిక శాతం క్రైస్తవులు నవంబరు ఒకటవ తేదీని ఆల్‌సెయింట్స్‌డేగా భావిస్తారు. అలాగే వ్యాపారులు కూడా గత నెల వాణిజ్య చిట్టాపద్దులు లెక్కచూసుకోడానికి ప్రతినెలా ఒకటవ తేదీనే ఎంపికచేసుకుంటారు. అదువల్ల ఒకటవ తేదీ నిర్వహించడం కూడా సరికాదని ఆనాటి అమెరికా పాలకులు నిర్ణయించారు. మంగళవారం రోజు నిర్వహించడానికి కూడా కొందరు కొన్ని అడ్డంకులను ప్రస్తావించారు. ఇపుడు రోజులు మారాయని, రెండుశాతం కంటే తక్కువమంది అమెరికన్లు వ్యవసాయ రంగంలో ఉన్నారని, ఎక్కువమంది ఉద్యోగులు, కార్మికులు ఏడాది పొడవునా మంగళవారంరోజు కూడా పని చేస్తారని దీనివల్ల మంగళవారం పోలింగ్ నిర్వహణకు అడ్డంకులుతప్పవని వాదనలు వచ్చాయి. కొంతమంది అయితే వారాంతానికి ఎన్నికలు నిర్వహించుకోవడం మంచిదని సూచిస్తే మరికొందరు మంగళవారాన్ని మాత్రమే ఎన్నికల రోజుగా నిర్ణయించాలని సమర్థించారు. అంతేకాకుండా మంగళవారాన్ని అమెరికా మొత్తం ప్రభుత్వ సెలవుగా ప్రకటించాలని కూడా సూచించారు. అయితే ఈప్రతిపాదన కార్యరూపంలోకి రాకపోయినా ఇపుడు ఇమెయిల్ ద్వారాను, ముందుగా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాలు పెరగడంవల్ల ఎన్నికల రోజునే ఓటింగ్ వేయాలన్న ఆలోచనకు తక్కువ ప్రాధాన్యతలు వస్తూ ఉన్నాయి. మొత్తంగాచూస్తే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అత్యధిక శాతం నవంబరు మొదటిసోమవారం తర్వాతరోజున అంటే మంగళవారం రోజుననే ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత ప్రతినిధుల సబకు ఓటింగ్‌కు కూడా ఈ మంగళవారం చట్టాన్ని అమలుచేసారన్నది కొందరు రాజకీయ పరిశీలకుల అధ్యయనంలో తేలింది.



# కొత్త ఎయిర్ చీఫ్ మార్షల్ బాధ్యతల స్వీకరణ

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** భారత వాయుసేన అధిపతిగా ఎపిసింగ్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకూ ఉన్న ఎయిర్‌చీఫ్ మార్షల్ విఆర్‌చౌదరి నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. చౌదరి మూడేళ్లకాలం తర్వాత ఆ పదవి నుంచి వైదొలిగారు. ఎయిర్‌చీఫ్ మార్షల్ ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్ అర్హతలున్న వ్యక్తి అయి ఉండాలి. టెస్ట్‌పైలట్‌గా అనుభవజ్ఞుడుగాను, ఐదువేల గంటలపాటు ఫ్లయింగ్ అనుభవం ఉండి ఉండాలి. ఫిక్స్‌డ్, రోటరి వింగ్ విమానాలను నడిపిన వ్యక్తి అయి ఉండాలి. ఆఫస్ మిగ్27 స్క్వాడ్రన్‌ను టెస్ట్‌పైలట్‌గా కొనసాగించారు. మిగ్ 20 మాస్కోశిక్షణ టీమ్‌కు నేతృత్వం వహించారు. 40 ఏళ్లపాటు ఆయనకు వాయుసేనలో సుదీర్ఘ అనుభవం ఉంది. నేషనల్ ఫ్లైట్ టెస్ట్ సెంటర్‌కు ప్రాజెక్టు డైరెక్టర్‌గా కూడా పనిచేసారు. అలాగే తేలికపాటి యుద్ధవిమానాలు తేజాస్‌ను ప్రవేశపెట్టేముందు సమగ్ర పరీక్షలు కూడా నిర్వహించారు. కొత్త విమానాలు వస్తే వాటి నిర్వహణ సామర్థ్యం కూడా పరిగణనలోనికి తీసుకుంటారు. కొత్త ఎయిర్‌మార్షల్ చీఫ్‌కు వీటన్నింటిపైనా అనుభవం ఉంది. అంతేకాకుండా సుదీర్ఘ పాలనానుభవంతోనే ఎయిర్‌చీఫ్ మార్షల్‌గా ఎపి సింగ్ ఎంపికయినట్లు తెలుస్తోంది,.

# 'కాంకర్ ది గలిలీ' దాడులకు హెజ్బుల్లా వ్యూహం

## అక్టోబరు 7 తరహా ఘటనలు జరగనీయం : ఇజ్రాయెల్

**జెరూసలేం, అక్టోబరు 1:** అక్టోబరు 7 తరహా దాడులకు వీలుగా హెజ్‌బొల్లా సన్నాహాలు చేసుకొంటోందని ఇజ్రాయెల్ ఆరోపించింది. ఐడిఎఫ్ ప్రతినిధి డానియల్ హగారీ మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలిపారు. దక్షిణ లెబనాన్‌లో గ్రామాల్లోని ఇళ్లను రక్షణ చేసుకొని దాడులు చేయడానికి సిద్ధమైందన్నారు. 'ఇజ్రాయెల్ సరిహద్దుల్లోని లెబనాన్ గ్రామాలను దాడులకు అనుగుణంగా సైనిక స్థావరాలుగా హెజ్‌బొల్లా మార్చేసింది. ఇక్కడి పథకానికి 'కాంకర్ ద గలిలీ' అని పేరు పెట్టింది. మా సరిహద్దుల్లో మరోసారి అక్టోబరు 7 తరహా ఘటనలు జరగనీయం' అని హగారీ పేర్కొన్నారు. 2006లో ఐక్యరాజ్యసమితి తీర్మానం 1701 ప్రకారం లిటాని నది దక్షిణ భాగంలో హెజ్‌బొల్లా సైనిక మోహరింపులపై నిషేధం ఉందని హగారీ గుర్తు చేశారు. ఈ ప్రాంతం లెబనాన్ దక్షిణ సరిహద్దుకు 30 కిమీ దూరంలో ఉందన్నారు. ఈ తీర్మానం చేసి 18 యేళ్లు దాటినా హెజ్‌బొల్లా దక్షిణ లెబనాన్‌లో ఆయుధాలతో తిరుగుతోందని విమర్శించారు. లెబనాన్ ప్రభుత్వం, ప్రపంచ ఇప్పటి వరకు హెజ్‌బొల్లాను మా సరిహద్దుల నుంచి దూరంగా పంపలేకపోయామని చెప్పారు. తమ కోసం ఆ పని తామే చేయక తప్పని పరిస్థితి నెలకొందన్నారు. సోమవారం లెబనాన్ ప్రధాన మంత్రి నజీబ్ మికాతి మాట్లాడుతూ తాము 1701 తీర్మానాన్ని పూర్తిగా అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. లెబనాన్ సైన్యాన్ని మాత్రమే లిటాని నది దక్షిణ భాగంలో మోహరిస్తామన్నారు.

### లెబనాన్‌లో అడుగుపెట్టిన 'డివిజన్ 98'

ఇజ్రాయెల్ సైన్యంలో అత్యంత శక్తివంతమైన దళాల్లో ఒకటైన 'డివిజన్ 98' పారా ట్రూపర్ కమాండోలు సోమవారం రాత్రి దక్షిణ లెబనాన్‌లోకి అడుగుపెట్టారు.

దీనిని బ్రిగేడియర్ జనరల్ గయ్‌లెవి నాయకత్వం వహిస్తున్నారు. ఈ డివిజన్ హమాస్ గుండెకాయ వంటి 'ఖాన్ యూనిస్'ను ఆధీనంలోకి తెచ్చుకోవడంలో పనిచేసింది. డిసెంబరు 2023 నుంచి మార్చి 2024 వరకు అక్కడి పోరులో పాల్గొంది.

# మీరిప్పుడు డిజిటల్ అరెస్ట్ అయ్యారు!

## రూ.7 కోట్లు చెల్లించండి

## వర్ధమాన్ అధిపతికి సైబర్ టోపీ



**ముంబయి, అక్టోబరు 1:** సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్ డివైచంద్రచూడ్‌గా ఫోజులిచ్చి వర్చువల్ కోర్టు హాల్‌ను ప్రతిబింబిచే విధంగా మాట్లాడి బోగస్ డాక్యుమెంట్లు చూపించి సాక్షాత్తూ వర్ధమాన్ గ్రూప్ యజమానినే బురిడీ కొట్టించిన సైబర్ మోసం వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటనలో వర్ధమాన్‌గ్రూప్ అధిపతి ఎస్పీ ఓస్వాల్ ఏడుకోట్ల రూపాయలు మేరకు మోసపోయినట్లు ఆయనే స్వయంగా ఫిర్యాదు చేసాడు. ఆగస్టు 28, 29 తేదీల్లో ఓస్వాల్ గ్రూప్ అధిపతిని డిజిటల్ అరెస్ట్ పేరిట బెదిరింపులకు గురిచేసి ఏడు కోట్లరూపాయలను అనేక ఖాతాలకు బదిలీచేయించుకున్నారు. పోలీసులు ఎట్టకేలకు గుర్తించి ఆ ఖాతాలన్నింటినీ స్తంభింపచేసి సుమారు ఐదుకోట్ల రూపాయల వరకూ రికవరీ చేయగలిగారు. 82యేళ్ల పారిశ్రామికవేత్త మాట్లాడుతూ సైబర్ ఓసగాళ్లు ఎంతగా తనను బెదిరించి సొమ్ములు ఎలా లాగేసుకున్నారో వివరించారు. మీపై మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో ఉందంటూ బెదిరింపులు ప్రారంభించినట్లు తెలిపారు. మొదట గతనెల 28వ తేదీ తనకు ఫోన్‌కాల్ వచ్చిందని మీరు 9నంబరు బటన్ ప్రెస్‌చేయకపోతే మీ ఫోన్ డిస్కనెక్ట్ అవుతుందని బెదిరించారు. తర్వాత 9 ప్రెస్‌చేస్తే ఆవిలవైపు వ్యకినత సిబిఐ కొలాబా ఆఫీసునుంచి మాట్లాడుతున్నట్లు చెప్పాడు. తనపేరిట కెనరాబ్యాంకు ఖాతా ఉందని చెప్పాడని అయితే ఆ ఖాతా తనది కాదని చెప్పినా మీపేరుమీదనే ఉందని ఈ ఖాతాపై కొన్ని ఆర్థిక అవకతవకలు జరిగాయని బెదిరించాడన్నారు. ఆ తర్వాత ఒక విడియోకాల్ కనెక్ట్‌చేసారని, .జెట్ ఎయిర్‌వేస్ ఛైర్మన్ నరేష్ గోయల్‌కేసుతో మీ బ్యాంకు ఖాతా లింక్ అయి ఉందని, మనీ లాండరింగ్‌కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారన్నారు. తనకు నరేష్ గోయల్ తెలియదని, ఆ ఖాతా తనది కాదని చెప్పినా వారు వినిపించుకోలేదని, మీ ఆధార్ వివరాలతో ఖాతా ప్రారంభించారన్నారు. తాను జెట్‌ఎయిర్‌వేస్‌లో ప్రయాణం చేసానని, గుర్తింపుకోసం చూపించి ఉండవచ్చని చెప్పానని ఓస్వాల్ చెప్పారు. తనను డిజిటల్ కస్టడీలో ఉంచినట్లు చెప్పారన్నారు. పూర్తిగా సహకరిస్తే ఈకేసునుంచి రక్షిస్తామని చెప్పారని, ఆదిశగా సహకరించాలని కోరారు. విడియోకాల్‌లో రాహుల్‌గుప్తా అనే వ్యక్తి తాను ప్రధాన విచారణ అధికారిగా చెప్పుకున్నాడని, నిఘాకు సంబంధించిన 70 రూల్స్ చెప్పాడని అంతేకాకుండా ప్రాధాన్యతా క్రమంలో దర్యాప్తు వెంటనే పూర్తిచేయాలని కోరుతూ లేఖ ఇవ్వాలని కోరారన్నారు.

తన బాల్యం, విద్యా, బిజినెస్ వివరాలు అన్నీ తెలుసుకు న్నారని, తన ఆస్తుల వివరాలు కూడా అడిగా రని, మా మేనేజర్‌ను అడిగి చెపుతానన్నారు. జాతీయ రహస్యాల చట్టంపరిధిలో కేసు ఉందని, ఎవ్వరికీ రివీల్ చేయవద్దంటూ బెదిరిం చారని, ఎవరికి చెప్పినా వెంటనే జైలుకుపోతా రన్నారు. సివిల్‌డ్రెస్‌లు వేసుకుని మెడలో ఐడి కార్డులు వేసుకున్నారని, వెనుకవైపు జాతీయ పతాకం కనిపించిందన్నారు. ఒక కోర్టురూమ్‌ను చూపించి చీఫ్‌జస్టిస్ డివైచంద్రచూడ్ ఈకేసు విచారణ చేస్తారని ఆదేశాలు జారీచేసారన్నారు. వాట్సాప్‌లో ఈ ఉత్తర్వులు పంపించారని, ఆ తర్వాత ఏడు కోట్లు వేరువేరు ఖాతాలకు డిపాజిట్ చేయాలని కోరారు. ఒక బోగస్ వారంట్‌ను కూడా ఓస్వాల్‌కు జారీ చేసారు. ఈడీ మోనోగ్రామ్, ఈడీ స్టాంపులు, ముంబయి పోలీస్ గుర్తులతో నీరాయ్‌కుమార్ సంతకంతో వచ్చిందని, ఇడి అసిస్టెంట్ డైరెక్టర్‌గా చెప్పుకున్నారని వివరించారు. మొత్తంగా దర్యాప్తు చేసిన ఆర్థికనేరాలు సైబర్ విభాగం మొత్తంగా 5.25కోట్లు రాబట్టగలిగారు. ఈ నేరంలో అంతర్రాష్ట్ర ముఠా ఉందని, ఇద్దరు నిందితులు అతను చౌదరి, ఆనంద్‌కుమార్‌లు అస్సాంలోని గువాహతినుంచి అదుపులోకి తీసుకున్నామని, వీరిద్దరు చిరువ్యాపారులన్నారు.

ఆనంద్‌కుమార్ విచారణలో తనకు సొమ్ములు అవసరమని, ఒక గ్యాంగ్ సభ్యులు తన ఖాతాను వినియోగించుకుంటామని, గేమింగ్ బహుమతుల నిధులు వేస్తామని, ఇం దుకు సంబంధించి వాటా వస్తుందని చెప్పారన్నారు. వెంటనే తన ఖాతాకు 9 కోట్ల 20లక్షలు వచ్చాయని, రెండుకోట్లు ఇస్తామ న్నారని ఆశచూపించినట్లు నిందితుల్లో ఒకరు చెప్పారు. మాస్టర్‌మైండ్ బ్యాంకు ఉద్యోగి రుమి కలితా కోసం గాలింపు చేపట్టారు. నిమ్మి భట్టా చార్య, అలోక్‌రంగి, గులామ్ ముర్తజా, జకీర్‌ల కోసం కూడా వేట ప్రారంభించారు. డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్ మోసం పారిశ్రామికవేత్తకు భారీ మొత్తం టోపీ వేయడం ఇదే మొదటిసారి అని ముంబయి సైబర్ పోలీసులు వివరించారు.



# సోనమ్ వాంగ్‌చుక్‌ను కలిసేందుకు వెళ్లిన ఢిల్లీ సిఎం అతిశీ

## అడ్డుకున్న పోలీసులు

**న్యూఢిల్లీ, అక్టోబరు1:** పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్, ఆయన మద్దతుదారులను పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే నిర్బంధంలో ఉన్న ఆయనను కలిసేందుకు వెళ్లిన ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీని పోలీసులు అడ్డుకున్నారు. ఈ మేరకు ఆప్ వర్గాలు వెల్లడించాయి. వాంగ్‌చుక్ ప్రారంభించిన యాత్ర లద్దాఖ్ నుంచి ఢిల్లీకి చేరుకునే క్రమంలో పోలీసులు చర్యలు తీసుకున్నారు. సింగు సరిహద్దులో ఢిల్లీ పోలీసులు వాంగ్‌చుక్‌తో సహా 120 మంది మద్దతుదారులను అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయాన్ని వాంగ్‌చుక్ స్వయంగా ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆయనను కలిసేందుకు సిఎం అతిశీ బవానా పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా ఆమెను పోలీసులు అడ్డుకున్నారు. కాగా సోనమ్ వాంగ్‌చుక్, ఇతర మద్దతుదారులు తమ డిమాండ్‌లను నెరవేర్చాలని గత నెల 1న లేహ్‌లో పాదయాత్ర ప్రారంభించారు. హిమాచల్‌ప్రదేశ్‌కు వారి పాదయాత్ర చేరుకున్నాక వాంగ్‌చుక్ తమ పాదయాత్ర ఉద్దేశాన్ని వెల్లడించారు. అయిదేళ్లక్రితం కేంద్రం తమకిచ్చిన వాగ్ధానాన్ని గుర్తుచేసేందుకు ఈ పాదయాత్ర చేపట్టామన్నారు. ఇక వారి డిమాండ్‌లలో ప్రధానమైంది లద్దాఖ్‌ను రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్‌లో చేర్చడం. ఇది స్థానిక జనాభా, వారి భూమి, సాంస్కృతిక గుర్తింపును రక్షించేందుకు చట్టాన్ని రూపొందించేకు చట్టాన్ని రూపొందించే అధికారాన్ని ఇస్తుంది. వాంగ్‌చుక్‌ను అదుపులోకి తీసుకోవడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అభ్యంతరం వ్యక్తం చేశారు. పర్యావరణ, రాజ్యాంగ హక్కుల కోసం శాంతియుతంగా పోరాడుతున్న సోనమ్ వాంగ్‌చుక్‌తో పాటు వందలమంది లద్దాఖీలను నిర్బంధించడం ఆమోదయోగ్యం కాదన్నారు. ఈ క్రమంలోనే ఆయనను కలిసేందుకు వెళ్లిన అతిశీని అడ్డుకున్నారు.



# లెబనాన్ సరిహద్దుల్లో 600 మంది భారత జవాన్లు..

## పరిశీలిస్తామన్న కేంద్రం


**బీరుట్, అక్టోబరు 1:** ఇజ్రాయెల్, హెచ్‌బొల్లా మధ్య యుద్ధం తీవ్రతరమవుతోంది. ఈ క్రమంలో ఇజ్రాయెల్, లెబనాన్ సరిహద్దుల్లో 600 మంది భారతీయ సైనికులను మోహరించినట్లు సెంటర్ ఫర్‌జాయింట్ వార్‌ఫేర్ స్టడీస్ మాజీ డైరెక్టర్ జనరల్ మేనేజర్ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణలో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణలో భాగంగా ఇజ్రాయెల్, లెబనాన్ సరిహద్దుల్లో 120 కిలోమీటర్ల బ్లూలైన్ వెంబడి 600 మంది భారతీయ సైనికులను మోహరించారు. మన సైనికుల భద్రత చాలా ముఖ్యమైనది. ఆ ప్రాంతం నుంచి మన సైన్యాన్ని వెనక్కి తీసుకోవడంపై భారత్ ఏకపక్షంగా నిర్ణయం తీసుకోలేదు. కానీ వారి శ్రేయస్సును తెలుసుకునేందుకు వారితో నిరంతరం సంప్రదింపులు జరుపుతూనే ఉంటుంది. పశ్చిమాసియాలో భారత్ వ్యూహాత్మక ప్రయోజనాలు బహుముఖంగా ఉన్నాయి. ఇజ్రాయెల్‌తో మన సంబంధం ప్రత్యేకించి రక్షణ రంగంలో ముఖ్యమైనది. అయితే ఈ వివాదంలో ఇరాన్ భారత్‌కు సంబంధించిన విషయాలను క్లిష్టతరం చేస్తుంది. మా కనెక్టివిటీ ప్రాజెక్టులు ముఖ్యంగా చబహార్ పోర్టుకు ఇరాన్ కీలకం అని ఆయన పేర్కొన్నారు. ఇక, ఈ యుద్ధం కారణంగా చమురు సరఫరాకు అంతరాయం కలిగిస్తే అది నేరుగా భారత్ ఆర్థికవృద్ధిని ప్రభావితం చేస్తుందని అశోక్‌కుమార్ అభిప్రాయపడ్డారు. పరిస్థితి మరింత క్షీణిస్తే గల్ఫ్‌లో పనిచేస్తున్న 9 మిలియన్ల మంది భారతీయుల శ్రేయస్సు ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. అదే విధంగా భారత్‌దేశీయ ఉత్పత్తులను రష్యా ఇతర వనరుల నుంచి దిగుమతులను పెంచడంతో సంభావ్య అంతరాలను తగ్గిస్తుందన్నారు. వివాదం ఎదురయ్యే ఏవైనా సవాళ్లను ఎదుర్కోవడానికి భారత్ దౌత్యపరంగా నిమగ్నమై ఉండాలన్నారు.

# సర్పంచ్ కుర్చీకి రూ.2 కోట్లు.. వేలం పాటతో ఎన్నిక!

**చండీగఢ్, అక్టోబరు1:** పంజాబ్‌లో మరికొన్ని రోజుల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే కొన్ని స్థానాలు ఏకగ్రీవమైనట్లు ప్రకటనలు వచ్చాయి. అయితే ఈ పోలింగ్ ప్రక్రియతో సంబంధం లేకుండా ఓ గ్రామంలో సర్పంచిని వేలం పాటలో ఎన్నుకోవటం గమనార్హం. ఇందులోఈ పదవి ఏకంగా రూ.2కోట్లు పలకడం తీవ్ర చర్చనీయాంశమైంది. గురుదాస్‌పుర్‌లోని హర్దోవల్ కలన్ గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఊరి సర్పంచి పదవి కోసం వేలం పాట నిర్వహించారు. రూ.50 లక్షలతో వేలం మొదలవగా స్థానిక బిజెపి నేత ఆత్మాసింగ్ ఏకంగా రూ.2 కోట్లు పాడారు. గ్రామానికి ఎవరు ఎక్కువ నిధులు ఇస్తారో వారినే సర్పంచిగా ఎన్నుకుంటారని సదరు నేత చెబుతున్నారు. వేలం పాటకు గడువు ముగిసింది. ఇప్పటివరకు ఆత్మాసింగ్ మాత్రమే అత్యధిక బిడ్డింగ్ వేయడంతో ఆయననే సర్పంచ్‌గా ఏకగ్రీవం చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ వేలం పాట ఎన్నికపై రాజకీయంగా తీవ్ర దుమారం మొదలైంది. ఇది బహిరంగ అవినీతి. ఇలాంటి ఎన్నిక అధికారికం కాదు. దీనిపై దర్యాప్తు చేసి బాధ్యులను జైలుకు పంపాలి అని కాంగ్రెస్ నేత ఒకరు డిమాండ్ చేశారు. ఇది వివాదాస్పదం కావడంతో దీనిపై దర్యాప్తుకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మరోవైపు సర్పంచి ఎన్నికకు ఆత్మాసింగ్ నామినేషన్ దాఖలు చేయడం గమనార్హం.

అయితే పంచాయతీ ఎన్నికల్లో సర్పంచి పదవికి ఇలా వేలంపాట నిర్వహించడం ఇదే తొలిసారికాదట. ఇటీవల బఠిండాలోని గెహ్రి బత్తార్ గ్రామంలోనూ ఇలాగే వేలం ప్రక్రియ నిర్వహించగా అత్యధికంగా రూ.60 లక్షలు పలికినట్లు వార్తలు వచ్చాయి. అయితే విజేతపై అక్కడ ఇంకా నిర్ణయం తీసుకోలేదని సమాచారం. పంజాబ్ వ్యాప్తంగా 13,237 సర్పంచి స్థానాలకు అక్టోబర్ 15న ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్లను సమర్పించేందుకు అక్టోబర్ 4వ తేదీ తుది గడుబు. పోలింగ్ ముగిసిన తర్వాతే ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడించనున్నారు.

# న్యాయం కంటే స్వేచ్ఛనే ఎంచుకున్నా: వికీలీక్స్ అసాంజె





**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** అమెరికా సైనిక రహస్యాలను బహిర్గతం చేశాడన్న ఆరోపణలపై జైల్లో ఉన్న వికీలీక్స్ వ్యవస్థాపకుడు జూలియన్ అసాంజె ఈ ఏడాది జూన్‌లో విడుదలైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తొలిసారి మాట్లాడిన ఆయన తన స్వేచ్ఛను రక్షించేందుకు న్యాయ, చట్టపరమైన ప్రయత్నాలు సరిపోలేదని, అందుకే అమెరికా గూఢచర్య ఆరోపణలపై తన నేరాన్ని అంగీకరించారన్నారు. ఐరోపా పార్లమెంట్ చట్టసభ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించిన ఆయన పలు కారణాలతో తాను జైలు నుంచి విడుదల కాలేదని, జర్నలిజం నేరాన్ని అంగీకరించినందునే తనకు స్వేచ్ఛ లభించిందన్నారు. నేను చివరకు అవాస్తవిక న్యాయం కంటే స్వేచ్ఛను ఎంచుకున్నా. జర్నలిజం, విశ్వసనీయ వర్గాల నుంచి సమాచార సేకరణ, వాటిని బహిర్గతం చేశానని అంగీకరించినందునే జైలు జీవితం నుంచి విముక్తి లభించింది. జర్నలిజం నేరం కాదు. స్వేచ్ఛాయుత, సమాచార సమాజానికి మూలస్తంభం. ముఖ్య అంశం ఏమిటంటే తమ విధులను నిర్వర్తిస్తున్నందుకు జర్నలిస్టులను విచారించవద్దు అని ఐరోపా కౌన్సిల్‌లోని న్యాయ, మానవహక్కుల వ్యవహారాల కమిటీ ముందు జూలియన్ అసాంజె చెప్పారు. స్వేచ్ఛా దీపం ఆరిపోకుండా, సత్యాన్వేషణ కొనసాగేలా, కొందరి ప్రయోజనం కోసం ఎందరో గొంతుకలను అణచివేయకుండా చూసేందుకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

2006లో వికీలీక్స్‌ను స్థాపించిన ఆస్ట్రేలియాకు చెందిన అసాంజె దాని ద్వారా అమెరికాకు సంబంధించిన అనేక సైనిక రహస్యాలను బయటపెట్టారు. ఇరాక్, అఫ్ఘన్‌లో అమెరికా సైన్యం దారుణాలు, మానవహక్కుల ఉల్లంఘనకు సంబంధించి కీలక సమాచారాన్ని బయటపెట్టడం సంచలనం రేపింది. దీంతో అమెరికా నుంచి ప్రాణభయం ఉందన్న కారణంతో లండన్‌లోని ఈక్వెడార్ రాయబార కార్యాలయంలో అసాంజె కొన్నేళ్లు ఆశ్రయం పొందారు. ఈక్వెడార్ ఆశ్రయాన్ని విరమించుకున్న తర్వాత బ్రిటన్ పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం లండన్ జైల్లో ఉన్న ఆయన అమెరికాతో ఒప్పందంలో భాగంగా తన నేరాన్ని అంగీకరించడంతో ఏడాది జూన్‌లో విడుదలయ్యారు.

# ఆ భూములు వెనక్కి ఇచ్చేస్తున్నా

## సిద్దరామయ్య భార్య వెల్లడి



**బెంగళూరు, అక్టోబరు 1:** ముడా కుంభకోణం వ్యవహారం కర్ణాటక సిఎం సిద్ధరామయ్యను ముప్పుతిప్పలు పెడుతున్న వేళ ఆయన సతీమణి పార్వతి సంచలన నిర్ణయం తీసుకున్నారు. తమ భూములను తిరిగి ముడా సంస్థకు ఇచ్చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయంపై ముఖ్యమంత్రి స్పందించారు. రాజకీయ విద్వేషాలు, కుట్రలకు తన భార్య బాధితురాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనా ఆమె నిర్ణయాన్ని గౌరవిస్తున్నట్లు తెలిపారు. ముడా స్థలాల కేటాయింపులో భాగంగా మాకు వచ్చిన భూములను నా భార్య పార్వతి తిరిగి ఇచ్చేసింది. దీనిపై ప్రతిపక్షాలు తప్పుడు ఫిర్యాదులు సృష్టించి నా కుటుంబాన్ని వివాదంలోకి లాగారు. ఈ విషయం రాష్ట్ర ప్రజలకు కూడా తెలుసు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడాలన్నదే నా సిద్ధాంతం. కానీ నాపై జరుగుతున్న ఈ రాజకీయ కుట్రలు చూసి నా భార్య ఆవేదన చెందింది. అందుకే భూములను తిరిగి ఇవ్వాలని నిర్ణయించుకుంది. ఇది నాకు ఆశ్చర్యం కలిగించినప్పటికీ ఆమె నిర్ణయాన్ని నేను గౌరవిస్తున్నా. నాలుగు దశాబ్దాల నా రాజకీయాల్లో ఎలాంటి జోక్యం చేసుకోకుండా కుటుంబ బాధ్యతలకే పరిమితమైన నా భార్య ఇప్పుడు ఇలాంటి విద్వేష రాజకీయాలకు గురై మానసిక క్షోభను అనుభవిస్తోంది అని సిద్ధరామయ్య సుదీర్ఘ పోస్టు చేశారు. ముడా వివాదానికి సంబంధించి సిద్ధరామయ్యపై ఇడి కేసు నమోదు చేసిన వేళ ఆయన భార్య సోమవారం ఓ లేఖ విడుదల చేశారు. అవినీతి మరకలేని తన భర్త రాజకీయ జీవితానికి ముప్పు తెస్తున్న ముడాకు చెందిన 14 ఫ్లాట్లు తిరిగి అదే సంస్థకు ఇచ్చేస్తున్నట్లు ఆమె ప్రకటించారు. మా అన్నయ్య పసుపు కుంకుమల కింద ఇచ్చిన ఈ ప్లాట్లు ఇంత రాద్ధాంతం చేస్తాయని ఊహించలేదు. నా భర్త గౌరవం, ఘనతకు మించి ఈ ఆదస్తులు పెద్దవి కావు. ఇన్నేళ్లు ఆయన అధికారం నుంచి ఏమీ ఆశించని మాకు ఈ ఆస్తులు తృణప్రాయం. అందుకే ఈ స్థలాలను తిరిగి ముడాకు అప్పగిస్తున్నా. ఈ విషయంలో నా భర్త అభిప్రాయం ఏమిటో తెలియదు. నా కుటుంబ సభ్యులతోనూ చర్చించకుండానే నాకు నేనుగా తీసుకున్న నిర్ణయమిది. ఈ ఆరోపణలు వినిపిం చిన రోజే ఈ నిర్ణయం తీసుకున్నా. అవసరమయితే దర్యాప్తుకు సహకరిస్తా. రాజకీయ రంగానికి దూరంగా ఉండే నాలాంటి ఆడవాళ్లను వివాదాల్లోకి లాగొద్దు అని ఆమె ఆ లేఖలో పేర్కొన్నారు. మరోవైపు, ఈ పరిణామాలపై ముడా కమిషనర్ స్పందించారు. ముడా ఆస్తు లను ఎవరైనా వెనక్కి ఇచ్చేస్తే మేం తీసుకుంటాం. దీనిపై మేం చర్చలు జరుపుతున్నాం అనివెల్లడించారు.

# వయోవృద్ధులను సొంత బిడ్డల్లా చూసుకుంటాం


వయోవృద్ధులను సన్మానిస్తున్న మంత్రి సీతక్క, చిత్రంలో వాకాటి కరుణ, శైలజ తదితరులు

**పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. సీతక్క**

**వృద్ధాప్యాన్ని గౌరవిద్దాం నినాదంతో ప్రపంచవ్యాప్తంగా వయోవృద్ధులకు సంరక్షణ, సహాయక వ్యవస్థల బలోపేతంతో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం**

**హైదరాబాద్ (రవీంద్రభారతి), అక్టోబరు 1, ప్రభాతవార్త :** తమ పిల్లల అభ్యున్నతికోసం అహర్నిశలు పాటుపడుతూ తాము తినకపోయినా పిల్లలకు అన్నిరకాల సౌకర్యాలు కల్పించి తమ జీవితాన్ని ధారపోసి వయోవృద్ధులను సొంత బిడ్డల్లా చూసుకునే బాధ్యత మా ప్రజాప్రభుత్వాని దేనని రాష్ట్ర పంచాయతి గ్రామీణాభివృద్ధి, మహిళా శిశుసంక్షేమశాఖల మంత్రి డా. సీతక్క హామీనిచ్చారు. వారంరోజులుగా వయోవృద్ధుల సంరక్షణ, చట్టాలు, హక్కులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వీరి పోషణ, సంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడంతోపాటు పిల్లల ప్రేమకు నోచుకోని వృద్ధ తల్లిదండ్రులకు తిరిగి ఆస్తిని అప్పగించే చర్యలు చేపడతామని భరోసానిచ్చారు. తల్లిదండ్రులు లేకపోతే మన ఉనికేలేదని అందరూ గుర్తించాలన్నారు. కేంద్రప్రభుత్వం వెంటనే వృద్ధాప్య పిచన్ల మొత్తాన్ని పెంచాలని సీతక్క డిమాండ్ చేశారు.

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వయోవృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారతశాఖల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ప్రభుత్వపరంగా అట్టహాసంగా నిర్వహించిన వేడుకలకు సీతక్క ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగిం చారు. ఈ సందర్భంగా వయోవృద్ధుల ఫిర్యాదు నమోదు కోసం రూపొందించిన యాప్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఇకముందు ఆర్డీఓ, కలెక్టరేట్‌లకు వెళ్లకుండానే ఎలాంటి ఇబ్బందులున్నా మీసేవా కేంద్రాల్లోనే ఫిర్యాదు చేసుకునే విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు. వయోవృద్ధులకు ఆన్‌లైన్ ఫిర్యాదు విధానాన్ని ప్రవేశపెట్టిన మొదటిరాష్ట్రం తెలంగాణ అన్నారు.

మారిన పరిస్థితులలోన వయస్సు పెరుగుతుంటే ఆందోళన కలుగుతుందని, ఆస్తుల కోసం పెద్దలను అవమానాలు, చీత్కారాలకు గురిచేస్తూ దౌర్జన్యాలకు పాల్పడడం ఆవేదన కలిగిస్తుందన్నారు. అందుకే పిల్లల ప్రేమకు దూరమైన వయోవృద్ధులను తమ ప్రజాప్రభుత్వం అక్కున చేర్చుకుంటుందని, సొంత కూతుర్లలాగా చూసుకుంటామని హామీనిచ్చారు. ప్రతీఒక్కరి జీవితంలో వృద్ధాప్యం రాకమానదని, అందుకే యుక్తవయసులున్నప్పుడు తల్లిదండ్రులను మంచిగా గౌరవంగా చూసుకోవాలని హితవుపలికారు. వీరి కోసం ఉచిత టోల్‌ఫ్రీ నంబరు 14567 సేవలను మరింత పటిష్టపరుస్తామన్నారు. ఆస్తులు, అంతస్తులు ముఖ్యం కాదని, బంధాలు అనుబంధాలే ముఖ్యమని, అవే మనకు ఓదార్పునిస్తాయని, పెద్దలను గౌరవిస్తామని ప్రతిజ్ఞ తీసుకోవాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు. వయోవృద్ధులకు ప్రభుత్వ ఆర్టీసి బస్సుల్లో ప్రయాణ రాయితీ కల్పించే అంశాన్ని సీఎం రేవంత్‌రెడ్డి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి తగినచర్యలు తీసుకోవడంతోపాటు ఇతర సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా పలువురు వయోవృద్ధులను మంత్రి సన్మానించారు. వయోవృద్ధుల సంరక్షణ చట్టాన్ని తు.చ తప్పకుండా అమలుచేస్తూ రెండు నెలల్లో 200 వయోవృద్ధుల కేసులను పరిష్కరించిన హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని మంత్రి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారతశాఖ డైరెక్టర్ శైలజ తదితరులు పాల్గొన్నారు. పెద్దసంఖ్యలో వయోవృద్ధులు విచ్చేసి ఆట, పాటలు, నృత్యాల వేడుకలతో రవీంద్రభారతి ప్రధాన వేదికను మార్మోగించారు.


ప్రొఫెసర్లకు చాన్సలర్ అవార్డులను అందజేస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తదితరులు

# మన విద్య సమాజానికి దోహదపడాలి: గవర్నర్

## ఉద్యోగాల సృష్టికర్తలుగా మారండి: ఎఐసిటిఇ ఛైర్మన్ టిజి.సీతారాం

## ఘనంగా హెచ్‌సియు స్నాతకోత్సవం

**హైదరాబాద్ (గచ్చిబౌలి), అక్టోబరు 1, ప్రభాతవార్త:** మనం చదివిన విద్య అంతిమంగా సమాజానికి దోహదపడేలా ఉండాలని, సామాజానికి ఉపయోగపడే వ్యక్తులను తీర్చిదిద్దేలా విశ్వవిద్యాలయాలు నడవాలని రాష్ట్ర గవర్నర్, హెచ్‌సియు చీఫ్ రెక్టార్ జిష్ణువేవ్‌వర్మ అన్నారు. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 24వ స్నాతకోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం శాంతి సరోవర్‌లో ఏర్పాటు చేసిన స్నాతకోత్సత కార్యక్రమానికి ఎఐసిటిఇ ఛైర్మన్ ప్రొఫెసర్ టిజి.సీతారాంతో కలిసి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల్లో ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థులు అకాడమిక్ విద్యతోపాటు సామాజిక బాధ్యతను గుర్తించాలని సూచించారు. రెండింటి సమతుల్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఎఐసిటిఇ ఛైర్మన్ సీతారాం మాట్లాడుతూ సమాజాన్ని చైతన్యవంతంచేసే విద్యా ప్రయాణంలో విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమష్టి కృషి ఉంటుందన్నారు. నేటి విద్యా ర్థులు రోజురోజుకు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. హెచ్‌సియు చాన్సలర్ ఎల్. నర్సింహారెడ్డి మాట్లాడుతూ హెచ్‌సియులో విద్యను పూర్తిచేసుకున్న విద్యార్థులను అభినందించారు. వర్సిటీలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన విద్యార్థులే హెచ్‌సియు టార్చ్‌బేరర్లని, వర్సిటీ పేరు, ప్రఖ్యాతులను ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. హెచ్‌సియు వైస్‌చాన్సలర్ బిజె.రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ(ఎన్‌ఈపి)ని హెచ్‌సియులో అండర్ గ్రాడ్యుయేట్‌లో 2022నుంచి అమలు చేస్తున్నామని, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు 2024నుంచి అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్నాతకోత్సవంలో మొత్తం 236మంది పిహెచ్‌డి పట్టాలను అందుకోగా, అందులో 164మంది వివిధ మెడల్స్ సాధించారు. బోధనలో ఉత్తమ సేవలందించిన ప్రొఫెసర్లు ప్రకాశ్ ప్రభు, ప్రదీప్ కొల్లు, కెవి.జోవన్ జేమ్స్, అసిమాజీనా, రంజిత్‌కుమార్ దిద్రీలకు చాన్సలర్ అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌సియు రిజిస్ట్రార్ దేవిష్ నిఘమ్, ఇన్‌చార్జ్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ తుకారాం పొరికాలతోపాటు వివిధ విభాగాల డీన్‌లు, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైద్యపరీక్షల కోసం ఎజిఐ ఆస్పత్రికి ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్ (గచ్చిబౌలి), అక్టోబరు 1, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మంగళవారం గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో చేరారు. ఆనారోగ్య కారణాలు, వైద్య పరీక్షల కోసం ఏఐజీ ఆసుపత్రికి వచ్చిన కవిత సాయంత్రం వరకు ఆసుపత్రిలోనే ఉండి పరీక్షలు చేయించుకున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కొన్ని నెలల పాటు తీహార్ జైలులో ఉన్న కవిత అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. కాగా జైలులో ఉన్న సమయంలో తీవ్ర జ్వరం, గైనకాలజీ సమస్యలతో కవిత ఇబ్బందులు పడగా, గతంలో ఢిల్లీ ఎయిమ్స్‌లో కవితకు చికిత్సను అందించారు. జైలు నుంచి విడుదలైన అనంతరం సైతం కవిత అనారోగ్య సమస్యలతో బాధపడుతుండడంతో మంగళవారం గచ్చిబౌలిలోని ఏఐజి ఆసుపత్రికి వచ్చారు. జైలు నుంచి విడుదలైన అనంతరం ఎక్కడా బయట కనిపించని ఎమ్మెల్సీ కవిత మంగళవారం ఒక్కసారిగా ఏఐజీ ఆసుపత్రికి రావడంతో చర్చనీయాంశంగా మారింది. కవిత నీరసంగా కనిపించడంతో బిఆర్ఎస్ శ్రేణుల్లో ఆందోళన వ్యక్తం అయ్యింది. కాగా అనారోగ్యం, గైనిక్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న కవిత వైద్య పరీక్షల కోసమే ఆసుపత్రికి వచ్చినట్లు తెలుసుకొని బిఆర్ఎస్ శ్రేణులు ఊపిరిపీల్చుకున్నారు. సాయంత్రం వరకు ఆసుపత్రిలోనే ఉన్న కవితకు పలు పరీక్షలు చేసిన వైద్యులు చికిత్సను అందించి పలు సూచనలు చేసినట్లు సమాచారం. కాగా ప్రస్తుతం బెయిలు మీద ఉన్న కవిత వైద్య పరీక్షల రిపోర్టులను కోర్టుకు సమర్పించే అవకాశం ఉందని తెలుస్తుంది.

## మంత్రి ఉత్తమ్‌ను పరామర్శించిన శాసన మండలి ఛైర్మన్

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్ర నీటిపారుదలు, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని మంగళవారం శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కలిసి పరామర్శించారు. అనంతరం ఉత్తమ్ తండ్రి పురు షోత్తమ్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎంపిలు మల్లు రవి, మునుగోడు ఎమ్మెల్యే కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఉత్తమ్ తండ్రికి నివాళులు అర్పించారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతిని కూడా కలిసి పూడ్చలేని నష్టం జరిగిందని ఈ సమయంలో మనోధైర్యంతో ఉండాలని కోరారు.

## 9999 నంబరుకు వాహనదారుల క్రేజ్

### ఆర్టీఏ వేలంలో రూ.20 లక్షలకు కొనుగోలు

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** వాహనదారుల్లో ఫ్యాన్సీ నంబర్లకు ఉండే క్రేజ్ అంతా ఇంతా కాదు. తమకు నచ్చిన నెంబరు అంటే ఎంతైనా వెచ్చించి కొనుగోలు చేయడానికి వెనుకాడరు. లక్కీ నంబర్, సెంటిమెంట్, బర్త్ డే, పెళ్లి రోజు డేట్‌లు నంబర్లో ఉండేలా చూసుకుంటారు. దీంతో రవాణా శాఖ అధికారులు వాహనదారుల్లో ఫ్యాన్సీ నంబర్లకు ఉన్న క్రేజ్‌ను ఆదాయంగా మార్చుకుంటున్నారు. తాజాగా, ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో సెప్టెంబర్ 30న వేసిన వేలం పాటలో ఫ్యాన్సీ నంబరు టిజి 09 బి 9999 ఏకంగా రూ.20 లక్షలు పలికింది. ఓ మొబైల్ సంస్థ ఈ నంబరును రూ.20 లక్షల ఒక వెయ్యికి కొనుగోలు చేసింది. అలాగే, టీజీ 09 సి 0001 నంబరుకు రూ.10 లక్షల 27,777 పలికింది. టీజీ 09 సి 0006కు రూ.3 లక్షల 85 వేలు ఖర్చు చేశారు. ఇలా ఒక్క రోజే ఫ్యాన్సీ నంబర్ల వేలం పాట ద్వారా ఆర్టీఏకు రూ.47 లక్షల 12 వేల 265 ల ఆదాయం వచ్చింది. అలాగే, టిజి 09 సి 0009కు రూ.2.75 లక్షలు, టిజి 09 సి 0007కు రూ.1.77 లక్షలు, టిజి 09 బి 9909కు రూ.1.35 లక్షలు, టిజి 09 సి 0005కు రూ.1.13 లక్షలు, టిజి 09 సి 0011కు రూ.లక్షా 4 వేల 999 ఆదాయం ఆర్టీయేకు సమకూరింది.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

**చిలుకూరు, అక్టోబరు 1, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి జరిగింది. చిలుకూరు ఎస్ఐ రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం.. వేములపల్లి మండలం ముల్కపట్నం గ్రామానికి చెందిన వల్లందాసు వంశీ(22) ముడుగపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ (21) మరోవ్యక్తి ద్విచక్ర వాహనంపై కోదాడ వెళ్లి తిరిగి స్వగ్రామం వెళ్తున్న క్రమంలో చిలుకూరు పరిధిలోని పెద్దకాలువ వద్ద లారీ ఢీకొట్టడంతో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులను కోదాడ ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. సంఘటన స్థలాన్ని కోదాడ రూరల్ సిఐ రంజితారెడ్డి పరిశీలించి విచారణ చేస్తున్నారు. మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాంబాబు తెలిపారు.


మంగళవారం ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన దరఖాస్తుదారులు.

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 381

**హైదరాబాద్ (బేగంపేట) అక్టోబరు 1, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 381 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలియజేసారు. వీటిలో గృహ నిర్మాణ శాఖ సంబంధించి 72 దరఖాస్తులు, ఎస్సీ సంక్షేమ శాఖకు సంబంధించి 56, రెవెన్యూ సమస్యలకు సంబంధించి 51, విద్యుత్‌శాఖకు సంబంధించి 40, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 28, మైనార్టీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 25, ప్రవాసీ ప్రజావాణీ ద్వారా 5, ఇతర శాఖలకు సంబంధించి 94 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ డా.జి. చిన్నా రెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య పాల్గొని ప్రజావాణికి వచ్చిన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

# సంక్షేమ పథకాలపై ప్రచారం చేస్తూ విమర్శలు తిప్పికొట్టండి

## 40 మందికి రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవులు దక్కాయి

## టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్



**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రచారం చేస్తూ ప్రతిపక్షాల విమర్శలను తిప్పి కొట్టాలని టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. మంగళవారం కార్పొరేషన్ ఛైర్మన్‌లతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మీరు ఎంతో కష్టపడి పనిచేసి అధికారంలోకి తీసుకొచ్చారని ఆయన కితాబు ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ 43లక్షల డిజిటిల్ మెంబర్‌షిప్ చేసి దేశంలోనే మన రాష్ట్రం అగ్రగామిగా ఉందని ఆయన అన్నారు. 43 లక్షల క్రియాశీలక కార్యకర్తలలో 40 మందికి రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవులు వచ్చాని ఆయన తెలిపారు. మీలో ఎంపిలు, ఎమ్మెల్యేలు కావాల్సిన వారు ఉన్నారని ఆయన చెప్పారు. ప్రభుత్వం సామాజిక, ప్రాంతీయ, సీనియార్టీ హార్డ్ వర్క్ లాంటి ప్రాతిపదికన రాష్ట్ర ఛైర్మన్‌లు దక్కాయి ఇంకా చాలా మందికి ఇవ్వాల్సి ఉందని అన్నారు.

పదినెలలలో రెండు లక్షల రూపాయల రుణం రైతులకు రద్దు చేసింది. మహిళలకు ఫ్రీబస్సు, ఐదువందలకు గ్యాస్, 11వేల ఉద్యోగాలు, స్కిల్ యూనివర్సిటీ, 11వేల మందికి టీచర్ ఉద్యోగాలు, 30వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు, ఇంజనీర్ లష్కర్ ఉద్యోగాలు ఇచ్చామని వీటిని ప్రజలలో చర్చపెట్టాలని బొమ్మ మహేష్ తెలిపారు. హైడ్రా మూసి నదిప్రక్షాళనపై బిఆర్ఎస్ బిజెపి అనేక దుర్మార్గాలను ప్రచారం చేస్తున్నదని వీటిని మనం తిప్పికొట్టాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ సోషల్‌మీడియా ఫ్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించి కాంగ్రెస్ ప్రభుత్వ అనుకూల ప్రచారం చేయాలని కోరారు. 80వేల కోట్లరూపాయల పెట్టుబడులు తీసుకొచ్చామని స్కిల్ యూనివర్సిటీ పెట్టామని ఆయన పదినెలల కాంగ్రెస్ విజయగాథలు కార్పొరేషన్‌ఛైర్మన్‌లకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే డిసిసి అధ్యక్షుల ఫ్రంట్‌ఛైర్మన్‌లకు సీనియర్ నాయకులకు అందరిని గుర్తించి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చినందుకు కాంగ్రెస్ అదిష్టానానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ ఎమ్మెల్సీ ఏకగ్రీవంగా ఆమోదం చేశారు.

# బిఆర్ఎస్ నేతలు దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి

## బిజెపి ఎంపి రఘునందన్‌రావు



**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నాయకులు దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని బిజెపి ఎంపి రఘునందన్‌రావు సూచించారు. ఒక తమ్ముడిగా కొండ సురేఖకు అండగా ఉంటానని, తప్పుడు ప్రచారం చేసిన వారిపై కేసులు నమోదు చేస్తానన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సోషల్ మీడియాలో కొండా సురేఖపై పెట్టిన పోస్టులపై స్పందించిన ఆయన మండిపడ్డారు. అక్కకి, చెల్లికి, తల్లికి ఉన్న వ్యత్యాసాన్ని గమనించలేని సంస్కార హీన స్థితిలో బిఆర్ఎస్ నేతలు ఉన్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి డబ్బులు తీసుకున్న వారే ఇలాంటి ట్రోలింగ్ చేశారన్నారు. కేవలం ఒకట్వీట్ పెట్టడం కాదు, ట్రోలింగ్‌పై హరీష్‌రావు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారిక కార్యక్రమంలో మంత్రిని సన్మానిస్తే దారుణంగా పోస్టులు పెడతారా అంటూ ప్రశ్నించారు. కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా వేదికపై జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ, బిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి, స్థానిక ఎంపిగా నేను ఉన్నానన్నారు. వేలాది మంది సమక్షంలో జరిగిన కార్యక్రమాన్ని బూతద్దంలో చూపించి, విమర్శలు చేసే వారిని చూస్తే బాధనిపిస్తోందన్నారు. కెటిఆర్, హరీష్‌రావు దీనిపై స్పందిచంఇ సోషల్ మీడియాను కంట్రోల్ చేసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ట్రోలింగ్ చేసిన వారి వివరాలు సేకరించి ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేశారని, అక్కకు జరిగిన అవమానికి తమ్ముడిగా తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నానని, అక్కకు మద్దతుగా ఒక వకీలుగా పోస్టులు పెట్టిన వారిని కోర్టుకు ఈడుస్తానన్నారు.

వారితో మీకు ఏమైనా సిద్ధాంత పరమైన విభేదాలు ఉంటే కొట్లాడాలని, కానీ ఆడవారిపై ఇటువంటి పోస్టులను ఏమిటని మండిపడ్డారు. సోషల్ మీడియాలో ఇటువంటి చర్యలకు ప్పాలడుతున్న వారిని పోలీసులు 24గంటలోపు అరెస్టు చేయాలన్నారు. లేకపోతే వీరు చెలరేగి పోయే ప్రమాదం ఉందన్నారు. వెకిలి చేష్టలు చేస్తే మూల్యం చెల్లించక తప్పదన్నారు. దమ్ముంటే రాజకీయంగా ఎదుర్కోవాలన్నారు. సిరిసిల్లాలో నేతన్నలు ఎక్కువగా ఉంటారని, బిఆర్ఎస్ నేతలన్నలకు చెందిన మహిళని అవమానపరిచిందని, కెటిఆర్ సిరిసిల్లాకు వచ్చినప్పుడు నేతన్నలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.

# పూల జాతరకు భారీ ఏర్పాట్లు

## తొమ్మిది రోజులు ఆటపాటలతో సంబురాలు జరుపుకోనున్న మహిళలు

**హన్మకొండ జిల్లా బ్యూరో- ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెత్రమాస నాడు ప్రతి యేడు జరుపుకునే అత్యంత ప్రతిష్టాత్మక పండుగలలో బతుకమ్మ పండుగ ఒకటి. ఆడపడుచులు బతుకమ్మలతో తొమ్మిది రోజులు ఆటాపాటలతో నృత్యాలతో సంబరాలు జరుపుకునే బతుకమ్మ వేడుకలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పూలజాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో పాఠశాలలకు, కళాశాలలకు అక్టోబర్ నుండి 15వరకు బతుకమ్మ దసరా సెలవులు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా పట్టణాలలో ఉన్న ఆడపడుచులు పల్లెలకు పయణం అయ్యారు.

గ్రామీణ ప్రాంతాలలో చెరువు గట్ల మీద కూడలిలో ఆటాపాటలతో ఆడే బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకొనుటకు ఆడపడుచులు సిద్దమయ్యారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి అధికారులు ఏర్పాటు చేసిన స్థలాలలో బతుకమ్మలను ఆడేందుకు చిన్న పిల్లలు మొదలుకొని పెద్దల వరకు మహిళలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకోనున్నారు. ఓరుగల్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అధికారులు బతుకమ్మ ఆట స్థలాలను గుర్తించి తగు ఏర్పాట్లు చేశారు. పోలీసు యంత్రాంగం సైతం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది.

పట్టణాలు ఖాళి అయి పల్లెలకు వస్తున్న జనంతో రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ప్రైవేటు వాహనాలలో జనం ప్రయాణం చేస్తుండటంతో రోడ్లన్ని రద్దీగా మారాయి.

ఉద్యోగరీత్యా, చదువుల రిత్యా రాష్ట్ర రాజదాని హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల్లో విద్యనభ్యాసిస్తున్న విద్యార్థినీలు, యువతతో పాటు మహిళలంతా పల్లెబాట పట్టారు. నగరాల నుండి గ్రామీణ ప్రాంతాలల్లోకి మహిళలు రావడంతో పల్లెలన్ని సందడిగా మారాయి.

## స్వీడిష్ లైఫ్‌సైన్స్ ప్రతినిధులతో మంత్రి శ్రీధర్‌బాబు భేటీ

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు స్వీడిష్ లైఫ్‌సైన్స్ ప్రతినిధులు ఆసక్తి చూపారని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. మంగళవారం స్వీడిష్ లైఫ్‌సైన్స్ రంగానికి చెందిన ప్రతినిధులు సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబును కలిసారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో లైఫ్‌సైన్స్ రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షను వెల్లడించారు. జినోమ్ వ్యాలీ విస్తరణ, లైఫ్‌సైన్సెస్ యూనివర్సిటీ స్థాపన, నూతన పరిశోధన రంగాల అభివృద్ధి విషయంలో ప్రభుత్వ ఆసక్తిని వారికి వివరించారు. ప్రపంచస్థాయి పోటీని ఎదుర్కొనే సమున్నత లక్ష్యంతో పరిశ్రమకు తగిన అనుకూల వాతావరణాన్ని సృష్టించామన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ప్రతిభావంతులైన నిపుణుల లభ్యత, ప్రభుత్వ సానుకూల విధానాలు నేపథ్యంలో, తెలంగాణ రాష్ట్రం లైఫ్‌సైన్సెస్ రంగంలో పెట్టుబడులకు ప్రముఖ గమ్యస్థానంగా ప్రపంచ ఆసక్తిని తన వైపు తిప్పుకుంటోందన్నారు.

# మూసీ మురికితో దుర్గంధంగా మారిన హైదరాబాద్

## హైడ్రా కార్యకలాపాలను హైకోర్టు ఆపమనలేదు

## కెటిఆర్‌పై జరిగిన భౌతికదాడిని ఖండిస్తున్నా: ఎంపి మల్లు రవి



**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వస్తున్న ఆదరణచూసి తట్టుకోలేక రాహుల్‌గాంధీకి హరీష్‌రావు లేఖ రాసినాడని ఎంపి మల్లు రవి ఆరోపించారు. మంగళవారం గాంధీ భవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ మూసినదిని అభివృద్ధి చేయాలని సిఎం రేవంత్‌రెడ్డికి పెద్ద ఎత్తున దరఖాస్తులు వస్తున్నాయని ఆయన తెలిపారు. బలవంతంగా పేదల ప్రజలపొట్టగొట్టాలనే ఉద్దేశ్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు అని ఆయన చెప్పారు. రూ.500కే గ్యాసు, ఇస్తున్నామని అదేవిధంగా 200లోపు యూనిట్లు కరెంటు కాల్చుకుంటే ఉచిత కరెంటు కూడా ఇస్తున్నామని ఇది పేదల పక్షపాతి ప్రభుత్వ అనిఆయన తెలిపారు. మూసీ నదిపై డిపిఆర్ ఇంకా కాలేదు, పనులు చేయడం మొదలు కాలేదు అప్పుడు అవినీతి జరిగిందని కెటిఆర్ అంటున్నాడని మల్లు రవి ఆవేదన చెందారు. తప్పుడు ప్రచా రం వల బిఆర్ఎస్‌కు నష్టం కాంగ్రెస్‌కు లాభం అని ఆయన అన్నారు. డబ్బులు లేకపోయినా రేవంత్‌రెడ్డి హైడ్రాను తెచ్చారు, మూసి ప్రక్షాళనచేసి హైద రాబాద్‌ను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. కేసిఆర్ సుందరీకరణ పేరుతో సెక్రటరేట్ కూలగొట్టారు. ప్రజలకు ఉపయోగం దానితో లేదు కానీ మూసి ప్యూరిఫికేషన్ ప్రజలకు ఉపయోగపడతుందని తెలిపారు. హైడ్రాను హైకోర్టు ఆపలేదని కేవలం సూచనలు మాత్రమే చేసిందని అన్నారు. కెటిఆర్‌పై ప్రజలు జరిపిన భౌతికదాడిని ఖండిస్తున్నానని ఆయన విచారం వ్యక్తం చేశారు. కెసిఆర్‌కు మల్లు రవి మూసి ప్రక్షాళనపై లేఖ రాసినారు.

# రేపటి నుంచి చెరువుల్లో చేపపిల్లల పంపిణీ

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువులు నిండుకుండలా మారాయని, దీంతో ఈనెల 3న అన్ని చెరువుల్లో చేపలపిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంపై సిఎం రేవంత్‌రెడ్డితో చర్చించగా సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం ముఖ్యమంత్రి నేతృత్వంలో ప్రభుత్వంలో వ్యవ సాయంతోపాటు దాని అనుబంధరంగాల్లో వెలుగులు నింపేందుకు ప్రణా ళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. చెరువుల్లో వేసేందుకు నాణ్యమైన చేపపిల్లల పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. చేపపిల్లల పంపిణీ గ్రామాల్లో ఒక పండగ వాతావరణంలో జరగాలని సూచించారు. అన్ని ప్రాజె క్టులు, చెరువులు జలకళ సంతరించుకోవడంతో చేపపిల్లల పంపిణీ భవిష్యత్తులో మత్స్యకారుల కుటుంబాల్లో సిరులు కురవాలని ఆకాంక్షించారు. అలాగే, జిల్లాల్లో మంత్రులు, విప్‌లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, ప్రభుత్వ సలహాదారులు మత్స్య, కార్మిక కుటుంబాలకు అండగా ఉండేలా చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నాని విజ్ఞప్తి చేశారు. ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్, ప్రిన్సిపల్ సెక్రటరీ సబ్యసాచిఘోష్, డైరెక్టర్ ప్రియాంక ఆలాను చేపపిల్లల పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

## నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేయండి

### బిఐఎస్ సదస్సులో కలెక్టర్ నందలాల్

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** నాణ్యమైన ఉత్పత్తుల తయారీకి సహకరించాలని సూర్యాపేట్ కలెక్టర్ నందలాల్ పవార్ అన్నారు. అందుకు కావాల్సిన అన్ని వసతులూ సూర్యాపేట్ జిల్లాలో సమకూర్చుందుకు జిల్లా యంత్రాంగం సహకరిస్తుదని చెప్పారు. ఈ మేరకు మంగళవారం జరిగిన బీఐఎస్ సదస్సులో మాట్లాడుతూ బీఐఎస్ రూపొందించిన ప్రమాణాలు ప్రతీ ఒక్కరి జీవితాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. జిల్లా కేంనదరంగా అందరికీ అవగాహన కల్పించేలా చేయడం మంచి పరిమాణమన్నారు. పరిశ్రమలకు అన్నిరకాల వసతులు ఏర్పాటు చేస్తున్నామని, ప్రభుత్వ యం త్రాంగం నుండి అన్నిరకాల సహకారాలు అందిస్తున్నామని చెప్పారు. నాణ్యత అంటే ఖర్చు కాదనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని తెలిపారు. బీఐఎస్ డైరెక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికీ ప్రమాణాలను చేరువ చేయాలనే లక్ష్యంతోనే దేశమంతగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతీవినియోగదారుడూ వస్తువుల నాణ్యతపై అవగాహనకలిగి ఉండాలన్నారు.




## జిఓ 317 ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

### సిఎం రేవంత్‌రెడ్డికి చాడ వెంకట్‌రెడ్డి లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** జిఓ 317 ద్వారా నష్టపోయి ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయులకు సత్వరమే న్యాయం చేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన లేఖ రాశారు. గత ప్రభుత్వం కాలంలో రాష్ట్రంలో జిఓ 317 ద్వారా ఉపాధ్యాయులు తమ స్వంత జిల్లాలను వదిలి సుదూర ప్రాంతాలకు నిర్బంధంగా బదలీ చేయడం జరిగిందని సిఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు. బాధిత ఉద్యోగులందరూ నిరసన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ గత ప్రభుత్వం స్పందించలేదన్నారు. చాలామంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు మానసికవ్యధకు గురై గుండెపోటు తదితర అనారోగ్య సమస్యలతో మరణిస్తున్నారని గుర్తు చేశారు. ఇప్పటికే ఈ విషయమై మంత్రివర్గ ఉపసంఘం కూడా వేశారని గుర్తు చేశారు. తక్షణమే జిఓ 317 ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయ, ఉద్యోగుల బదలీలకి సంబంధించిన జిఒను మార్పుచేసి నష్టపోయిన ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరుతున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికు రాసిన లేఖలో చాడ వెంకట్‌రెడ్డి కోరారు.

# హైడ్రా పరిణామాలపై అధిష్ఠాన పెద్దలతో చర్చలు

## ఢిల్లీ పర్యటన ముగించుకుని వచ్చిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 1:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రెండు రోజుల ఢిల్లీ పర్యటన ముగించుకుని తిరిగి హైదరాబాద్‌కు వచ్చేశారు. ఢిల్లీ అధిష్ఠాన పెద్దలకు రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను వివరించినట్లు సమాచారం. హైడ్రాతో ఏర్పడుతున్న పరిణామాలు, మూసీ రివర్ ఫ్రంట్ సమస్యలను ఢిల్లీ పెద్దలకు వివరించి, వారితో చర్చలు చేసినట్లు సమాచారం. కాగా, మంగళవారం ఉదయం లోక్‌సభ ఎంపీ,కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీలో నామినేటెడ్ పదవులు, సంస్థాగత వ్యవహారాలు, తాజా రాజకీయ పరిణా మాలపై చర్చ జరిగినట్లు సమాచారం. ఈ భేటీ అనంతరం ఇటీవల అస్వ స్థతకు గురైనా ఎఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేను ప్రత్యేకంగా కలిసి పరామర్శించినట్లు తెలిసింది. ఇదిలా ఉంటే రేవంత్‌రెడ్డి మంత్రివర్గ విస్తరణ దృష్టి సారించాలని భావిస్తున్నప్పటికీ అధిష్ఠానం ఇంకా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం లేదని సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాతే మంత్రి వర్గ విస్తరణ చేయాలని అధిష్ఠాన పెద్దలు సూచనలు చేస్తున్నట్లు సమాచారం.

# సత్యాగ్రహమనే ఆయుధంతో స్వాతంత్ర్యం సాధించిన మహాత్ముడు గాంధీజీ

## శ్వేత విప్లవం, హరిత విప్లవాలకు ఆద్యుడు లాల్‌బహదూర్ శాస్త్రీజీ: మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** ఈ ప్రపంచంలో నువ్వు చూడాలనుకునే మార్పు మొదట నీతోనే ప్రారంభమవ్వాలనే మహాత్మాగాంధీ మాటలు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సూచించారు. సత్యాగ్రహమనే ఆయుధంతో స్వాతంత్ర్యం సాధించిన మహాత్ముడు గాంధీజీ భావితరాలకు ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా మహాత్ముని సేవలను మంత్రి స్మరించుకున్నారు. సత్యం, అహింస అనే ఆయుధాలతో మేళవించిన సత్యాగ్రహమనే ఆయుధాన్ని చేపట్టి స్వాతంత్ర్య సంగ్రామాన్ని విజయ తీరాలకు చేర్చిన అనితర సాధ్యుడు గాంధీజీ అని కొనియాడారు. భారతరత్న, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని ఆయన దేశానికి చేసిన సేవలను మంత్రి కొండా కొనియాడారు.శ్వేత విప్లవం, హరిత విప్లవాలకు ఆద్యుడిగా శాస్త్రీజీ నాడు అమలు చేసిన కార్యాచరణ ఫలితంగానే నేడు మనం దేశ పాడి పంటలతో సుభిక్షంగా ఉందనీ, ఆయన ప్రవచించిన జై జవాన్ జై కిసాన్ నినాదాన్ని కొనసాగిస్తామని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.

# ఫిబ్రవరి 25-26 తేదీల్లో హైటెక్స్‌లో ఇ-అంతర్జాతీయ సదస్సు

## బయోఏసియా 22వ ఎడిషన్ లోగోను ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వచ్చే యేడాది ఫిబ్రవరిలో నిర్వహించనున్న బయోఏషియా 2025 సదస్సు లోగోను మంత్రి శ్రీధర్‌బాబు ఆవిష్కరించారు. మంగళవారం సచివాలయంలో ఈ లోగాను ఆవిష్కరించారు. ఫిబ్రవరి 25-26 తేదీలలో హైటెక్స్‌లో ఈ అంతర్జాతీయ సదస్సులో 50 దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొంటారని వెల్లడించారు. లైఫ్ సైన్సెస్, ఆరోగ్య సంరక్షణ, ఆరోగ్య సాంకేతిక రంగాల్లో వస్తున్న పరిణామాలను పునిర్మిర్వంచిచే విధానాలపై చర్చలు జరుగుతున్నాయన్నారు. గ్లోబల్ హెల్త్ కేర్ రంగంలో నూతన ఆవిష్కరణల ద్వారా తెలంగాణ కీలక పాత్రం పోషిస్తుందని మంత్రి ఆకాంక్షించారు. కార్యక్రమంలో బయో సైన్సెస్ ఫార్మా డైరక్టర్ శక్తి నాగప్పన్, ఐటి, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఓఆర్ఆర్ లోపల విపత్తుల నిర్వహణ ఆస్తుల పరిరక్షణకు కార్యాచరణ సిద్ధం చేయాలి

## పురపాలక ముఖ్యకార్యదర్శి దానకిషోర్

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** అధునాతన సాంకేతికదన్నుగా ఓఆర్ఆర్ లోపల విపత్తుల నిర్వహణ, ఆస్తుల పరిరక్షణకు కార్యచరణ సిద్ధం చేయాలని పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్ పేర్కొన్నారు. గవర్నింగ్ బాడీ హైడ్రా కోసం ప్రత్యక పాలన రూపకల్పన చేయనున్న నేపథ్యంలో సహకారం అందించేందుకు పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి అధ్యక్షతన మంగళవారం సాయంత్రం సచివాలయంలో తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సబ్ కమిటీ సమావేశం నిర్వహించారు. జిహెచ్ఎంసి, హెచ్ఎండిఎ, వాటర్‌వర్క్స్, హైడ్రా రెవెన్యూ, పోలీసు, అటవీ, అగ్నిమాపక, మున్సిపాలిటీ, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి, సంగారెడ్డి అధికారులు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా దానకిషోర్ మాట్లాడుతూ ఓఆర్ఆర్ లోపల ఉన్న పరిధిలో ప్రభుత్వ స్థలాలు, చెరువులు, కుంటలు, నాలాల పరిరక్షణ హైడ్రా తీసుకుంటున్నారు.ఓఆర్ఆర్ లోపల ఆస్తుల పరిరక్షణ కోసం ప్రభుత్వం ఆస్తుల వివరాలు నాలాల నెట్‌వర్క్, చెరువలు సమీక్షకృత డేటా బేస్ వివరాలు జియో కోర్డినేట్ సహా జిహెచ్ఎంసి, హెచ్ఎండిఎ, ఇతర పబ్లిక్ డొమైన్‌లలో ప్రజలందరికి తెలిసేలా అందుబాటులో ఉంచాలన్నారు. ఓఆర్ఆర్‌లోపల ప్రకృతి విపత్తులు, ఆస్తుల పరిరక్షణకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని హైడ్రాకు అందించాలన్నారు.

# వరద సాయంపై కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపిన కిషన్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 1:** వర్షాకాలం సమయంలో దేశంలోని పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురవడంతో వరదలు సంభవించాయి. దీంతో చాలా రాష్ట్రాల్లో ప్రాణ నష్టంతో పాటు భారీగా ఆస్తి నష్టం జరిగింది. ఈ క్రమంలో కేంద్ర బృందాలు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి... వరద కారణంగా జరిగిన నష్టాన్ని పరిశీలించాయి. అలాగే రాష్ట్ర ప్రభుత్వ అధికారుల నుంచి వరద ప్రభావిత ప్రాంతాల సమాచారాన్ని తీసుకున్నాయి. అనంతరం వరదల కారణంగా నష్టం జరిగిన 14 రాష్ట్రాలకు కేంద్ర వరద సాయం నిధులు విడుదల చేసింది. మొత్తం రూ.5858.60 కోట్లు విడుదల కాగా, ఇందులో ఏపికి రూ.1036 కోట్లు,తెలంగాణకు రూ.416.80య కోట్లు విడుదల చేశారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల ప్రభావితమైన రాష్ట్రాలకు వారి తిరుగులేని మద్దతుగా నిలవడం కోసం తెలంగాణ రాష్ట్రానికి రూ.416.80 కోట్లు విడుదల చేయడంపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి... ప్రధాని నరేంద్రమోడీ, కేంద్రహోం మంత్రి అమిత్‌షాలకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ సహా 14 వరద ప్రభావిత రాష్ట్రాలకు సకాలంలో నిధులు విడుదల చేయడం వల్ల పునరావాస ప్రయత్నాలను వేగవంతం చేయడంతో పాటు అవసరమైన సామగ్రి బాధిత వర్గాలకు వేగంగా చేరేలా దోహదపడుతుందని ఈ సంద ర్భంగా కిషన్‌రెడ్డి తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# 10 ఉమ్మడి జిల్లాలకు స్పెషల్ ఆఫీసర్లు

## ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి క్షేత్రస్థాయి పరిశీలన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 1:** తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాలకు పది మంది ప్రత్యేక అధికారులను నియమించింది. బాధ్యతలు అప్పగిస్తూ మంగళవారం సిఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్–జిహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, రంగారెడ్డి (వికారాబాద్,మేడ్చల్ మల్కాజ్‌గిరి)– డి.దివ్య,మహబూబ్‌నగర్ (నారాయణ్‌పేట్, వనపర్తి, గద్వాల్, నాగర్‌కర్నూల్)–రవి,నల్లగొండ(యాదాద్రి భువనగిరి, సూర్యపేట)– అనితా రామచంద్రన్, వరంగల్(హన్మకొండ, జనగాం, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్)–టీ వినయ్ కృష్ణారెడ్డి, మెదక్ (సంగారెడ్డి, సిద్దిపేట)– దాసరి హరిచందన, నిజామాబాద్(కామారెడ్డి)– ఎ.శరత్, ఆదిలాబాద్ (నిర్మల్,ఆసిఫాబాద్,మంచిర్యాల)–కె.ఇలంబర్తి,కరీంనగర్(జగిత్యాల,పెద్దపల్లి, సిరిసిల్ల)–ఆర్వీ కర్ణన్,ఖమ్మం(కొత్తగూడెం)–కె.సురేంద్రమోహన్‌లకు బాధ్యతలు అప్పగించారు.

# మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది ఎవరు?

## బిఆర్ఎస్‌ను ప్రశ్నించిన మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** మూసి రివర్ ఫ్రంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది గత బిఆర్ఎస్ ప్రభుత్వమేనని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. గత ప్రభుత్వం హయాంలో 2017లో ఏర్పాటు చేశారన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో బిఆర్ఎస్ చేసిన పనులను ఆ పార్టీ నేతలు మరిచిపోయినట్లు ఉన్నారన్నారు. ఆర్భాటంగా ప్రకటించి, కార్పొరేషన్‌కు చైర్మన్‌ను కూడా నియమించారని గుర్తు చేశారు. 2018లో మూసి నదికి సంబంధించిన ప్రాజెక్టును ఏవిధంగా చేపట్టాలనే దానిపై సమావేశం నిర్వహించారన్నారు. రివర్‌బెడ్‌లో ఆక్రమణలు లెక్కలు తీయాలన్నారు. మూసినదికి బౌండరీతో పాటు బఫర్ జోన్ ఫిక్స్ చేయాలన్నారు. మూసికి ఇరువైపులా 50మీటర్ల బఫర్ జోన్‌గా గుర్తించాలని ఉత్తర్వులు జారీ చేశారన్నారు. కాలుష్యం తీవ్రంగా ఉందని, కాలుష్య రహితంగా చేస్తామన్నారు. రివర్ ఫ్రంట్ అభివృద్ధికి ప్రణాళిక కూడా రూపొందించారన్నారు. మూసినది ప్రక్షాళనపై అప్పటి మంత్రి కెటిఆర్ ఎన్నో సమావేశాలు నిర్వహించారన్నారు. యుద్ధ ప్రాతిపదికన ఆక్రమణలు తొలగించాలన్నారు. అప్పటి ప్రభుత్వ లెక్కల ప్రకారం 8480 అక్రమ నిర్మాణాలను అధికారులు గుర్తించామన్నారు. మాస్టర్ ప్లాన్ పూర్తిచేయాలని హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్‌లను ఆదేశించారన్నారు. అక్రమ కట్టడాలను నిర్ధాక్షిణ్యంగా కూల్చివేయాలని 2021లోనే అప్పటి మంత్రి కెటిఆర్ ఆదేశించారన్నారు. మల్లన్నసాగర్ భూ నిర్వాసితులను ఎంత నిర్ధాక్షిణ్యంగా వెళ్లగొట్టారో మరిచిపోయారా అంటూ ప్రశ్నించారు. ప్రాజెక్టు భూ నిర్వాసితులకు ఆర్ అండ్ఆర్ ఇవ్వకుండానే బలవంతంగా వెళ్లగొట్టారు. మూసి నిర్వాసితులకు మరో చోట ఆవాసం కల్పిస్తున్నాం, ఉపాధి కల్పించే చర్యలు చేపట్టాం. దీంతో మూసీ పరిధిలో చాలా మంది స్వచ్ఛందంగా ఇళ్లు ఖాళీ చేస్తున్నారన్నారు.



### స్వయం సహాయక బృందాల కోసం మినీ పారిశ్రామిక స్థలాల సేకరణ ప్రారంభించాలి

రాష్ట్రంలోని అన్ని శాసనసభ నియోజకవర్గాల్లో స్వయం సహాయక బృందాల మహిళల కోసం ఏర్పాటు చేయనున్న మిని పారిశ్రామిక స్థలాల సేకరణ ప్రక్రియను ప్రారంభించాలని మంత్రి శ్రీదర్‌బాబు అధికారులను ఆదేశించారు. ఒక్కో పార్కుకు రెండు నుంచి మూడు ఎకరాల స్థలం ఉండేలా చూడాలన్నారు. రెండంతుస్థల భవనాలు నిర్మించి 40 నుంచి 50 స్వహాయక బృందాలకు ప్లగ్ అండ్ ప్లే విధానంలో వసతి కల్పించాలన్నారు. ప్రస్తుతం ఉన్న 64 లక్షల స్వయం సహాయక సహాయ బృందాల సంఖ్యను 75లక్షలకు పెంచేందుకు మార్గదర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. కొత్తగా ఎవరికి చేర్చోచ్చే పరిశీలించాలన్నారు. మహిళలకు పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడం తేలికేనన్నారు. వారి ఉత్పత్తులను మార్కెట్‌లోకి తీసుకెళ్లడం సవాలుతో కూడుకున్న అంశం అన్నారు. దీని కోసం పరిశ్రమల శాఖ అవసరమూతే ఒక సప్లై చేయిన్ కన్సల్టెంట్‌ను నియమించాలన్నారు. ప్రతి మహిళా కోటీశ్వరురాలిగా ఎదగాలన్నది సిఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్ష అన్నారు. వారిలో సగం మందిని చేయగలిగినా గొప్ప లక్ష్యాన్ని స్థాపించినట్టేనని తెలిపారు.

# రైతు హామీల సాధన దీక్ష విరమించిన బిజెపి నేతలు

## తెలంగాణ తుగ్లక్ రేవంత్‌రెడ్డి: బిజెపి ఇన్‌చార్జి అభయ్‌పాటిల్



దీక్షను విరమింపచేస్తున్న బిజెపి రాష్ట్ర ఇన్‌చార్జి అభయ్ పాటిల్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 1, ప్రభాతవార్త:** నోటీసులు ఇవ్వకుండా పేదల ఇళ్లు కూలుస్తున్న రేవంత్‌రెడ్డి తెలంగాణ తుగ్లక్ అని బీజేపీ తెలంగాణ ఇన్‌చార్జి అభయ్‌పాటిల్ విమర్శించారు. మంగళవారం ఇందిరాపార్కు వద్ద బీజేపీ నేతలు చేపట్టిన 24 గంటల రైతు హామీల సాధన దీక్షను నిమ్మరసం ఇచ్చి ఆయన విరమింపచేశారు. ఈ సందర్భంగా అభయ్‌పాటిల్ మాట్లాడుతూ తొమ్మిది నెలలు గడిచినా కాంగ్రెస్ గ్యారంటీలు అమలు చేయలేదని, రేవంత్‌రెడ్డి గ్యారంటీల ఎక్స్‌పైర్ అయిపోయిందని ఆరోపించారు. కుటుంబం కోసమే రేవంత్ ముఖ్యమంత్రి అయ్యారని, పేదల ఇళ్లు కూల్చివేస్తారు కానీ రేవంత్ సోదరునికి మాత్రం నోటీసులు ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఖరి మారకపోతే రాబోయే రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టి ప్రజల పక్షాన ప్రభుత్వంపై పోరాడతామని హెచ్చరించారు. ఈటెల రాజేందర్ మాట్లాడుతూ చట్టం మీద గౌరవం ఉంటే రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలను హింసించి, ఆనందపడేవాడిని శాడిస్ట్ అంటారని, ఎవ్వరి మాట వినని వాడిని సైకో అంటారని, రేవంత్‌రెడ్డి సైకో శాడిస్ట్‌లా ప్రవర్తిస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఎల్లుండి ఇందిరాపార్కు వద్ద రింగ్‌రోడ్డు ధర్నా ఉందని తెలిపారు. హైకోర్టు రేవంత్‌రెడ్డికి నేరుగా మొట్టి కాయలు వేసిందని గుర్తు చేశారు. బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ రైతుల పక్షపాతని అన్నారు. హైడ్రా పేరుతో వసూళ్లకు పాల్పడుతున్నారని, వసూళ్లు చేసిన డబ్బును ఢిల్లీకి కప్పం కడుతున్నారని ఆరోపిచారు. కాంగ్రెస్ చరిత్ర అంతా అవినీతి చరిత్రేనని, అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లోనే టాక్స్‌ల పేరుతో కోట్ల రూపాయలు వసూలు చేసిందని మండిపడ్డారు. తుమ్మల నాగేశ్వర్ మాటలు తీవ్రంగా ఖండిస్తున్నామని, మోదీ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని తుమ్మలకు గుర్తు చేస్తున్నామన్నారు. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ నైతిక విలువలు లేని వ్యక్తి రాజకీయాల్లోకి వస్తే పరిస్థితి ఇలాగే ఉంటుందని, రాజకీయ వ్యవస్థ తల దించుకునేలా రేవంత్‌రెడ్డి చేస్తున్నాడని ఆరోపించారు. కాంగ్రెస్, భారస కలిసి ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ రైతుల గోస కాంగ్రెస్‌కు గుర్తు చేసేందుకు ఈ దీక్ష చేపట్టామని అన్నారు. హైడ్రా పేరుతో బ్లాక్‌మెయిల్ చేసి జేబులు నింపుకుంటున్నారని ఆరోపించారు. కేటీఆర్, కవితను చూసి కుక్కలు కూడా ఓట్లు వేయవని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌వి, రేవంత్‌వి సేమ్ టు సేమ్ విధానాలని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసిందే మోదీనని గుర్తు చేశారు. ప్రతి జిల్లాకు ఈ దీక్షలు తీసుకుపోతామని, ప్రభుత్వం మెడలు వంచుతామని హెచ్చరించారు.

# తల్లిని చంపి 'ఫ్రై' చేసుకున్న కసాయికి మరణశిక్ష



**ముంబయి, అక్టోబరు 1:** కన్న తల్లిని చంపి ఆమె శరీర భాగాలను ముక్కలు చేసి ఫ్రై చేసుకుని తిన్న కసాయి కొడుక్కి కొల్హాపూర్ కోర్టు విధించిన ఉరి శిక్షను ముంబయి హైకోర్టు మంగళవారం సమర్థించింది. 2017లో జరిగినీ సంఘటనను నరమాంస భక్షణ కేసుగా హైకోర్టు గుర్తిస్తూ దిగువకోర్టు విదించిన ఉరిశిక్షను ఖాయంచేసింది. ఈ కేసులో దోషిగా తేలిన సునీల్ కుచ్కోరవి అనే వ్యక్తిని సంస్కరించే అవకాశం ఎంతమాత్రం లేదని, ఆతనికి విదించిన ఉరిశిక్షను ఖాయంచేస్తున్నామని న్యాయమూర్తులు రేవతి మొహితే, పృథ్వీరాజ్‌చవాన్‌లతోకూడిన డివిజన్‌బెంచ్ తీర్పు చెప్పింది. అత్యంత అరుదైన కేసుల్లో ఒకటైన నరమాంస భక్షణ కేసుగా ఈ కేసును పరిగణిస్తున్నామని, దోషి కేవలం ఆతడి తల్లిని హత్యచేయడమేకాకుండా ఆమెశరీరంనుంచి మెదడు, గుండె, మూత్రపిండాలు, కాలేయం, పేగులు వంటి కీలక అవయవాలను వేరుచేసి వాటిని పాన్‌లో ఉడికించి మరీ తినేశాడు. ఇది నరమాంస భక్షణ కిందకే వస్తుంది. ఇలాంటిధోరణులు ఉన్నవారిని సంస్కరించే అవకాశం లేనేలేదని ఒకవేళ జైలుశిక్ష విదిస్తే జైలులో కూడా ఇదే తరహా నేరం చేసే అవకాశం ఉందని ధర్మాసనం పేర్కొంది. కుచ్కోరవిని విడియోకాన్ఫరెన్స్‌ద్వారా కోర్టుకు హాజరుపరచగా ధర్మా సనం తీర్పు వెలువరించింది. ప్రాసిక్యూషన్ వాదనప్రకారం కొల్హాపూర్‌నగరంలో 2017 ఆగస్టు 28న ఈపాశవిక హత్యజరిగింది. 63 ఏళ్ల వృద్ధురాలైన యల్లమ్మ రామ కుచ్కోరిని అత్యంత పాశవికంగా సునీల్ హత్యచేసాడు. ఆమె శరీరభాగాలను ముక్కలుగా నరికి పాన్‌మీద ఫ్రైచేసుకుని తిన్నాడు. మందు తాగడానికి యల్లమ్మ డబ్బులు ఇవ్వక పోవడం తో ఈ ఘాతుకానికి ఆతడు పాల్పడ్డాడు.కాగా ఈ కేసులో నిందితుడికి 2021లో కొల్హాపూర్‌కోర్టు మరణశిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. ఆ వెంటనే ఎరవాడజైలుకు తరలించారు. తనకు విదించిన మరణశిక్షను సునీల్‌కుచ్కోరి హైకోర్టులో సవాల్‌చేసాడు. విచారణ అనంతరం హైకోర్టు సైతం నిందితుడికి మరణశిక్ష ఒక్కటే సరైన శిక్షగా దిగువకోర్టు శిక్షను ఖరారు చేసింది.

# అంగన్‌వాడీ కేంద్రాలకు నాణ్యమైన న్యూట్రిషన్ ఫుడ్ అందాలి

## ఫుడ్ కార్పొరేషన్, మహిళా శిశు సంక్షేమ శాఖలతో మంత్రి సీతక్క సమీక్ష



**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కేంద్రాలకు నాణ్యమైన న్యూట్రిషన్ ఫుడ్ అందాలని మంత్రి సీతక్క అధికారులకు సూచించారు. ఆహార తయారీ కేంద్రాల నుంచి అంగన్‌వాడీ కేంద్రాల వరకు చేరే వరకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని సూచించారు. మంగళవారం సచివాలయంలో తెలంగాణ ఫుడ్స్ కార్పోరేషన్ చైర్మన్ ఏఎం ఫహీం, మహిళా శిశు సంక్షేమ శాఖ డైరక్టర్ కాంతి వెస్లీతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణ ఫుడ్స్ తయారీ కేంద్రాల నుంచి అంగన్ వాడీ కేంద్రాల వరకు సకాలంలో జరగాలన్నారు. ఆలస్యంగా సరఫరా చేసే వారిపై చర్యలు ఉంటాయన్నారు. పిల్లలకు పోషకాహారం అందేలా మానిటరింగ్ ఉండాలన్నారు. అంగన్‌వాడీల్లో త్వరగా నర్సరీ స్కూళ్లను ప్రారంభిస్తున్నామన్నారు. అంగన్‌వాడీలకు సరఫరా అయ్యే నూనె, పప్పులు, బాలమృతం, ఆహారపదార్థాలు బాగుండాలన్నారు. నాణ్యత విషయంలో రాజీన పడవద్దన్నారు. ఎదిగే వయస్సులో చిన్నారులకు మంచి పోషకాలను అందించాలన్నారు. ధరల సవరణ కోసం కమిటీలు వేయాలని నిర్ణయించామన్నారు. ఫైనాన్స్ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ తెలంగాణ ఫుడ్స్ అధికారులతో త్రిమెన్ కమిటీ వేస్తున్నామన్నారు. టెండర్లు, సప్లై ఎంపికలో మరింత పారదర్శకత పెరగాలన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా తమ ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తుందన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలన్నారు. అంగన్ వాడీలకు అవసరమైన సరుకుల స్థానిక లక్ష్యతపై అధ్యయనం చేయాలన్నారు. తెలంగాణ ఫుడ్స్ కార్పోరేషన్ ద్వారా అంగన్‌వాడీలకు సరఫరా అవుతున్న ఆహార పదార్థాలు, నాణ్యత, పరిమాణం తదితర అంశాలపై ఆ శాఖ చైర్మన్ ఎంఎం ఫహీం నివేదించారు. నాణ్యతలో రాజీ లేకుండా తమ కార్పొరేషన్ నుంచి పోషకాలతో కూడి నాణ్యమైన వస్తువులను సరఫరా చేస్తున్నామన్నారు.

# జమైకా అభివృద్ధికి భారత్ బాసట



## ప్రధాని ఆండ్రూ హాల్నెస్‌తో ప్రధాని మోడీ భేటీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** జమైకా అభివృద్ధిలో భారత్ విశ్వసనీయ భాగస్వామిగా కొనసాగుతున్నదని అభివృద్ధి ప్రయాణంలో జమైకాకు తోడుగా నిలిచిందని ప్రధానిమోడీ పేర్కొన్నారు. జమైకా ప్రధానమంత్రి ఆండ్రూ హాల్నెస్ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ రెండుదేశాల ప్రజలమధ్య ప్రత్యక్ష సంబంధాలుండాలని ఆయన కోరారు. సుదీర్ఘకాలంగా జమైకా ప్రధాని హాల్నెస్ భారత్‌కు మంచి మిత్రుడని అనేక పర్యాయాలు కలిసామని భారత్‌తో సత్సంబంధాలను కొనసాగించేందుకు హాల్నెస్ ఎప్పుడూ చొరవ చూపించారని అన్నారు. ద్వైపాక్షిక సంబందాలను మరింతగా బలోపేతంచేసుకనేందుకు రెండుదేశాలు సమిష్టి కృషిచేస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య విలువలే పునాదులుగా రెండుదేశాలమధ్య సంబంధాలు పెంపొందినట్లు తెలిపారు. సంస్కృతి, క్రికెట్, కామన్‌వెల్త్, కారికామ్ అంటే కరిబియన్ కమ్యూనిటీ నాలుగు సీల అధారంగా జరిగాయని అన్నారు. జమైకా, భారత్‌లలో ద్వైపాక్షిక వాణిజ్యంకూడా పెరుగుతున్నదన్నారు. జమైకాలో భారత్ ఐటిఇసి, ఐసిసిఆర్ ఉపకారవేతనాలతో వృత్తినైపుణ్యం పెంపొందించేందుకు కృషిచేసిందన్నారు. విభిన్నరంగాల్లో పరస్పర సహకారంపై ఇరువురునేతలు చర్చలుజరిపారు. ఇక డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రా, చిన్నతరహా పరిశ్రమలు, బయో ఇంధనం, ఇన్నొవేషన్, విద్య, వ్యవసాయరంగాల్లో రెండుదేశాలమధ్య అవగాహన కుదిరింది. జమైకా మిలిటరీకి శిక్షణ ఇచ్చేందుకు భారత్ అంగీకరించింది. నేరాల కట్టడి, డ్రగ్ ట్రాఫికింగ్, ఉగ్రవాదంపై రెండుదేశాలు సంయుక్త కార్యాచరణ అమలుచేస్తాయన్నారు. జమైకాలో ఉన్న 70వేలమంది ప్రజలు ఇపుడు ఆదేశాన్ని తమ సొంత ఇల్లులా భావిస్తున్నారన్నారు. ప్రవాసభారతీయులపట్ల జమైకాప్రధాని చేపట్టిన చర్యలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. జమైకా దేశంలోకూడా భారతీయ సంస్కృతి ప్రతిబింబిస్తోందని, యోగా, బాలివుడ్, జానపద సంగీతం వంటివి అమలులో ఉన్నాయని, అలాగే జమైకా రెగ్గే, నృత్య విభాగాలు కూడా భారత్‌లో ఎంతో ప్రాచుర్యం పొందాయన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణలు రావాలన్న భారత్ వాదనతో జమైకా కూడా ఏకీభవిస్తోంది. ఢిల్లీలోజమైకా హైకమిషన్ ఉన్న రోడ్డును ఇకపై జమైకా మార్గ్ అని నామకరణం చేస్తామని, రెండుదేశాల మైత్రికి జమైకామార్గ్ నిదర్శనంగా ఉంటుందన్నారు. రెండుదేశాల మధ్య సత్సంబంధాలు పెరిగేందుకు క్రీడలు దోహదం చేస్తాయని, అందువల్ల క్రీడా లింక్‌ను కూడా పెంచుతామన్నారు. జమైకా క్రికెట్ దిగ్గజాలు కర్ట్‌నీ వాల్ష్, క్రిస్‌గేల్ వంటి క్రికెట్ యోధులను ఈసందర్భంగా ప్రస్తావించారు. ఉసేన్‌బోల్ట్ తరహా వేగంతో నేటి ద్వైపాక్షిక భేటీ జరిగిందని అన్నారు. భారత్ అందించిన ఆతిథ్యం, గౌరవానికి జమైకా ప్రధాని హాల్నెస్ కృతజ్ఞతలు తెలిపారు. రెండుశతాబ్దాలుగా జమైకా దేశ ఆరోగ్యం, విద్య ఐటి వాణిజ్యరంగాల్లో భారతీ యులు ఇతోధిక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.



# బిసి గురుకులాల్లో మంచి ఫలితాలు సాధించాలి

## జిల్లా అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకులాల్లో మంచి ఫలితాలను సాధించేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, కమిషనర్ మాయాదేవి, గురుకుల సొసైటీ కార్యదర్శి సైదులు, బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్య బట్టుతోపాటు ఇతర ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. బీసీ సంక్షేమ శాఖలోని క్షేత్రస్థాయిలో అధికారులు తమ పనితీరును మెరుగుపరుచుకోవాలన్నారు. గురుకులాల్లో మంచి ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. గురుకులాల్లో పరిశుభ్రత పాటించాలని, వసతి సౌకర్యాలు మెరుగ్గా ఉండేలా చూడాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఎంఎస్ఎంఈ–2024లో ఇతర వర్గాలకు ఇచ్చిన మాదిరి బీసీలకు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సంక్షేమ శాఖ విజ్ఞప్తి మేరకు ఎంఎస్ఎంఈ పాలసీలో మార్పులు చేసుకొని బీసీల అంశాలను చేర్చేందుకు సానుకూలంగా స్పందించడంతో.. మంగళవారం సచివాలయంలో ప్రభుత్వ సలహాదారు కే కేశవరావుతో కలిసి మేధావులు, విశ్రాంత ఐఏఎస్‌లు, బీసీ ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, పారిశ్రామికవేత్తలతో మేదోమథన సదస్సును నిర్వహించారు. రాష్ట్రంలో ప్రతి బీసీ కుటుంబం ఒక మైక్రో యూనిట్‌గా గుర్తించాలన్నారు.

# నల్లగొండపై విషం చిమ్ముతున్న బిఆర్ఎస్

## సీమాంధ్రులతో పోరాడినట్లు మూసీ వ్యతిరేకులతో పోరాటం

## ఆర్ అండ్ బి సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**హైదరాబాద్,అక్టోబరు 1,ప్రభాతవార్త:** మూసీ సుందరీకరణ మాత్రమే కాదు కోట్లమంది బ్రతుకులను కాలుష్యం నుంచి కాపాడే శుద్ధీకరణ చేస్తుంటే నల్లగొండపై బిఆర్ఎస్ విషం చిమ్మడానికి పూనుకొందని ఆర్అండ్‌బి సినిమాటోగ్రఫి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శించారు. మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ నేను ఇప్పుడు కాదు రెండు దశాబ్దాలుగా ఫ్లోరైడ్, మూసీ, శుద్ధీకరణ మీద పోరాటం చేస్తున్నానని తెలిపారు. ప్రధానితోపాటు కేంద్రంలోని మంత్రులను కలిసి మూసీ శుద్ధీకరణకు నిధులు కేటాయించాలని వినతులు ఇచ్చానని నేను తిరగని ఇళ్లు లేదు, నేను కేంద్రంలో కలవని నాయకుడు లేడని ఆయన గుర్తు చేశారు. నల్లగొండ ఫ్లోరైడ్ కష్టం చెప్పకొంటే తీరేది కాదు ఇక్కడ భూగర్భ జలాలు కాకుండా ఉపరిత జలాలు శుద్ధిచేసి వాడాలని ప్రపంచ ఆరోగ్యసంస్థ కేంద్రజలశక్తి సంస్థ చెప్పిందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నిర్లక్ష్యానికి గురైందని పదేళ్లలో తీవ్ర అన్యాయానికి గురైందని ఆయన ఆరోపించారు. మూసీ ఒకప్పుడు రంగారెడ్డి, హైదరాబాద్, నల్లగొండ జిల్లాలకుజీవనాడి కానీ ఇప్పుడు మూసి అంటే ఒక విషం మూసీ అంటే మురికి కూపం కాటేదాన్, పటాన్‌చెరువ, జీడిమెట్ల, కూకట్‌పల్లి, సనత్‌నగర్ అజమాబాద్ ఉప్పల్ మల్లాపూర్ నాచారం ఇండస్ట్రియల్ ఏరియాల నుంచి విష రసాయనాలు, హెచ్ఎండిఏ ఇళ్ల నుంచి వచ్చే మురికినీరు నేరుగా మూసిలో వదిలివేస్తున్నారని ఆయన తెలిపారు. 70వేల పుస్తకాలు చదివిన కెసిఆర్‌కు మూసీ నది కాలుష్యంపై తెలియదా అని ప్రశ్నించారు. రజాకర్లతో, సీమాంధ్రులతో పోరాడినట్లు ఇప్పుడు మూసిప్రక్షాళన వ్యతిరేకిస్తున్న బిఆర్ఎస్‌తో పోరాడాల్సి ఉంటుదని అన్నారు.

# మూసీ సుందరీకరణపై విషప్రచారం తగదు

## ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** మూసిసుందరీకరణపై ప్రతిపక్షాలు విషప్రచారం చేయడం తగదని మూసి నది 30వేల ఎకరాలకు ప్రత్యక్షంగా 60వేల ఎకరాలకు పరోక్షంగా సాగు నీరు అందిస్తుందని ఆ మురికి నీటితో పంటలు పండిస్తే మానవ ఆరోగ్యం పై ప్రభావం ఉంటుందని ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ మూసి నది నీరు కాలకూట విషంగా మారుతున్నాయని ఇది మానవ తప్పిదం స్వార్థ ప్రయోజనం కారణంగా జరుగుతోందని అన్నారు, పరిశ్రమల వ్యర్థ విషపూరిత రసాయనాలు, హాస్పిటళ్ళ వ్యర్థాలు డ్రైనేజి మురుగు నీరు చివరికి చెత్తచెదారాలు మాంస వ్యర్థాలు జంతు కళేభరాలు సర్వం ఇందులో డంపింగ్ చేస్తున్నారని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా 28వేల కట్టడాలు అక్రమంగా ఉన్నాయని వాటిని కూల్చివేయాలి దానికి మీడియా తో పాటు ప్రజలు సహకరించాలని చెప్పారు.2 డిసెంబర్ 2001 అటల్ బిహారీ వాజ్‌పాయి మూసినదికి 296కోట్లు ప్రారంభించారు. జాతీయ నదుల పరిరక్షణ పథకం కింద నీటి వనరులను శుద్ధిచేయడానికి ప్రారంభించారు.ఇది కొత్తపథకం కాదని ఆయన అన్నారు.

# 'గేమ్ చేంజర్' నుంచి రా మచ్చా మచ్చా.. సాంగ్

ఎట్టకేలకు అభిమానుల నిరీక్షణకు బ్రేక్ పడింది. మెగా ఫ్యాన్స్‌తో పాటు, సినీ లవర్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న చిత్రం గేమ్ చేంజర్ నుంచి సెకండ్ సాంగ్ రా మచ్చా మచ్చా.. సాంగ్ రిలీజైంది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం గేమ్ చేంజర్. అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తోన్న ఈ సినిమాలో కియారా అద్వాని హీరోయిన్. 2024 క్రిస్మస్ సందర్భంగా సినిమాను తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో విడుదల చేస్తున్నారు. రామ్ చరణ్ ఇంట్రడక్షన్ సాంగ్‌గా తెరకెక్కిన ఈ పాటను శంకర్ తనదైన మార్క్ చూపిస్తూ గ్రాండియర్‌గా తెరకెక్కించారు. రామ్ చరణ్ ఎనర్జిటిక్, స్టైలిష్ లుక్‌లో అలరించారు. ఇక గ్రేస్‌తో ఆయన వేసిన హుక్ స్టెప్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉంది. ఈ పాటలో ఏకంగా 1000కిపైగా జానపద కళాకారులు ఈ పాటలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌తో కలిసి డాన్స్ చేయడం విశేషం. ఆంధ్రప్రదేశ్‌లో సంస్కృతులను బేస్ చేసుకుని పాటను శంకర్ వినూత్నంగా తెరకెక్కించారు.



ఎపిలో గుసాడి, కొమ్ము కోయ, తప్పెట గుళ్ల వంటి జానపద నృత్యాలతో పాటు వెస్ట్ బెంగాల్‌కు చెందిన చౌ, ఒరిస్సాకు చెందిను గుమ్రా, రానప్ప, పైకా, దురువ వంటి వాటితో పాటు కర్ణాటకకు చెందిన హాలారి. ఒక్కలిగ, గౌరవర, కుణిత వంటి నృత్య రీతులను కూడా భాగం చేశారు శంకర్. గణేష్ ఆచార్య మాస్టర్ కొరియోగ్రఫీలో మ్యూజిక్ సెన్సేషన్ తమన్ సంగీత సారథ్యంలో పాటు రూపుదిద్దుకుంది. రామ్ చరణ్, కియారా అద్వానీ, గేమ్ ఛేంజర్‌లో అలరించడానికి రెడీఅయ్యారు. ఈ క్యూట్ పెయిర్ సందడిని సిల్వర్‌స్క్రీన్‌పై చూడాలనేఉత్సాహం అందరిలోనూ కనిపిస్తోంది. ఇయర్ ఎండింగ్‌లో క్రిస్మస్ సెలబ్రేషన్స్‌టు న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ గేమ్‌ఛేంజర్ రెడీఅంటోంది.

# 'కన్నప్ప' ఫస్ట్ లుక్ విడుదల

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి ప్రతీ వారం ఒక అప్‌డేట్ వస్తూనే ఉందన్న విషయం విదితమే. ఈక్రమంలోనే ఇప్పటి వరకు కన్నప్ప నుంచి రకరకాల పాత్రలు, వాటిని పోషించిన ఆర్టిస్టుల పోస్టర్లతో సందడి చేశారు. ఇక ఇప్పుడు ఈ చిత్రంలో నటించిన బ్రహ్మానందం, సప్తగిరి క్యారెక్టర్లను రివీల్‌చేశారు. బ్రహ్మానందం ఈ చిత్రంలో పిలక పాత్రను, సప్తగిరి గిలక పాత్రను పోషించారు. చేపకు ఈత, పులికి వేట, కోకిలకి పాట..నేర్పిన గుగ్గురువులు.. అడవికే పాఠాలు చెప్పడానికి వస్తే.. అంటూ ఈ గురువులిద్దరు పాత్రలను అందరికీ పరిచయం చేశారు. చూస్తుంటే వీరిద్దరి కామెడీ కన్నప్ప చిత్రానికి స్పెషల్ అట్రాక్షన్ కానున్నట్టుగా కనిపిస్తోంది. ఇప్పటి వరకు శరత్ కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్ రిషి, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా, అక్షయ్ కుమార్, తిన్నడు ఉపయోగించే గుర్రం టిక్కి, మారెమ్మ పాత్రకు సంబంధించిన నటి ఐశ్వర్య లుక్‌ను రిలీజ్ చేసిన విషయం విదితమే. అవా ఎంటర్‌టైన్‌మెంట్స్, 24 ఫ్రమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల పై



మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. డిసెంబర్‌లో ఈ సినిమా పాన్ ఇండియా వైడ్‌గా విడుదల కానుంది.




# 'మట్కా' సెకండ్ లుక్ విడుదల

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హైలీ యాంటిసిపేటెడ్ పీరియడ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మట్కా షూటింగ్ చివరి దశలో ఉంది. ప్రస్తుతం టీమ్ వరుణ్ తేజ్, ఫైటర్స్‌తో కూడిన చాలా కీలకమైన, ఇంటెన్స్ యాక్షన్ ఎపిసోడ్‌ను చిత్రీకరిస్తోంది. కరుణ కుమార్ దర్శకత్వంలో వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లపై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్న మట్కా వరుణ్ తేజ్‌కి మోస్ట్ హై బడ్జెట్ మూవీ. ప్రొడక్షన్ చివరి దశలో ఉండడంతో పాటు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా శరవేగంగా జరుగడంతో మట్కా మేకర్స్ సినిమా రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. ఈ చిత్రం కార్తీక పూర్ణిమకు ముందుగా నవంబర్ 14న థియేటర్లలోకి రానుంది. సినిమాకి



లాంగ్ వీకెండ్ అడ్వాంటేజ్ ఉంటుంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌తో అదరగొట్టిన మేకర్స్ సెకండ్ లుక్ రిలీజ్ చేశారు. వరుణ్ తేజ్ పోస్టర్‌లో రెట్రో అవతార్, సూట్‌లో సిగరెట్ కాలుస్తూ మెట్లపై నడుస్తున్న పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కరుణ కుమార్ పవర్ ఫుల్ స్క్రిప్ట్‌ను రాసారు. 1958, 1982 వరకు 24 సంవత్సరాల పాటు సాగే పీరియడ్ బ్యాక్‌డ్రాప్‌ని ఎంచుకున్నారు. వరుణ్ తేజ్‌ని నాలుగు డిఫరెంట్ అవతార్స్‌లో అద్భుతంగా చూపిస్తున్నారు. ఇప్పటికే ఫస్ట్ లుక్, వర్కింగ్ స్టిల్స్‌లో వరుణ్ తేజ్ వైవిధ్యమైన లుక్స్ అదరగొట్టాయి. వరుణ్ తేజ్ సరసన మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి జివిప్రకాష్ కుమార్ సంగీతం అందించగా, ఎ కిషోర్ కుమార్ సినిమాటోగ్రఫీ అందించారు. ఈ చిత్రానికి కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్.

# 'జీబ్రా' టీజర్ లాంచ్ ఈవెంట్

ట్యాలెంటెడ్ హీరో సత్య దేవ్, కన్నడ స్టార్ డాలీ ధనుంజయ మోస్ట్ ఎవైటెడ్ మల్టీ-స్టారర్ జీబ్రా. ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్లపై ఎస్ఎన్ రెడ్డి, ఎస్ పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్నారు. ఇటీవలే రిలీజ్ చేసిన మోషన్ పోస్టర్ మంచి రెస్పాన్స్ వచ్చింది. నేచురల్ స్టార్ నాని ఈ సినిమా టీజర్‌ను లాంచ్ చేశారు. టీజర్ జీబ్రా ప్రపంచంలోకి ఒక గ్లింప్స్ అందిస్తుంది. టీజర్‌లో బ్లాక్ హార్స్‌గా సత్య దేవ్ ఒక ఎంఎన్‌సిలో పనిచేసే వ్యక్తిగా పరిచమయ్యారు. వైట్ హార్స్‌గా ధనంజయ ఫెరోషియస్ క్యారెక్టర్‌లో కనిపించారు. సునీల్‌ని బ్యాడ్ గాయ్‌గా చూపించారు. సత్యరాజ్ వెరీ మ్యాడ్ మ్యాన్. వైఫై పాస్‌వర్డ్ చివరి ఎపిసోడ్ నవ్వులని పంచింది. టీజర్ డబ్బు, కార్లు, ఓడలు, విమానాలు, ఆవుతో సహా అనేక రకాల ఎలిమెంట్స్‌ని ప్రజెంట్ చేసింది. ఇవన్నీ కథనానికి కీలకంగా ఉంటాయి. ఈశ్వర్ కార్తీక్ కథను వినోదాత్మకంగా ఉంచుతూ డార్క్ బ్యాక్ డ్రాప్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేశారు. సత్యదేవ్,



ధనంజయ తమ విభిన్న పాత్రలలో అద్భుతమైన నటనను ప్రదర్శించారు. ప్రియా భవానీ శంకర్, సత్య అక్కల, జెన్నిఫర్ పిసినాటోతో పాటు మిగతా నటీనటులు టీజర్‌లో అలరించారు. రవి బస్రూర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ నెగేటివ్‌ని ఎంగేజింగ్‌గా ఉంచింది. సినిమాటోగ్రాఫర్ సత్య పొన్మార్ అందించిన విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. ప్రొడక్షన్ వాల్యూస్ అత్యున్నత స్థాయిలో ఉన్నాయి. ఎస్ శ్రీలక్ష్మి రెడ్డి సహ నిర్మాత. మీరాఖ్ డైలాగ్స్ రాస్తుండగా, అనిల్ క్రిష్ ఎడిటర్. మేకర్స్ ముందుగా అనౌన్స్ చేసినట్లుగా, జీబ్రా అక్టోబర్ 31న దీపావళి సందర్భంగా అన్ని దక్షిణ భారతీయ భాషలు, హిందీలో థియేటర్లలోకి వస్తుంది. టీజర్ లాంచ్ ఈవెంట్‌కు చీఫ్ గెస్ట్‌గా వచ్చిన రాక్ స్టాక్ మనోజ్ మంచు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఎస్.ఎన్.రెడ్డి నాకు మంచి శ్రేయోభిలాషి. అలాంటి మంచి వ్యక్తికి మంచి జరగాలనే కోరుకుంటాం. ఈ సినిమా కోసం భారీగా ఖర్చు చేసి, అందరూ ఎంతలా కష్టపడ్డారో నాకు తెలుసు. నా ఫేవరెట్ తమ్ముడు సత్యదేవ్ అన్నారు. హీరో సత్యదేవ్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. డైరెక్టర్ ఈశ్వర్ కార్తీక్ ఈ కథని జంగిల్, రాబిట్, లయన్ ఇలా క్యారెక్టర్స్‌తో చెప్పడం మొదలుపెట్టాడు. జింగిల్ బుక్ తీస్తున్నాడమో నా వాయిస్ కోసం వచ్చాడని అనుకున్నా. తర్వాత అసలు కథ చెప్పాడు. స్టోరీ అదిరిపోయింది. ఇంత అద్భుతమైన స్క్రిప్ట్ ఇచ్చిన ఈశ్వర్‌కి థాంక్ యూ.చాలా హ్యూజ్ కాస్టింగ్ ఉన్న సినిమా ఇది అన్నారు. హీరో డాలీ ధనంజయ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. సత్యదేవ్ ఈ కథ వినమని కాల్ చేశారు. ఈశ్వర్ మైసూర్ వచ్చి ఈ కథ చెప్పారు. చాలా నచ్చింది. వెరీ ఇంటెల్జెంట్ అండ్ సింపుల్ రైటింగ్. ఆడియన్స్ చాలా మంచి సినిమా చూడబోతున్నారు అన్నారు. యాక్టర్ సత్య రాజ్ మాట్లాడుతూ, మోహన్ బాబు నాకు మంచి స్నేహితులు. మనోజ్ ఈ వేడుకకు రావడం ఆనందంగా ఉంది.

# 'కమిటీ కుర్రోళ్లు' 50డేస్ సెలబ్రేషన్స్

నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్‌పై రూపొందిన చిత్రం కమిటీ కుర్రోళ్లు. సీనియర్ నటీనటులతో పాటు 11 మంది హీరోలు, నలుగురు హీరోయిన్స్‌ను తెలుగు సినిమాకు పరిచయంచేస్తూ మేకర్స్ చేసిన ఈ ప్రయత్నానికి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. ఆడియెన్స్, విమర్శకులతో పాటు సినీ సెలబ్రిటీ నుంచి అభినందనలు అందుకుని బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా కమిటీ కుర్రోళ్లు సినిమా 50డేస్ సెలబ్రేషన్స్ జరిగాయి. ఈ కార్యక్రమంలో నిర్మాతల్లో ఒకరైన ఫణి అడపాక మాట్లాడుతూ, కమిటీ కుర్రోళ్లు సినిమాకు వర్క్ చేసిన టీమ్ సభ్యులందరికీ ఈ సినిమా ప్రారంభమైన విజయం, ఇంకా గొప్ప విజయాలతో కొనసాగాలని కోరుకుంటున్నాను. మా డైరెక్టర్ యదు వంశీ తొలి సినిమాతో చాలా మంచి సక్సెస్‌ను సొంతం చేసుకున్నారు అన్నారు. చిత్ర దర్శకుడు యదు వంశీ మాట్లా డుతూ, ఈరోజుల్లో 50 రోజులు సినిమా పూర్తి చేసుకోవడం అనేది అరుదుగా జరుగుతుంటుంది. మా తొలి సినిమాకే ఇలా జరుగుతుందని అనుకోలేదు. మంచి సినిమా చేస్తుందనే నమ్మకంతో అడుగులేశాం. మా సినిమాలో వర్క్ చేసిన నటీనటులు, సాంకేతిక నిపుణులకు అభినందనలు అన్నారు. చిత్ర సమర్పకురాలు నిహారిక కొణిదెల మాట్లాడుతూ, కమిటీ కుర్రోళ్లు సక్సెస్‌లో భాగమైన అందరికీ థాంక్స్. ఈ క్షణాలను ఎప్పటికీ మరచిపోలేం. ఓ మంచి సినిమాను తీస్తున్నామని అనుకున్నాం. కానీ 50 డేస్ సక్సెస్‌ఫుల్ రన్ ఉంటుందని అనుకోలేదు. మంచి సినిమాను ఆడియెన్స్ చాలా పెద్ద సక్సెస్ చేశారు. మా సినిమాలో భాగమైన నటీనటులు, టెక్నీషియన్స్‌కు థాంక్స్. భవిష్యత్తులో మంచి కలిసి ఇంకా మరిన్ని సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. దిల్‌రాజు మాట్లాడుతూ, నాగబాబు ప్రొడ్యూస్ చేసిన రుద్ర వీణ చిత్రానికి ప్రేక్షకుడిని, గుడుంబా శంకర్ చిత్రానికి డిస్ట్రిబ్యూటర్‌ని. ఇప్పుడుఆయన కుమార్తె నిహారిక నిర్మించిన సినిమాకు ఆహ్వానం అందుకుని రావడం ఆనందంగా ఉంది అన్నారు. నాగబాబు మాట్లాడుతూ, కమిటీ కుర్రోళ్లు సక్సెస్‌లో భాగమైన టీమ్ అందరికీ అభినందనలు. ముందు ఈ



కథను ఏదైతే నెరేట్ చేశాడో దానికన్నా సినిమా ఇంకా చక్కగా తెరపై ప్రజెంట్ చేశాడు. సినిమాటోగ్రఫీ అద్భుతంగాఉంది. ఎడిటింగ్, మ్యూజిక్, విజయ్ ఫైట్స్ అన్నీ బావున్నాయి. సినిమాను చూశాను. డైరెక్టర్ యదు వంశీ సినిమాను అద్భుతంగా తెరకెక్కించాడు అన్నారు. కమిటీ కుర్రోళ్లు చిత్రంలో నటించిన నటీనటులు, సాంకేతిక నిపుణులందరికీ 50 డేస్ మెమొంటోని బహూకరించారు.

# 'శ్వాగ్' ఇంటిల్లిపాది చూడదగ్గ సినిమా

కింగ్ ఆఫ్ కంటెంట్ శ్రీవిష్ణు, ట్యాలెంటెడ్ డైరెక్టర్ హసిత్ గోలి అప్ కమింగ్ హిలేరియస్ ఎంటర్‌టైనర్ శ్వాగ్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై నిర్మాత టిజి విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో మీరా జాస్మిన్, దక్ష నాగర్కర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. శ్వాగ్ అక్టోబర్ 4న థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో శ్రీవిష్ణు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**శ్వాగ్ సినిమా గురించి, ఇందులో మీ రాజ్యం గురించి చెప్పండి?**

శ్వాగ్ అంటే శ్వాగనిక వంశానికి సుస్వాగతం. అంత పెద్ద టైటిల్‌ని పలకడానికి ఇబ్బందిగా ఉంటుందని షార్ట్‌గా శ్వాగ్ అని టైటిల్ పెట్టాం.

**రాజ రాజ చోర తర్వాత మీరు, హసిత్ గోలి, పీపుల్ మీడియా కలిసి సినిమా చేయాలన్నప్పుడు ఎలాంటి డిస్కర్షన్ జరిగింది?**

రాజ రాజ చేస్తున్నప్పుడు సెకండ్ సినిమా చేద్దామని ఫిక్స్‌అయ్యాం. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కూడా మీరు ఎప్పుడు ఫ్రీ అయితే అప్పుడు ప్రాజెక్ట్ చేసుకోమని చెప్పారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ మమ్మల్ని నమ్మి రాజ రాజ చోర సినిమా ఇచ్చింది.

**శ్వాగ్ టైటిల్‌లో డాగ్స్ కనిపిస్తాయి.. దాని గురించి చెప్పండి?**



హీరో శ్రీవిష్ణు

శ్వాగనిక వంశ రాజులు సింహాసనాలపై కూర్చున్నప్పుడు పక్కన డాగ్స్‌ని పెట్టుకుంటారు. డాగ్స్‌ని గుంపులు వేసుకొని వస్తుంటారు. అదొక సింబాలిక్‌గా టైటిల్‌లో పెట్టాం.

**ఇందులో మీకు కష్టమైన క్యారెక్టర్ ఏది?**

సింగ క్యారెక్టర్ కొంచెం ఈజీ అనిపించింది. మిగతా మూడు కష్టమైనవే. వాటి గెటప్, బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డిక్షన్ దేనికవే ప్రత్యేకం.

**శ్వాగ్‌లో నాలుగు తరాలని చూపించారు కదా? స్క్రీన్‌ప్లే ఎలా ఉంటుంది?**

ఒక కుటుంబం కథ చెప్పినప్పుడు స్క్రీన్‌ప్లే అందరికీ అర్ధమయ్యేలా ఉండాలి. ఎలాంటి కన్ఫ్యూజన్ ఉండకూడదు. శ్వాగ్‌లో స్క్రీన్‌ప్లే అందరికీ అర్ధవయ్యేలా చాలా ఎంగేజింగ్‌గా ఉంటుంది. సింపుల్‌గా ఉంటూనే చాలా కొత్తగా ఉంటుంది.

# 'ఏ హాట్ మ్యారేజ్' ప్రారంభం

కంటెంట్ ఈజ్ కింగ్‌గా నమ్ముతూ సినిమాలు తీస్తున్నారు నేటి యువ దర్శకులు. వినూత్నమైన కాన్సెప్ట్‌లతో, వైవిధ్యమైన సినిమాలు తీస్తూ అందరి చేత శభాష్ అనిపించుకుంటున్నారు. ఇప్పుడు ఈ కోవలోనే యువ దర్శకుడు పరమేష్ రేణుకుంట్ల ఓ విభిన్నమైన కాన్సెప్ట్‌తో ఓ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఐ హేట్ మ్యారేజ్ పేరుతో పరమేష్ రేణుకుంట్ల దర్శకత్వంలో ఆర్య సినిమా పతాకంపై ఎం.దయానంద్ నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రారంభోత్సవం హైదరాబాద్‌లో జరిగింది. సుగి విజయ్, జుప్సీ భద్ర హీరో హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం ముహూర్తపు



సన్నివేశానికి నిర్మాత శ్రీనివాస్ రాజు క్లాప్‌నివ్వగా, ప్రముఖ దర్శకుడు సుకుమార్ అన్నయ్య, రచయిత, నిర్మాత విజయ్‌కుమార్ కెమెరా స్విచ్ఛాన్ చేశారు. చిత్ర సంగీత దర్శకుడు వరికుప్పల యాదగిరి ముహుర్తపు సన్నివేశానికి గౌరవ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, నేటి యువతరంతో పాటు కుటుంబ ప్రేక్షకులు నచ్చే భావోద్వేగాలతో ఈ సినిమాను రూపొందిస్తున్నాం. యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా రూపొందనున్న ఈ చిత్రంలో అన్ని వర్గాల వారికి కావాల్సిన అంశాలు ఉన్నాయి. ముఖ్యంగా ఈ చిత్రంలో ఎంటర్‌టైన్‌మెంట్ అందరిని కడుపుబ్బ నవ్విస్తుంది అన్నారు. నిర్మాత మాట్లాడుతూ ఏకధాటిగా డిసెంబర్ వరకు జరిగే షెడ్యూల్‌తో చిత్రీకరణ పూర్తవుతుంది. రొటిన్‌కు భిన్నంగా ఓ కొత్త కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని ప్రేక్షకులకు అందించబోతున్నాం అని అన్నారు. సుగి విజయ్, జుప్సీ భద్ర, పృథ్వీ, ఆశ్రిత, లోహిత్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: విజయ్ .సి. కుమార్, సంగీతం: వరికుప్పల యాదగిరి, అడిషనల్ డైలాగ్స్: శ్రీనివాస్ తేజ, నిర్మాత: ఎం. దయానంద్, కథ-స్క్రీన్‌ప్లే-మాటలు-దర్శకత్వం: పరమేష్ రేణుకుంట్ల.

# 'రామ్ నగర్ బన్నీ' ప్రీ రిలీజ్ ఈవెంట్

ఆటిట్యూడ్ స్టార్ చంద్రహాస్ హీరోగా నటిస్తున్న సినిమా రామ్‌నగర్ బన్నీ. విస్మయశ్రీ, రిచా జోషి, అంబికా వాణి, రితూ మంత్ర హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని దివిజ ప్రభాకర్ సమర్పణలో మలయజ ప్రభాకర్. ప్రభాకర్ పొడకండ నిర్మిస్తున్నారు. శ్రీనివాస్ మహత్ దర్శకత్వం వహిస్తున్నారు. అక్టోబర్ 4వ తేదీన రామ్ నగర్ బన్నీ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫైట్ మాస్టర్ రాము మాట్లాడుతూ, రామ్ నగర్ బన్నీ సినిమాలో చంద్రహాస్ మంచి యాక్షన్ సీక్వెన్సులు చేశాడు. అతనిలో నేర్చుకోవాలనే తపన ఉంది. ఏదైనా స్టంట్ సరిగ్గా రాకుంటే నా వెంటపడి మరీ పర్ఫెక్ట్‌గా వచ్చేవరకు ట్రై చేసేవాడు. చంద్రహాస్ హీరోగా గొప్ప పేరు తెచ్చుకుంటాడు అన్నారు. లిరిక్ రైటర్‌సాగర్ మాట్లాడుతూ, ఓ రియాల్టీషో సందర్భంగా ప్రభాకర్‌ని కలిశాను. అప్పుడు చాలాసేపు మాట్లాడుకున్నాం. ఆ పరిచయంతో ఒకరోజు రామ్ నగర్ బన్నీ సినిమాకు పాట రాయమని అడిగారు. ఈ మూవీకి వర్క్ చేయడం మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. సినిమా పెద్ద హిట్ అయి, చంద్రహాస్‌కు మంచి పేరు తేవాలి అన్నారు. లిరిక్ రైటర్ సాగర్ మాట్లాడుతూ, ముద్దుబిడ్డ సీరియల్ టైమ్‌లో ప్రభాకర్ చంద్రహాస్‌ను, దివిజను భుజాలపై ఎత్తుకుని వచ్చేవారు. ఈ రోజు చంద్రహాస్ హీరోగా ఎదగడం సంతోషంగా ఉంది అన్నారు. డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ రామ్ నగర్ బన్నీ సినిమా మంచి కంటెంట్‌తో వస్తున్నట్లు టీజర్, ట్రైలర్‌తో తెలుస్తోంది. చంద్రహాస్ ప్రామిసింగ్‌గా, ఎనర్జిటిక్‌గా కనిపిస్తున్నాడు. బాగా పర్‌ఫార్మ్ చేస్తున్నాడు అన్నారు. నిర్మాత దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ, రామ్ నగర్ బన్నీ సినిమా ట్రైలర్ సాంగ్స్ బాగున్నాయి. చంద్రహాస్ ప్రామిసింగ్‌గా ఉన్నాడు. ప్రభాకర్ కంటే చంద్రహాస్ ఇంకా ఎక్కువ గుర్తింపు, పేరు తెచ్చుకోవాలి అన్నారు. నటుడు సలీమ్ ఫేకు మాట్లాడుతూ, రామ్ నగర్ బన్నీ సినిమాలో నేను గౌలిగూడ గణేష్ క్యారెక్టర్‌లో నటించాను. ఈ సినిమాలో నటిస్తున్నప్పుడు చంద్రహాస్‌ను అబ్సర్వ్ చేశాను. అతను ఫైట్స్, డ్యాన్సులతో మిమ్మల్ని ఆకట్టుకుంటాడు.



# బంగారు బతుకమ్మ ఉయ్యాలో..



తంగేడుతో తన్మయం..
గునుగుపూలతో గుండె సందడి
చామంతితో చప్పట్ల సవ్వడి
ముద్దబంతితో మురిపాలు
పారిజాత పరిమళాలు..
మల్లెలతో మధురిమలు
ఎన్నో ఇంకెన్నో పువ్వులతో
నడిమిట్ల తామర పువ్వులో
పసుపు ముద్ద గౌరమ్మగా!
పువ్వులన్ని కలకాలం వర్ధిల్లాలని
కథలు-కథలుగా ఆట పాటలతో
ఎలుగెత్తిన గొంతుకలు అంబరాన్ని
తాకేలా ఆరాధనతో పూజలు.. !
పువ్వులు వికసించాలంటే
చెరువులు తాజాగా ఉండాలని
ప్రకృతి పదిలంగా ఉంటేనే
భావితరాలకు భవిష్యత్తు అన్న
సత్యాన్ని బతుకమ్మతో ప్రపంచానికి
చాటి చెప్పడం మన తెలంగాణ
అదృష్టంగా ఈ బతుకమ్మ!
కట్టు, బొట్టు, పసుపు, పారాణి, పట్టు
వస్త్రాల ముస్తాబుతో మహిళలు
సంబరంగా జరుపుకునే పండగ
తెలంగాణ జరుపుకునే పండగ
తెలంగాణ సంప్రదాయాలను
మారుమోగించే పండగ మన బతుకమ్మ!

ఎంగిలిపూలతో మొదలై..
సద్దుల బతుకమ్మ దాకా ముచ్చటైన
ఈ తొమ్మిది రోజుల పండగలో
నువ్వుల, పిండిల నైవేద్యాలతో ఎత్తుకుని
ఊరేగి ఒక్కోచోట గుమిగూడి
ఒక్కేసి పువ్వేసి చందమామా..
లాలించి, బుజ్జగించి ఆటపాటలతో
ఆరాధించి, ఆనందించి ప్రకృతికి
నీరాజనం అందించే పండగ
మన తెలంగాణ బతుకమ్మ!

**- న్యాలకంటి నారాయణ**



# మంచి మార్గంలో నడవాలన్నదే ..

గాంధీ తన జీవితంలో స్వయంగా మరియు ఇతరుల వలన జరిగిన విషయాల అనుభవం నుండి తీసుకున్న నిర్ణయాలే ఎవరికి, ఎందుకూ కూడా భయపడకుండా ఉండడం 'తల్లి తండ్రులకి అబద్ధం చెప్పి మోసం చేయొద్దు అనుకోవడం. ఎప్పుడు నిజమే చెప్పాలి అని సత్య మార్గంలో నడవడం మరియు తన తోటి వారిని కూడా ప్రోత్సహించడం, సత్యము పలకడం కోసం ఏమైనా చేయవచ్చు అని హరిశ్చంద్ర నాటకం ద్వారా తీసుకున్న నిర్ణయం, ట్రైన్‌లో తనకు జరిగిన అన్యాయం ఇంకా ఎవరికి జరుగొద్దు అని 'సత్యగ్రహ్' ఉద్యమాన్ని మొదలు పెట్టడం.. ఇవన్నీ మోహన్ దాస్ కరంచంద్ గాంధీకి ఎవరు చెప్పలేరు తాను స్వయంగా తీసుకున్న నిర్ణయాలే.. మనం ఇప్పుడు ఇలా స్వాతంత్ర్యంగా జీవించడానికి కారణం. ఇప్పటికి తన మాటలు, మార్గాలు మనం అనుసరించేలా చేస్తున్నాయి. అందరు మంచి మార్గంలో నడవాలన్నదే గాంధీ కోరిక.

ఒకసారి గాంధీ యొక్క తరగతి గదికి ఎడ్యుకేషన్ ఆఫీసర్ వచ్చాడు. అపుడు ఇంగ్లీష్‌క్లాస్ జరుగుతుంది. ఆఫీసర్ నేను కొన్ని ఆంగ్ల పదాలు చెప్తాను వాటిని మీరు చూడకుండా రాయాలి అని చెప్పాడు. అక్కడే ఉన్న మాస్టారు ఆ మాట విని భయపడ్డాడు. ఏ విద్యార్థి అయినా తప్పుగా రాస్తే తన పరిస్థితి ఎలా అని..? ఆఫీసర్ కొన్ని పదాలు చెప్పాడు. ఒక్క గాంధీ తప్ప మిగతా అందరు కరెక్ట్‌గా రాసారు. అది చూసిన మాస్టారు గాంధీకి పక్క వారి దాంట్లో చూసి కాపీ చేయమని సైగలు చేసాడు. కానీ గాంధీ అలా చేయలేదు. క్లాస్ నుండి ఆఫీసర్ వెళ్లిపోయాక మాస్టారు గాంధీ దగ్గరికి వెళ్లి, నేను చెప్పాను కదా..! కాపీ చేసి రాయమని ఎందుకు చేయలేవు? అని కోపగించుకున్నాడు. అపుడు గాంధీ, సారీ మాస్టారు నేను కాపీ చేయలేను నేను ఎంతవరకు రాయగలనో అంతే రాస్తాను. అని చెప్పాడు. అంత చిన్న వయసులోనే గాంధీజీ పక్క వారి దాంట్లో చూసి కాపీ చేయమని సైగలు చేసాడు. కానీ గాంధీ అలా చేయలేదు. క్లాస్ నుంచి ఆఫీసర్ వెళ్లిపోయాక మాస్టారు గాంధీ దగ్గరికి వెళ్లి, నేను చెప్పాను కదా..! కాపీ చేసే రాయమని ఎందుకు చేయలేవు? అని కోపగించుకు న్నాడు. అపుడు గాంధీ, సారీ..! మాస్టారు నేను కాపీ చేయలేను నేను ఎంత వరకు రాయ గలనో అంతే రాస్తాను. అని చెప్పాడు. అంత చిన్న వయసు లోనే గాంధీజీ యొక్క నిజాయితీని చూసి మాస్టారు ఆశ్చర్య పోయాడు.

# ఆడపడుచుల పూల పండుగ



వర్షాకాలం వెళ్లిపోతూ చలికాలం తొలి రోజుల్లో చెరువులు, కాలువలు నీటితో నిండి ఉంటాయి. చెరువులు, కాలువలు నీటితో నిండి ఉంటాయి. చెరువుల్లో కలువలు, తామరలు విరబూసి, ప్రకృతి అంతా రంగురంగుల పూలతో అలంకరించినట్లు రమణీయంగా ఉంటుంది. ఆ సమయంలో వస్తుంది బతుకమ్మ పండుగ. బతుకమ్మను ఆడపడుచులు గౌరమ్మకు ప్రతిరూపంగా పూజిస్తారు. రకరకాల పూలతో పేర్చిన బతుకమ్మ చుట్టూ చేరి మహిళలు పాటలు పాడుతూ, ఆటలు కోలాటాలు ఆడుతుంటే ఎంతో కోలాహలంగా, ఆహ్లాదంగా ఉంటుంది.

బతుకమ్మ వేదికలు సప్తవర్ణశోభితంగా మారుతాయి.



పూలసంద్రాలవుతాయి. పూలకు ఎంతో రాజసం వస్తుంది. ఇది పూవులకు దక్కే గౌరవం. పూవులనే పూవులతో పూజించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ. ఊర్లన్నీ రంగులతో పరిచిన తివాచీల మాదిరిగా, భూదేవికి చేసిన గొప్ప అలంకరణగా చెప్పుకోవచ్చు. తెలంగాణ ప్రాంతంలో ఒకవైపు బతుకమ్మ పండుగ, ఆంధ్రప్రాంతంలో కనకదుర్గాదేవి ఆలయంలో నవరాత్రులు, దసరా ఉత్సవాలు అంగరంగవైభవంగా జరుపుతారు. తెలంగాణలో పండుగ సందర్భంగా ఇంటికి చేరే ఆడబిడ్డలతో కుటుంబాలు సందడిగా ఉంటాయి. మహాలయ అమావాస్య మొదలుకొని దుర్గాష్టమి వరకు బతుకమ్మ తొమ్మిదిరకాల పేర్లతో తొమ్మిది రకాల నైవేద్యాలు సమర్పించి కొలుస్తారు. అదేవిధంగా శుక్లపాడ్యమితో మొదలయ్యే నవరాత్రులు దశమితో పూర్తవుతాయి. ఆలయాలలో, వీధుల్లో అమ్మవారి విగ్రహాలు ఏర్పాటుచేసి పూజలు జరుపుతారు. వీటినే 'శరన్నవరాత్రులు' అంటారు. ఆశ్వయుజ మాసంలో వచ్చే అమావాస్యను ఎంగిలిపూల అమావాస్యగా, పితృ అమావాస్యగా పిలుస్తారు. బతుకమ్మకు సంబంధించి ఒక కథ వాడుకలో ఉంది. చోళదేశాన్ని ధర్మాంగదుడు అనే రాజు. అతని భార్య సత్యవతి. ఆమె నూరు నోములు నోచి నూరుగురు పుత్రుల్ని సంతానంగా పొందుతుంది సత్యవతి. కానీ వారంతా శత్రువుల చేతుల్లో చనిపోతారు. ఆ ఘోరాన్ని భరించలేని ఆ దంపతులు అరణ్యానికి వెళ్లి తపస్సు చేస్తారు. లక్ష్మీదేవి సాక్షాత్కరించి ఏం కావాలో కోరు కొమ్మంటుంది. లక్ష్మీదేవినే తమకు కూతురుగా జన్మించమని కోరతారు ఆ దంపతులు. వారి కోరిక మేరకు సత్యవతి గర్భంలో లక్ష్మీదేవి కూతురుగా జన్మిస్తుంది. వశిష్టాది మహర్షులు ఆ బాలికను 'బతుకమ్మ' అని దీవిస్తారు. ఆ తరువాత కాలంలో శ్రీహరి చక్రాంగదుడుగా వచ్చి ఆమెను వివాహం చేసుకుంటాడు. ఆ విధంగా బతుకమ్మ ప్రాచుర్యంలోకి వచ్చినట్లు చెబుతారు. బతుకమ్మను పేర్చడం ఒక కళ. ఒక పళ్లెంలో బీర ఆకులు పరిచి చుట్టూ తంగేడు పూలు పెట్టుకుంటూ మధ్యలో చిక్కుడు ఆకులు, గుమ్మడి ఆకులు నింపుతూ ఒక్కొక్క వరుస పేరుస్తూ శిఖరంలా వచ్చేంత వరకు పేర్చి పైన పసుపు ముద్దతో గౌరమ్మను చేసి పెడతారు. తొమ్మిదిరోజులపాటు జరిగే ఈ బతుకమ్మ వేడుక మొదటి రోజు అమావాస్యనాడు



చేసే బతుకమ్మను ఎంగిలిపూల బతుకమ్మ అంటారు. ఈ రోజున బతుకమ్మను గునుగుపూలు, బంతిపూలతో పేరుస్తారు. నైవేద్యంగా నువ్వుపిండి ప్రసాదం పెడతారు. రెండవరోజు తంగేడు, బంతి, అడవి గడ్డిపూలతో పేర్చి సప్పిడిపప్పు, బెల్లం, అటుకులు నివేదిస్తారు. మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మగా పిలుస్తారు. చామంతి, మందారం, సీతజడ, రామబాణం పూలతో పేర్చుతారు. ఈ రోజు నైవేద్యంగా పాలు, బెల్లం, ముద్దపప్పు పెడతారు. నాలుగవరోజు నానబియ్యం బతుకమ్మగా పిలుస్తారు. ఈ రోజున తంగేడు, గునుగు, తామరపూలతో పేరుస్తారు. ఇక నైవేద్యంగా నానబియ్యం, పాలు నివేదిస్తారు. అయిదో రోజు అట్ల బతుకమ్మ అంటారు. ఈ రోజున బతుకమ్మను తంగేడు, గునుగు, చామంతి, మందారపూలతో పేరుస్తారు. నైవేద్యంగా అట్లు, దోశలు పెడతారు. ఆరోరోజు అలిగిన బతుకమ్మ. ఈ రోజు బతుకమ్మ పేర్చరు. ఏడవరోజు వేపకాయల బతుకమ్మగా పిలుస్తారు. ఈ రోజు బతుకమ్మను తంగేడు, గునుగు, చామంతి, గులాబీ పూలతో పేరుస్తారు. బియ్యంపిండితో వేపకాయలు చేసి నైవేద్యంగా పెడతారు. ఎనిమిదోరోజు వెన్నముద్దల బతుకమ్మ. తంగేడు, గునుగు, చామంతి, బంతిపూలతో పేర్చి నైవేద్యంగా నువ్వులు, నెయ్యి, వెన్న, బెల్లం సమర్పిస్తారు. తొమ్మిదోరోజు చివరిరోజు సద్దుల బతుకమ్మ. ఎంతో వైభవంగా చేస్తారు. వీలైనంత ఎత్తుగా బతుకమ్మను పేర్చి రకరకాల వంటకాలతో నైవేద్యాలు పెట్టి అంతా కలిసి ఆటపాటలతో సంబరంగా పండుగను జరుపుకుంటారు.

**డా॥ పులివర్తి కృష్ణమూర్తి**

# చిట్టి రైతులు సాగు చేస్తున్నారు !



పప్పులు, కూర గాయలు, పండ్లు ఎక్కడి నుంచి వస్తాయని పిల్లల్ని అడగండి! చాలామంది సమాధానం 'దుకాణం నుంచి' అనే వస్తోంది. నష్టాలు వస్తున్నాయని ఇప్పటికే చాలామంది వ్యవసాయాన్ని వదిలేస్తున్నారు. ఇలాగైతే రాబోయ్యే తరాల భవిష్యత్తేంటి? ఇదే ఆలోచించారు మాయా గణేష్. అందుకే బుజ్జి రైతులను తయారుచేస్తున్నారామె. ఎలాగంటే.. మాయా గణేష్‌కి పర్యావరణంపై ప్రేమెక్కువ. సంబంధిత చదువులే చదవాలనుకుంటే ఇంట్లోవాళ్లు ఒప్పుకోలేదు. దీంతో ఎంబిఎలో చేరాల్సి వచ్చింది. ఆపై కార్పొరేట్ కొలువులో కుదురుకున్నారు. ఈమెది చెన్నై. సంపాదన బాగున్నా.. ఏదో అసంతృప్తి. అప్పుడు వాళ్లమ్మ 'ఓసారి నీకు నచ్చింది ప్రయత్నించు. ఉద్యోగానుభవం ఉంది కాబట్టి, అక్కడ విఫలమైనా తిరిగి ఉద్యోగం చేసుకోవచ్చు. అని సలహానిచ్చారు. ఆ ప్రోత్సాహంతో ఉద్యోగం నుంచి విరామం తీసుకుని యుకెలో ఎన్విరాన్ మెంట్ అండ్ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్‌లో మాస్టర్స్ చేశారు. అక్కడ ప్రభుత్వ స్థలాల్లో స్థానికులు ఇంటి అవసరాలకు పంటలు పండించుకోవడం ఆమెను ఆకర్షించింది. భారత్‌కి తిరిగొచ్చాక ఇక్కడా కొద్దపాటి స్థలాల్లో సాగు ప్రారంభించారు. కానీ యువత వ్యవసాయానికి దూరమవడం, అరుదైన వంగడాలు కనుమరుగవ్వడం ఆమెను బాధించింది. రాబోయే తరాల భవిష్యత్తేంటని ఆందోళ కలిగింది. అప్పుడే 'పిల్లలకే వ్యవసాయం పరిచయం చేస్తే' అన్న ఆలోచన వచ్చింది. తెలిసిన వారి సాయంతో 2018లో ఒక పాఠశాలలో 'స్కూల్ గార్డెన్' ప్రారంభించింది. ఒకవైపు కంపోస్ట్, మరోవైపు తను సేకరించిన వంగడాలతో సేంద్రియన సాగు మొదలు పెట్టింది. పనులన్నీ పిల్లలే చేస్తారు. భిన్నరకాల కాయగూరలు, ఆకుకూరలు, పత్తి వంటివి పండిస్తున్నారు. వీటిని స్కూల్ కమ్యూనిటీలో అమ్ముతారు. వచ్చిన ఆదాయాన్ని పరికరాలు సమకూర్చుకోవడానికీ, సాగుకు పెట్టుబడిగానూ ఉపయోగిస్తున్నారు.



ఒక ఎకరం స్థలంలో 30 రకాల పంటలు వేయిస్తాం. ప్రతి ఒక్కరితో సాగుకు సంబంధించి అన్ని పనులూ చేయిస్తాం. ఇప్పుడు వాళ్ల ప్లేట్‌లోకి ఎంత కష్టపడితే ఆహారం వస్తుందో వాళ్లకి తెలుసు. తొలిరోజుల్లో ఏడో తరగతి, ఆపై క్లాసుల వారితో సాగు చేయించేవాళ్లం. ఇప్పుడు ఒకటో తరగతి నుంచీ అనుమతిస్తున్నాం. కేవలం సాగు విషయాలే కాదు.. నలుగురితో కలిసి పనిచేయడం, వాతావరణ ప్రాధాన్యం వంటివెన్నో విషయాలు తెలుస్తాయి. అంటోన్న మాయ ప్రయత్నాన్ని అభినందించాల్సిందే కదూ!

**చెలి చిట్కా**

ఓ రాత్రంతా కమలా, బత్తాయి పళ్ళతొక్కలు నీటిలో నాన వేసి ఆ నీటితో స్నానం చేస్తే ఘుమఘుమ లాడుతూ ఒళ్ళు మిల మిలా మెరుస్తుంది.

# మూడ్ బాలేదా? ఇలా చేయండి..




మన మనసు రోజూ ఒకేలా ఉండదు. ఒక రోజు ఉత్సాహంగా మొదలై పనులన్నీ చకచకా పూర్తి చేస్తే.. మరో రోజు డల్‌గా ప్రారంభమై..దాని ప్రభావం చేసే పనిపై, ఉత్పాదకతపై పడుతుంది. ఇందుకు వ్యక్తిగతంగా, వృత్తిపరంగానే కాదు ఇతర విషయాలూ కారణం కావచ్చు. ఏదేమైనా రోజు ప్రారంభంలోనే మనసు బాగోకపోవడం వల్ల ప్రతికూల ఆలోచనలు ఆవహిస్తాయి. పని పైనా దృష్టి పెట్టలేం. కాబట్టి ఇలాంటప్పుడు మూడ్‌ని తిరిగి సెట్ చేసుకోవాలంవటేకొన్ని చిట్కాలు పాటించాలంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం..

**ప్రకృతికి దగ్గరగా...** మనసు బాగోకపోయినా.. సమయానికి పని పూర్తి చేయాలని బలవంతంగా డెస్క్‌కే పరిమితమవుతుంటారు చాలామంది.నిజానికి దీనివల్ల పని ముందుకు కదలకపోగా.. మనసుపై మరింత ఒత్తిడి పడుతుంది. ఇలా పైపైన చేసే పని ద్వారా ఆశించిన ఉత్పాదకతనూ పొందలేం. కాబట్టి ఇలాంటప్పుడు పని నుంచి కాస్త విరామం తీసుకొని ప్రకృతితో గడపమంటున్నారునిపుణులు. మనసు బాగోకపోయినప్పుడు పది నిమిషాలు ప్రకృతితో మమేకమైతే ఒత్తిళ్లన్నీ మాయమై..తిరిగి పునరుత్తేజితం కావచ్చని ఓ అధ్యయనంలో కూడా తేలింది. కాబట్టి మూడ్‌ని తిరిగి సెట్ చేసుకోవడానికి ఈ చిట్కా పాటించవచ్చు.ఒకవేళ పచ్చటి ప్రకృతి తమ చుట్టూ లేతనుకఉంటే.. ఆఫీస్‌లో మీకు నచ్చిన ప్రదేశం అంటూ ఒకటి ఉండే ఉంటుంది. కాబట్టి కాసేపు అక్కడ గడిపినా సమాన ఫలితాన్ని పొందచ్చంటున్నారు నిపుణులు. మీ బాస్ ఒప్పుకుంటే ఆ రోజంతా అక్కడే కూర్చొని పనిచేయచ్చు.

**సరిగ్గా నిద్రపోయారా? ..** వృత్తిరీత్యా ఇప్పుడు చాలా సమయం కంప్యూటర్, ల్యాప్‌టాప్ ముందు గడపాల్సి వస్తోంది.అయితే దాన్నుంచివెలువడే బ్లూ లైట్ మన శరీరంలో మెలటోనిన్ అనే హార్మోన్ విడుదలను నియంత్రిస్తుంది. మనల్ని సుఖనిద్రకు ప్రేరేపించే హార్మోన్ ఇది. ఈ హార్మోన్ స్థాయులు తగ్గడం వల్ల రాత్రుళ్లు సరిగ్గా నిద్ర పోక.. దాని ప్రభావం మరుసటి రోజు పనిపై పడుతుంది. కాబట్టి.. పని వేళల్లో కాకుండా మిగతా సమయాల్లో ఇలాంటి గ్యాడ్జెట్లను పూర్తిగా పక్కన పెట్టమని చెబుతున్నారు నిపుణులు. ఈ క్రమంలో ఇంట్లో వాళ్లతో, స్నేహితులతో సమయం గడపడం.. అభిరుచులపై దృష్టి సారించడం వల్ల మనసు మరింత ఉత్తేజితం అవుతుంది. అలాగే ఖాళీ సమయాల్లో వ్యాయామానికి సమయం కేటాయించినా శరీరంలో హ్యాపీ హార్మోన్ల స్థాయుల్ని పెంచుకోవచ్చు.

**వారితో మాట కలిపితే..** ఉదయం ఉత్సాహంగా పని ప్రారంభించినా.. ఉన్నట్లుండి మధ్యలో మూడ్ పాడవడం, పనిపై ఆసక్తి తగ్గిపోవడం..వంటివి మనలో చాలా మందికి అనుభవమే! ఇలాంటప్పుడు ఒక్కోసారి ఇంటికెళ్లిపోవాలనిపిస్తుంటుంది. కానీ దానివల్ల ఆరోజు మనం పూర్తిచేయాల్సి న పనిలో మధ్యలోనే ఆగిపోతుంది. కాబట్టి ఇలాంటప్పుడు



సానుకూల దృక్పథం నింపే వ్యక్తులతో మాట కలపడం మంచిదంటున్నారు నిపుణులు. మనం పనిచేసే బృందంలో మనతో స్నేహంగా, పాజిటివ్‌గాద మాట్లాడే సహోద్యోగి ఎవరో ఒకరు ఉండే ఉంటారు. వారితో కాసేపు మాట్లాడి చూడండి. వీలైతే మీ సమస్యను వారితో పంచుకోండి. వారిచ్చే సలహాలు మీ సమస్యకు పరిష్కారం చూపడమే కాదు. మీ మనసును పునరుత్తేజితం చేస్తాయి.

ఇక ఆపై తిరిగి పని మొదలుపెడితే.. ఇక మీకు తిరుగే ఉండదు.

**పనే జీవితం కాకూడదు!** మన జీవితం ఎన్నో అంశాలతో ముడిపడి ఉంటుంది. అందులోపని కూడా ఒకటి. అయితే కొంతమంది పనే జీవితం భావిస్తారు. సమయమంతా దానికే కేటాయిస్తారు. ఆఫీస్ వేళలు ముగిసినా, ఆ రోజు పని పూర్తైనా.. ఇంకా అదే వాతావరణంలో గడపడం, అదనపు పని స్వీకరించడం వంటివి చేస్తుంఆరు. ఆ ఆసక్తి మొదట్లో కొంతవరకు ఆహ్లాదాన్ని పంచినా కొన్నాళ్లకు మనకు తెలియకుండానే మనలో ఒత్తిడి, ఆందోళనలకు కారణమవుతుందంటున్నారు నిపుణులు. దీనివల్ల కూడా రోజంతా మనసుపై ప్రతికూల ప్రభావం పడుతుందింటు న్నారు. కాబట్టి పనికే అంకితమవకుండా. కాసేపు కుటుంబ సభ్యులతో కాలక్షేపం చేయడం, ఇంకా సమయం మిగిలితే మీకు ఆసక్తి ఉన్న అంశాలపై దృష్టి సారించడం వల్ల మనసు పునరుత్తేజితమవుతుంది. ఇటు కంటి పైనా ప్రతికూల ప్రభావం పసడకుండా జాగ్రత్తపడచ్చు.

# షాంపూలో ఇవీ కలపొచ్చట !

షాంపూను నేరుగా కాకుండా కొన్ని నీళ్లలో కలుపుకొని తలస్నానం చేయడం మనకు తెలిసిందే. అయితే కేవలం నీటిలోనే కాకుండా కొన్ని పదార్థాలనూ షాంపూలో కలుపుకొని తలస్నానం చేయచ్చంటున్నారు నిపుణులు. ఫలితంగా జుట్టు ఆరోగ్యం మెరుగుపడు తుందంటున్నారు.



1. రోజ్‌వాటర్‌లో షాంపూను కలిపి తలస్నానం చేస్తేకుదుళ్లలో దురద, అలర్జీ, ఇన్ఫెక్షన్.. వంటివి దూరమవుతాయి. అంతేకాదు.. జుట్టు మెత్తగా, పట్టుకుచ్చులా మెరుస్తుంది.
2. షాంపూలో కాస్త ఎసెన్షియల్ ఆయిల్ కలిపి చూడండి. ఇలా చేయడం వల్ల జుట్టు రాలడం తగ్గి మరింత ఒత్తుగా పెరుగుతుంది.
3. జుట్టు నిర్జీవంగా కనిపిస్తుంటే.. షాంపూలో నిమ్మరసం కలిపి చూడండి. వెంట్రుకలు నిగనిగలాడుతూ పట్టుకుచ్చులా మెరుస్తాయి.
4. షాంపూలో కాస్త తేనె కలిపితే జుట్టు పొడిబారకుండా తేమను సంతరించుకుంటుంది. తేనె కుదుళ్లను ఆరోగ్యంగా మారుస్తుంది.



# కడుపురబ్బరం బాధిస్తుంటే..



కొన్ని రకాల పదార్థాలు తీసుకున్నప్పుడు కడుపుబ్బరంగా అనిపిస్తుంది. చాలా అసౌకర్యంగా ఉంటుంది. మలబద్ధకం, గ్యాస్ట్రిక్ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నప్పుడు, కొన్నిసార్లు నెలసరి సమయంలో కూడా ఇలా అనిపించడం సహజం. అయితే కొన్ని జాగ్రత్తలు పాటించడం ద్వారా ఈ సమస్య నుంచి ఉపశ మనం పొందచ్చంటున్నారు నిపుణులు.

✦ తక్కువ ఆహారం ఎక్కువసార్లు తినడం వల్ల కడుపుబ్బరం రాకుండా జాగ్రత్తపడచ్చు.

✦ శరీరంలో సోడియం స్థాయులు పెరిగినా, డీ హైడ్రేషన్‌కి గురైనా, టీ-కాఫీలు ఎక్కువగా తాగినా కడుపుబ్బరం బారిన పడే అవకాశాలెక్కువ. కాబట్టి నీళ్ల ఎక్కువగా తాగడం (గోరువెచ్చటి నీళ్లైతే మరీ మంచిది), వంటకాల్లో ఉప్పు తగ్గించడం మంచిదంటున్నారు నిపుణులు.

✦ కొన్ని రకాల శీతల పానీయాలు తాగినప్పుడు కూడా కడుపు ఉబ్బరానికి గురవుతుంది. కాబట్టి వీటికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. ఒకవేళ తాగాలని పిస్తే మితంగా తీసుకోవాలి.

✦ కొంతమంది పాస్తా, వైట్ బ్రెడ్ వంటివి తీసుకున్నప్పుడు కూడా కడుపుబ్బరానికి గురవుతుంటారు. కాబట్టి ఈ పదార్థాల్ని మితంగా తీసుకోవడం మంచిది.

✦ స్మూతీస్, పండ్ల రసాలు తాగేటప్పుడు స్ట్రా ఉపయో గించ కుండా.. నేరుగా గ్లాస్‌తోనే తాగడం మంచిదంటు న్నారు నిపుణులు. తద్వారా గాలి కడుపులోకి చేరకుండా ఉబ్బరం రాకుండా జాగ్రత్తపడచ్చంటున్నారు.

✦. కడుపుబ్బరం నుంచి ఉపశమనం పొందడానికి ఈ చిట్కాలు కొంతవరకు ఉపయోగిస్తాయి. అయితే ఈ సమస్య ఎప్పుడో ఒకసారి కాకుండా పదే పదే తలెత్తితే మాత్రం అశ్రద్ధ చేయకుండా డాక్టర్‌ని సంప్రదించడం మంచిదని చెబుతు న్నారు నిపుణులు. తద్వారా ఇతర అనారోగ్యాల బారిన పడే ప్రమాదం తప్పుతుందంటున్నారు.




## మురుగప్ప గోల్డ్ కప్ హాకీ విజేతగా ఇండియన్‌నరైల్వేస్

**ఢిల్లీ:** భారత్‌లో అతి పురాతన హాకీ టోర్నమెంట్‌లలో ఒకటైన ఎంసీసీ-మురుగప్ప గోల్డ్ కప్ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇండియన్ రైల్వేస్ జట్టు టైటిల్ విజేతగా నిలిచింది. ఫైనల్లో రైల్వేస్ జట్టు 5-3 గోల్స్ తేడాతో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ జట్టుపై ఘన విజయం సాధించింది. 1901లో తొలిసారి మొదలైన ఈ టోర్నీ ఇప్పటి వరూ 95 సార్లు జరిగింది. ఈ నేపథ్యంలో జరిగిన తదుపరి టోర్నమెంట్‌లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో ఇండియన్ రైల్వేస్ తరపున యువరాజ్ వాల్మీకి 18వ, 58వ నిముషంలో రెండు గోల్స్ చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోసించాడు. ముందుగా గుర్‌సామిబ్‌జిత్ సింగ్ 7వ నిముషంలో పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలచి జట్టుకు శుభారంభమిచ్చాడు. రెండు నిముషాల వ్యవధిలోనే సిమ్రన్‌జ్యోత్ సింగ్ 9వ నిముషంలో ఫీల్డ్ గోల్ చేసి రైల్వేస్ ఆధిక్యాన్ని డబుల్ చేశాడు. తర్వాత కాసేపటికి యువరాజ్ చేసిన గోల్‌తో 3-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఎట్టకేలకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌కు చెందిన ఆటగాడు తల్విందర్ సింగ్ 23వ నిముషంలో చేసిన గోల్‌తో జట్టు కాతా తెరిచింది. ఆరు నిముసాల వ్యవధిలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను గుజిందర్ సింగ్ మలచడంతో రెండు క్వార్టర్లు ముగిసే సరికి ఇండియన్‌నఆయిల్ కార్పొరేషన్ 2-3తో ఇండియన్ రైల్వేస్ ఆధిక్యానికి గండికొట్టింది. అయితే మూడో క్వార్టర్ మొదలైన కాసేపటికే ముకుల్ శర్మ 35వ నిముషంలోను, చివరి క్వార్టర్‌లో యువరాజ్ చేసిన గోల్స్‌తో రైల్వేస్‌కు విజయం ఖాయమైంది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ తరపున రాజ్‌బిర్ సింగ్ 58వ నిముషంలో గోల్ చేసినా లభాం లేకపోయింది.

## వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో.. భారత్‌కు మరో 2 కాంస్యాలు



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ (ఐఎస్ఎస్ఎఫ్) జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో భారత్ యువ షూటర్లు పత కాల మోత మోగిస్తున్నారు. ఈ ఛాంపియన్‌షిప్ షూటింగ్ పోటీల్లో మంగళవారం భారత్‌కు మరో రెండు కాంస్య పతకాలు దక్కాయి. ఇప్పటికే జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో భారత్ యువ షూటర్లు 2 స్వర్ణ పతకాలు, ఒక కాంస్య పతకాన్ని గెలిచింది. తాజాగా మరో 2 కాంస్య పతకాలు భారత్ ఖాతలో జమ అయ్యాయి. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత్ యువ షూటర్లు గౌతమి భానోత్, అజయ్ మాలిక్ మూడో స్థానంలో నిలవడంతో వారు కాంస్య పతకాలను సంపాదించారు.

## ఆస్ట్రేలియా అండర్ 19ను మెరుగ్గా ఆరంభించిన ఇండియా

ఢిల్లీ: ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో తొలి అనధికారిక టెస్టును ఇండియా అండర్-19 టీమ్ మెరుగ్గా ఆరంభించింది. చెన్నైలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో 13 ఏండ్ల ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ 47 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్సర్లతో 81 పరుగులు చేశాడు. దీనికి తోడు బౌలర్లు మహ్మద్ ఇనాన్ 3/48, సమర్థ్ నాగరాజ్ 3/49తో సత్తా చాటారు. టాస్ నెగ్గి బ్యాటింగ్‌కు వచ్చిన ఆస్ట్రేలియా 71.4 ఓవర్లలో 293 పరుగులు స్కోరుకే ఆలౌట్ అయింది. ఐడన్ ఒకొనో 61 పరుగులు, రిలీ కింగ్‌సెల్ 53 పరుగులు, క్రిస్టియన్ హోవె 48 పరుగులతో రాణించారు. తర్వాత బ్యాటింగ్‌కు ఇండియా 14 ఓవర్లలో 103 పరుగుల స్కోరుతో తొలి రోజు ఆటను ముగించింది. సూర్యవంశీతో పాటు, విహాన్ మల్హోత్ర బ్యాటింగ్‌లో 21 పరుగులతో క్రీజులో ఉన్నాడు.

# టెస్టు సిరీస్ భారత్ కైవసం

## 2-0తో క్లీన్‌స్వీప్

## బంగ్లాదేశ్‌పై 7 వికెట్ల తేడాతో ఘన విజయం




ఆట

**ఢిల్లీ:** బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో టెస్టులో టీమిండియా ఘన విజయం సాధించింది. 7 వికెట్ల తేడాతో పర్యాటక జట్టుపై జయభేరి మోగించింది. తద్వారా మంగళవారం జరిగిన రెండు మ్యాచ్ టెస్టు సిరీస్‌తో 2-0 తేడాతో క్లీన్‌స్వీప్ చేసింది. ఫలితంగా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో భారత్ జట్టు అగ్రస్థానాన్ని మరింత పదిలపరచుకుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2023-25 సీజనులో భాగంగా టీమిండియా స్వదేశంలో బంగ్లాదేశ్‌తో రెండు టెస్టులు ఆడింది. చెన్నై మ్యాచ్‌లో 280 పరుగులతో బంగ్లాను మొదటి టెస్టులో మట్టికరిపించి శుభారంభం అందుకున్న టీమిండియాను, ఐదు రోజుల పాటు జరగాల్సిన రెండో టెస్టుకు కాన్పూర్‌లో వరుణుడు వెంటాడాడు. వర్షం కారణంగా కాన్పూర్‌లోని గ్రీన్ పార్క్ స్టేడియంతో తొలిరోజు కేవలం 35 ఓవర్లలో ఆట సాగగా, రెండు, మూడో రోజు ఒక్క బంతి కూడా పడకుండానే రెండు మ్యాచ్‌లు రద్దయ్యాయి. ఈ నేపథ్యంలో భారత్-బంగ్లా రెండో టెస్టు డ్రాగా ముగిసిపోతుందనుకునే సమయంలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఆ అంచనాలను తల్లకిందులు చేస్తూ టీమిండియా బజ్‌బాల్ క్రికెట్‌ను తలదన్నే పార్ములాతో అద్భుతం చేసింది. వర్షం లేకపోవడం, మైదానం పొడిగా ఉండటంతో నాలుగో రోజును పూర్తిగా సద్వినియోగం చేసుకుంది. కాగా బాంగ్లాదేశ్ సోమవారం తమ తొలి ఇన్నింగ్స్ స్కోరు 107/3ను మొదలుపెట్టగా, ఆది నుంచే భారత్ బౌలర్లు విజృంభించారు. బంగ్లాను 233 పరుగులకే ఆలౌట్ చేశారు. భారత్ యువ పేసర్ ఆకాశ్ దీప్ బాంగ్లా ఓపెనర్లను ఔట్ చేయగా, పేస్ దళ నాయకుడు జస్‌ప్రీత్ బుమ్రా 3 వికెట్లు, మహ్మద్ సిరాజ్ 2 వికెట్లు కూల్చారు. స్పిన్నర్లు రవిచంద్రన్ అశ్విన్ 2 వికెట్లు, రవీంద్ర జడేజా 1 వికెట్‌ను దక్కించుకున్నారు. ఇక ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన రోహిత్ సేన ఆకాశమే హద్దుగా బంగ్లా బౌలింగ్‌ను చితకొట్టింది. సమయం లేదు మిత్రమా అన్నట్లుగా బజ్‌బాల్ క్రికెట్‌కే వణుకు పుట్టించే వేగంతో 50, 100, 200 పరుగుల మైలురాళ్లను దాటింది. వచ్చిన ప్రతీ బ్యాటరూ దూకుడుగా ఆడుతూ ప్రత్యర్థి జట్టు బౌలర్లపై వత్తిడి పెంచి వీలనైనన్ని పరుగులు పిండుకున్నారు. ఈ క్రమంలో 34.4 ఓవర్లలోనే 9 వికెట్లు నష్టానికి టీమిండియా 285 పరుగులు ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. బంగ్లాదేశ్ మీద 52 పరుగుల ఆధిక్యత సంపాదించింది. ఈ క్రమంలో బంగ్లా నాలుగో రోజే తమ రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టి సోమవారం నాటి ఆట పూర్తయ్యే సరికి రెండు వికెట్ల నష్టానికి 26 పరుగులు చేసింది. ఇక ఆఖరి రోజు ఆలస్యానికి తావిస్తే మొదటికే మోసం వస్తుందని భావించిన టీమిండియా ఆది నుంచే వికెట్ల వేట మొదలుపెట్టింది. నైట్ వాచ్‌మన్ మొమినుల్ హక్ 2 వికెట్లు తీసి శుభారంభం అందించగా, క్రీజులో పాతుకుపోయిన ఓపెనర్ షాద్‌మన్ ఇస్లాం 50 పరుగులు చేసే టప్పటికి ఆకాశ్ దీప్ పెవిలియన్‌కు పంపాడు. ప్రమాదికారిగా మారే అవకాశం ఉన్న ముష్ఫికర్ రహీం 37 పరుగుల వద్ద బుమ్రా ఔట్ చేశాడు. మొత్తంగా బుమ్రా, అశ్విన్, జడ్డూ 3 వికెట్లు కూల్చగా, ఆకాశ్ దీప్ ఒక వికెట్ తన ఖాతాలో వేసుకున్నాడు. అంతా కలిసి రెండో ఇన్నింగ్స్‌లో బాంగ్లాదేశ్‌ను 146 పరుగులకే కుప్పకూల్చారు. దీంతో టీమిండియా తొలి న్నింగ్స్ మీద బంగ్లాదేశ్ ఆధిక్యం 94 పరుగులు కాగా, రోహిత్ సేన విజయ లక్ష్యంగా 95 పరుగులుగా మారింది. ఇక త్వరితగతిన మ్యాచ్‌ను ముగించాలని భావించిన టీమిండియా దూకుడుగానే ఛేజింగ్ మొదలుపెట్టింది. దీంతో రోహిత్ శర్మ 8 పరుగులకే ఇనస్త్రమించగా, యశస్వి జైస్వాల్ 51 పరుగులతో మరోసారి ధనాధన్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. శుభ్‌మన్ గిల్ 6 పరుగులకే పరిమితం కాగా, కోహ్లీ 29 పరుగులతో అజేయంగా నిలిచాడు. రిషబ్ పంత్ ఫోర్ బాది విజయ లాంఛనాన్ని పూర్తి చేశాడు. దీంతో డ్రా అవుతుందని అందరూ ఊహించిన ఈ మ్యాచ్ టీమిండియా పక్కా ప్రణాళికతో గెలుపొందింది.

## అన్‌క్యాప్డ్ కోటాలో సీనియర్లు


## కోట్లు కురిపిస్తున్న ప్లేయర్లు



**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు సంబంధించిన మెగా వేలం త్వరలో జరగనుంది. కొత్త నిబంధనల మేరకు ఐపీఎల్ ఫ్రాంచైజీలు తమ టీముల్లోని ఆరుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకునేందుకు అనుమతినిచ్చింది. ఇందులో ఒక రైట్ టు మ్యాచ్ (ఆర్‌టిఎం) కలిసి ఉంటుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో క్యాప్డ్ ప్లేయర్లు, అన్‌క్యాప్డ్ ప్లేయర్లుగా ఆడటానికి అవకాశం కల్పించింది. 2021లో రద్దు చేసిన అన్‌క్యాప్డ్ ప్లేయర్ల విధానాన్ని ఈ ఐపీఎల్ సీజను నుండి మళ్లీ అమల్లోకి తెచ్చింది. ఇలా అన్‌క్యాప్డ్ ప్లేయర్లుగా వేలంలోకి వస్తే అటువంటి ఆటగాళ్లకు కనీసం కోటి రూపాయలుగా ఉంటుంది.గతఐదేళ్లగా ఐపీఎల్ ఆడుతూ, ఆ సమయంలో టీమిండియాకు ఆడని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కాంట్రాక్ట్‌లోని ప్లేయర్లను అన్‌క్యాప్డ్ ప్లేయర్లుగా పరిగణిస్తారు. ఈ రూల్ టీమిండియాలోని ఆటగాళ్లకు మాత్రమే వర్తిస్తుంది. ఇలా అటువంటి వారిలో లెజండరీ ఎంఎస్ ధోనితో పాటు, పలువురు ప్లేయర్లు కూడా అన్‌క్యాప్డ్ కోటాలో బరిలో దిగేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం ధోనీ చెన్నై సూపర్ కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. చెన్నైను ఐదుసార్లు ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిపాడు. చివరిసారిగా 2019లో న్యూజిలాండ్‌తో జరిగిన ప్రపంచ కప్ సెమీ ఫైనల్లో టీమిండియా తరపున ఆఖరి మ్యాచ్ ఆడాడు. తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్ బై చెప్పడంతో భారత్ తరపున ప్రాతినిధ్యం వహించి ఐదేళ్లు దాటిపోయింది. ఈ క్రమంలో ధోనీని చెన్నై సూపర్ కింగ్స్ అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా రిటైన్ చేసుకోనుంది. అలాగే టిమిండియా పేసర్ మోహిత్ శర్మ ఐపీఎల్ సీజన్ 2023 నుండి గుజరాత్ టైటాన్స తరపున ఆడాడు. ఆ సీజనులో డెత్ ఓవర్లలో అద్భుతంగా బౌలింగ్ చేసి ప్రత్యర్థి టీమ్ బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టాడు ముఖ్యంగా మోహిత్ వేసిన స్లో బంతులకు బ్యాటర్ల పెద్ద షాట్లను ఆడేందుకు ఇబ్బందిపడ్డారు. ఈ పేసర్ టిమిండియా తరపున 2015లో ఆడినా ఆ తర్వాత భారత్ జట్టు జెర్సీ ధరించ లేదు. ఇక రైట్ ఆర్మ్ పేసర్ సందీప్ శర్మ ఐపీఎల్‌లో గత కొన్నేళ్లుగా కీలకంగా రాణిస్తున్నాడు. కొత్త బంతిని స్వింగ్ చేసి ప్రత్యర్థులను బెంబేలెత్తిస్తున్నాడు. గత సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడిన సందీప్ అదరగొట్టాడు. ఈ ప్లేయర్ కూడా టీమిండియాకు ప్రాతినిధ్యం వహించి ఐదేళ్లు దాటింది. దీంతో రాజస్థాన్ రాయల్స్ సందీప్‌ను అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా తీసుకోనుంది. టీమిండియా తరపున లెగ్ స్పిన్నర్ పీయూశ్ చావ్లా గత రెండు ఐపీఎల్ సీజన్లలో ముంబాయి ఇండియన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అయితే టిమిండియా తరపున 2012లో తన చివరి మ్యాచ్ ఆడాడు. ఇతరు కూడా అన్‌క్యాప్డ్ ప్లేయర్ల కోటాలో బరిలో దిగనున్నాడు. కాగా ఆల్ రౌండర్ విజయ్ శంకర్ గుజరాత్ టైటాన్స్‌లో కీలకంగా వ్యవహరిస్తున్నాడు. 2019లో టీమిండియా తరపున చివరిసారిగా మ్యాచ్ ఆడాడు. తర్వాత అతడికి టీమిండియాలో చోటు దక్కలేదు. దాదాపు విజయ్ ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడి 5 ఏళ్లు దాటిపోయింది. దీంతో అతను గుజరాత్ అన్‌క్యాప్డ్ ప్లేయర్ల కేటగిరి కింద ఉంచుకోనుంది.

# ఐటి నియామకాలు రెట్టింపు!

**ముంబై, అక్టోబర్ 1:** ఐటి రంగంలో తాజా నియామకాలు జోరందుకొనే అవకాశం ఉంది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 100శాతం పెరిగే అవకాశం ఉందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఎంట్రీ లెవల్‌లోనే 1,50,000 మందికిపైగా ఫ్రెషర్లను నియమించుకొనే అవకాశం ఉందని ఒక కథనంలో వెల్లడైంది. దీంతో పాటు పలు ఆసక్తికర విషయాలను వెల్లడించింది. ముఖ్యంగా బ్యాంకింగ్, ఫైనాన్స్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ రంగాల్లో ఐటి నిపుణులకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ఐటీలో నియామకాలు రెట్టింపు అయ్యే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 2000 తర్వాత అంత తక్కువగా ఫ్రెషర్ల నియామకాలు 2023-24 ఆర్థిక సంవత్సరంలోనే జరిగాయని కథనం పేర్కొంది. అయితే 2024-25లో మాత్రం ఈ నియామకాలు జోరందుకున్నాయని, మరీ ముఖ్యంగా ఈ యేడాది మూడో త్రైమాసికం నుంచి నియామకాలు అధికంగా ఉండే అవకాశం ఉందని నివేదిక చెబుతోంది. దేశీయంగా ఐటి నియామకాలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్ త్రైమాసికంలోనే పెరిగాయి. చాలా త్రైమాసికాల తర్వాత వృద్ధి నమోదైంది. అంతర్జాతీయ ఐటి దిగ్గజ సంస్థ యాక్సెంచర్ జూన్ - ఆగస్టు త్రైమాసికాల్లో ఇదే అత్యధికం అని తెలిపింది. ఐటి సంస్థ ఇన్ఫోసిస్ రెండేళ్లుగా ప్లేస్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్న వెయ్యి మందికి పైగా అభ్యర్థులను ఆన్‌బోర్డింగ్ మెయిల్స్ పంపింది. యేడాది విరామం తర్వాత క్యాంపస్ నియామకాలను తిరిగి ప్రారంభిస్తున్నట్లు ఇన్ఫోసిస్, విప్రో సంస్థలు వెల్లడించింది.



## పెట్రోల్‌పై రూ.15, డీజిల్‌పై రూ.12 లాభం!

**న్యూఢిల్లీ, అక్టోబర్ 1:** అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు తగ్గడంతో భారతీయ చమురు మార్కెటింగ్ కంపెనీలు భారీగా లాభాలు పొందుతున్నాయి. కానీ చమురు వినియోగదారులకు మాత్రం ఆ మేరకు వెసులుబాటు ఇవ్వడం లేదు. ఇప్పటికే ఆహార ధరలు, ఇతర నిత్యావసరాల ధరలు పెరగడంతో ప్రజలు ఇబ్బందులుపడుతున్నారు. క్రూడాయిల్ ధరలు తగ్గిన మేరకు పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వంటి ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు పెట్రోల్‌పై లీటరుకు దాదాపు రూ.15, డీజిల్‌పై రూ.12చొప్పున లాభాలను ఆర్జిస్తున్నాయని ఇటీవల ఇక్రా నివేదికలో తెలిపింది. ముడి చమురు ధరలు తగ్గడమే ఇందుకు కారణమని పేర్కొంది. మార్చి 15, 2024లో పెట్రోల్, డీజిల్ లీటరుపై రెండు రూపాయలు తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. అప్పటి నుంచి క్రూడాయిల్ ధరలు క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. కానీ అందుకు అనుగుణంగా చమురు ధరలు మాత్రం తగ్గించడం లేదు. దేశంలో ఇప్పటికే పెట్రోల్ లీటరుకు రూ.100, డీజిల్ రూ.90 పైనే ఉంది. ఈ ధరలు ద్రవ్యోల్బణంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతున్నాయి. రవాణా నుంచి విమానయానం వరకు, పరిశ్రమల నుంచి సరుకుల వరకు రోజువారీ అవసరాలను ప్రభావితం చేస్తున్నాయి.



## ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌లో ఏఐఎక్స్ కనెక్ట్ విలీనం పూర్తి

**న్యూఢిల్లీ, అక్టోబర్ 1:** టాటా గ్రూప్‌నకు చెందిన విమానయాన సంస్థలైన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్-ఏఐఎక్స్ కనెక్ట్ విలీన ప్రక్రియ పూర్తయ్యింది. పౌర విమానయాన నియంత్రణ సంస్థ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఈ విషయాన్ని మంగళవారం వెల్లడించింది. విలీనానికి కావాల్సిన నియంత్రణపరమైన ఆమోదాన్ని తెలిపింది. అక్టోబర్ 1 నుంచి ఏఐఎక్స్ కనెక్ట్ కింద నమోదైన విమానాలన్నీ ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ పేరుతో నడవనున్నాయి. విలీనం అనంతరం కార్యకలాపాలను పరిశీలిస్తామని డిజిసిఎ తెలిపింది. ప్రస్తుతం ఎయిరిండియా, విస్తారా విలీన ప్రక్రియ జరుగుతోందని డిజిసిఎ చీఫ్ విక్రమ్ దేవ్‌దత్ తెలిపారు. ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్, విస్తారా, ఏఐఎక్స్ కనెక్ట్ ఈ నాలుగూ టాటా గ్రూపునకు చెందిన విమాన సంస్థలే. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌లో ఏఐఎక్స్ కనెక్ట్‌ను, ఎయిరిండియాలో విస్తారాను విలీనం చేయాలని టాటా గ్రూప్ నిర్ణయించింది. ప్రస్తుతం ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్, ఏఐఎక్స్ కనెక్ట్‌లు రోజువారీగా సుమారు 400 విమాన సర్వీసులు నడుపుతున్నాయి. విలీన సంస్థలో సుమారు 6వేల మంది ఉద్యోగులు ఉంటారు. ఇక ఎయిరిండియాలో విస్తారా విలీన ప్రక్రియ నవంబర్ నాటికి పూర్తయ్యే అవకాశం ఉంది.



## ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు

**ముంబై, అక్టోబర్ 1:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు, రోజంతా ఒడుదుడుకులు ఎదుర్కొన్నాయి. రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేర్లలో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచగా, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు దన్నుగా నిలిచాయి. ఉదయం సెన్సెక్స్ 84,257.17 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైనప్పటికీ, కాసేపటికే లాభాల్లోకి వచ్చింది. ఇంట్రాడేలో 84,648.40 పాయింట్ల వద్ద గరిష్టానికి తాకిన సూచీ, రోజంతా ఒడుదుడుకులు ఎదుర్కొంది. చివరికి సెన్సెక్స్ 33.49 పాయింట్ల నష్టంతో 84,266.29 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 13,95 పాయింట్ల నష్టంతో 25,796.90 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.82గా ఉంది. టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఇన్ఫోసిస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా మోటార్స్, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 70.77 డాలర్ల వద్ద ట్రేడయింది.



# వాణిజ్యం

## అజాక్స్ ఇంజినీరింగ్ లిమిటెడ్ ఐపిఒ!

**ముంబై, అక్టోబర్ 1:** అజాక్స్ ఇంజినీరింగ్ లిమిటెడ్ కంపెనీ ఐపిఒకు రాబోతోంది. ఐపిఒని ఫ్లోట్ చేసేందుకు మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబి వద్ద ఇప్పటికే కంపెనీ డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ దాఖలు చేసింది. బెంగళూరు కేంద్రంగా వ్యాపారాన్ని కొనసాగిస్తోన్న కంపెనీ తాజా ఐపిఒ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ కింద 2.28 కోట్ల షేర్లను విక్రయిస్తునట్లు తెలిసింది. అంటే ఐపిఒ నుంచి కంపెనీకి ఎలాంటి ఆదాయం అందుకోదు. కంపెనీ తన ఐపిఒను ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో ఏకకాలంలో లిస్టింగ్ చేయనుంది. ఈ ఒఎఫ్ఎస్‌లో కేద్రా కేపిటల్‌కు చెందిన 74,36,800 ఈక్విటీ షేర్లను విక్ర యించనుందని వెల్లడైంది. ఇదే క్రమం లో ఆఫర్ ఫర్ సేల్ కింద వాటాలు విక్రయిస్తున్న వారి జాబితాను పరిశీలిస్తే, 28,60,170 ఈక్విటీ షేర్లను కృష్ణస్వామి విజయ్, కళ్యాణి విజయ్ విక్రయించనున్నారు. జాకబ్ జిటెన్ జాన్ ద్వారా 22,88,136 ఈక్విటీ షేర్లు, జాకబ్ హాన్సెన్ ఫ్యామిలీ ట్రస్ట్ 60,06,357 ఈక్విటీ షేర్లు, సుసీ జాన్ ద్వారా 14,30,085 ఈక్విటీ షేర్లను విక్రయిస్తున్నాయి. అజాక్స్ ఇంజినీరింగ్ కంపెనీ 1992లో ప్రారంభించబడింది. కంపెనీ సెల్ఫ్ లోడింగ్ కాంక్రీట్ మిక్సర్లు, కాంక్రీటు ఉత్పత్తికిబ్యాచింగ్ ప్లాంట్లు, కాంక్రీటు రవాణా కోసం ట్రాన్సిట్ మిక్సర్‌లు, బూమ్‌పంపులు, కాంక్రీట్ పంపులు పరికరాల తయారీవిక్రయంలో ఉంది. కాంక్రీట్‌ను ఉంచడానికి ఆటోమెటెడ్-చోదక బూమ్ పంపులు, కాంక్రీటు వేయడానికి స్లిప్-ఫారమ్ పేవర్‌లు, కాంక్రీటును డిపాజిట్ చేయడానికి 3డి కాంక్రీట్ ప్రింటర్లు కూడా కంపెనీ పోర్ట్‌ఫోలియోలో ఉన్నాయి. ప్రముఖ కాంక్రీట్ పరికరాల తయారీ సంస్థకు కర్ణాటకలో నాలుగు అసెంబ్లింగ్, తయారీ సౌకర్యాలు కలిగి ఉన్నాయి.




## వీటికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వండి: గడ్కరీ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 1:** కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ నాగ్‌పూర్‌లో జరిగిన ఒక బహిరంగ కార్యక్రమలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విదర్భలో పెట్టుబడులు పెట్టవలసిన అవసరాన్ని గురించి వివరించారు. ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున ప్రాజెక్టులు లేకపోవడం వల్ల రూ.500 కోట్ల నుంచి రూ.1000 కోట్ల పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్న పెట్టుబడిదారులు లేకపోవడాన్ని పేర్కొన్నారు.జెఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియాలో 35శాతం వాటాను కలిగి ఉన్న సజ్జన్ జిందాల్ ఇటీవల తన నివాసాన్ని సందర్శించినట్లు గడ్కరీ పేర్కొన్నారు. నాగ్‌పూర్‌లో ఎలక్ట్రిక్ బస్సులు, ట్రక్కుల ఉత్పత్తికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని తాను చెప్పినట్లు వెల్లడించారు. వ్యాపారాలకు ప్రభుత్వ రాయితీల సమస్యను ప్రస్తావిస్తూ, పారిశ్రామికవేత్తలు కూడాకొంత ఓపికతో ఉండాలని గడ్కరీ చెప్పారు. లడ్కీ బహిన్ యోజన కోసం ప్రభుత్వం నిధులు కేటాయించాల్సి ఉన్నందున పెట్టుబడిదారులు తమ సబ్సిడీ చెల్లింపును అందుకోవడానికి కొంత సమయం ఎదురుచూడాల్సి ఉంటుందని అన్నారు. కాబట్టి విదర్భలోని వ్యాపారులు, తమ వ్యాపారాలను స్వతంత్రంగా చేసుకోవాలని, ప్రభుత్వాల మీదే పూర్తిగా ఆధారపడకూడదని సలహా ఇచ్చారు.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.